మాబుల్ గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప  fb.com/vaartha

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 357 పేజీలు: 10+4 వెల: 6.50

అమెరికాలో 500 మందిపైగా అక్రమ వలసదారుల అరెస్టు 5లో

అక్కడ..సంతల్లో అద్దెకు మహిళలు

## ఆరు పోర్టులకు అనుసంధానంగా
# 8 పారిశ్రామిక నగరాలు

### క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు
### విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నంలో విస్తృత సౌకర్యాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలను నిర్మించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఇందుకు సంబంధించి 'ఎక్స్'వేదికగా సీఎం చంద్రబాబు ఈ సమాచారాన్ని వెల్లడించారు.ఈ అంశంలో కార్యచరణ చేపట్టినట్లు వివరించారు.పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా మంచి ఆదాయ వనరులు లభిస్తాయని భావిస్తున్నట్లు వివరించారు. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఆ పరిధిలో నగరాలను అభివృద్ధి జరుగుతుందన్నారు. పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలోమీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఎక్కడెక్కడ ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సల్టెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ పరిధిలో భూముల లభ్యత, ఇతర అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. విశాఖపోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో క్లస్టర్ అభివృద్ధి ప్రణాళికను ఏపీఐఐసీ తయారు చేయనుంది. మిగిలినచోట్ల మారిటైం బోర్డు ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పి4 విధానంలో అభివృద్ధి :** ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధిచేయటం ద్వారా పట్టణీకరణ జరు >>2


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సీఎం చంద్రబాబు

## పెండింగ్ నిధులివ్వండి..
2లో



## రహదార్లపై మంచు తెరలు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో జాతీయ రహదారులపై పలు ప్రాంతాలను పొగమంచు కమ్మేసింది. వేకువ జాము నుంచే మంచు కురవడంతో రహదారులపై మబ్బులు వాలినట్లు ఉండి,ముందు ఏ ముందో తెలియని పరిస్థితి,దీంతో మంచు తొలిగేంత వరకు పలు వాహనాలను చోదకులు రోడ్ల పక్క కాఫీ రెస్టారెంట్లు,డాబా హోటళ్ళ వద్ద నిలిపేస్తున్నారు.రోడ్డు పెట్రోలింగ్ పోలీసులు ఆ దిశలో వాహన చోదకులకు మార్గదర్శరం చేస్తున్నారు.విజయవాడ అం తర్జాతీయ విమానాశ్రయాన్ని పొగమంచు కమ్మేసింది. దీంతో రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. రన్‌వే విజిబులిటీ లేక ఇండిగో విమానం గాల్లో చక్కర్లు కొట్టింది. దట్టమైన పొగమంచు కారణంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి రెండు విమానాలు సుమారు రెండున్నర గంటలు ఆలస్యంగా విశాఖపట్నం ఎయిర్ >>2


రిపబ్లిక్‌డే వేడుకల కోసం పోలీసులు జరిపిన రిహార్సల్‌ను సిమ్లాలో అద్దంలో బంధించిన దృశ్యం. దేశంలోని అన్ని ప్రాంతాలలో శుక్రవారం ఇటువంటి రిహార్సల్స్ ముమ్మరంగా జరిగాయి. రేపటి గణతంత్ర దినోత్సవాలకు అన్ని రాష్ట్రాలలో రంగం సిద్ధమైంది.


శుక్రవారం నాగ్‌పూర్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు దృశ్యం

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
### 8 మంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

**ముంబయి, జనవరి 24:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. మహారాష్ట్రలోని భండారా జిల్లాలో ఈ ఫ్యాక్టరీ ఉంది. సంఘటన తర్వాత కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఈ ప్రమాదం సమా చారం వెల్ల డించారు. పేలుడు శబ్దం సుమారు ఐదు కిలో మీటర్లవరకూ వినిపించిందని >>2

## రాజకీయాల నుంచి తప్పుకొంటున్నా..
### ఎపి ఎంపి విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం
### రాజ్యసభకు నేడు రాజీనామా



**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయ సాయి రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఆయన రాజకీ యాలనుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా తన రాజ్యసభ సభ్యత్వానికి ఈ నెల 25వ తేదీ న రాజీనామా చేస్తున్నట్టు కూడా ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విధులు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా నిలిచిన విజయ సాయిరెడ్డి అకస్మాత్తుగా రాజకీయాల నుంచి తప్పుకోవడం ఆ పార్టీ నేతలకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. తాను ఏ రాజకీయపార్టీలోను చేరడంలేదు. వేరే పదవుల్లో, ప్రయోజనాల్లో లేక డబ్బుల్లో ఆశించి రాజీనామా చేరడంలేదని వివ రించారు. ఇది తనవ్యక్తిగత నిర్ణయ మనిచెప్పారు. ఈ నిర్ణయం వెనుక >>2




## హెచ్‌ఆర్‌సి లీజు రెండేళ్లు పొడిగింపు

**విజయవాడ,జనవరి24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయ లీజును మరో రెండేళ్లు పొడిగించారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా దగ్గర్లోని డిమార్టు పక్కన ఉన్న కమిషన్ కార్యాలయాన్ని అదే భవనంలో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసుకునే వరకూ అద్దెను కొనసాగించాలని, కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్నభవనం 19,291 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. దీనికి అడుగుకు రూ.29.50పైసలు >>2


అదనపు న్యాయమూర్తులు జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావుతో శుక్రవారం ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

## అదనపు న్యాయమూర్తులు పదవీ స్వీకారం
### ప్రమాణం చేయించిన హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువు శుక్రవారం బాధ్యతలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. వీరిరువురిని పదోన్నతిపై హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిపార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి >>2

# దావోస్ పర్యటన సక్సెస్

### భారి పెట్టుబడులకు ముందుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు
### బయోఫ్యూయల్‌లో రిలయన్స్ రూ.65వేల కోట్ల పెట్టుబడులు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి భారీగా పెట్టుబడులను ఆహ్వానించేందుకు తమ నాలుగు రోజులు తాము దావోస్‌లో సాగించిన పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ పర్యటనకు అత్యంత సంతృప్తినిచ్చిందని శుక్రవారం వేకువ జామున ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సంస్థ నిర్వహించిన సదస్సులో సీఎం చంద్రబాబు,మానవ వనరుల మంత్రి నారా లోకేష్,కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడు,రాష్ట్ర మంత్రి టీజీ భరత్, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన సుస్థిరమైన వృద్ధిరేటు, ఆధునిక సాంకేతికత, పనిచేసే యువత భారత్‌కు బలమని సీఎం వ్యాఖ్యానించారు.వివిధ అంతర్జాతీయ.జాతీయ సంస్థలు రాష్ట్రంలో భారీగా పెట్టుబడుల పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు.ఈ సదస్సులో 2047 నాటికి అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందన్నారు. పునరుత్పాదక విద్యుత్‌లో ఏపీ కీలకంగా మారుతుందన్నారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగివచ్చేంత వరకూ సీఎం వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతూనే ఉన్నారు. నాలుగోసారి సీఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన అనుహ్యంగా సంతృప్తినిచ్చిందని, రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలుఅధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారు.

**ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో:** ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచటంలో సఫలమైనట్లు తెలినారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచింది. ప్రపంచ దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై సీఎం చర్చించారు. దావోస్‌కు వెళ్లేముందే స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో సీఎం వరుస భేటీలు నిర్వహించారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల >>2


శుక్రవారం డ్రెస్ రిహార్సల్స్‌లో ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరుమలరావు, డిఐజి బి. రాజకుమారి, ప్రోటోకాల్ డెరెక్టర్ మోహన్

## రిపబ్లిక్‌డే కు భారీ ఏర్పాట్లు
### విజయవాడ మున్సిపల్ స్టేడియంలో పతాకావిష్కరణ చేయనున్న గవర్నర్ నజీర్

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం స్టేడియంలో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరు మలరావు, డిఐజి బి.రాజకుమారి, ప్రోటోకాల్ డెరెక్టర్ మోహన్, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులు పోలీస్ ఉన్నతాధికారులు, నగర పోలీస్ కమిషనర్ బి.రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సర్వం సిద్ధం చేసిన్నట్లు ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఉదయం 8.51 నిమిషాలకు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, చేరుకుంటారని, ఉ.8.55 నిమిషాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. >>2



## 2027 జులై 23 నుంచి గోదావరి పుష్కరాలు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి24 ప్రభాతవార్త:** 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈసారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సారి పుష్కరాల కోసం 8కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. 2015 లో ఇదే గోదావరి పుష్క రాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు దృష్టిలో ఉంచుకొని అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి అధికార యంత్రాంగం రూ.904 కోట్లతో ప్రతిపాదలు సిద్ధం చేసింది. కేంద్రం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే రూ. 100 కోట్ల నిధులు కేటాయించింది. తాజాగా రైల్వే శాఖ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వే స్టేషన్ కు రూ 271.43 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రధాన ప్రాంతాల నుంచి రాజమండ్రికి ప్రత్యేకరైళ్లు నడుపుతామని, ముందస్తుగానే వాటి వివరాలు వెల్లడిస్తామంటున్న అధికార యంత్రాంగం తెలిపింది. అఖండ గోదావరి పుష్కరాలు2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమైంది .ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు >>2

# 'ఆయుష్'లో అవకతవకలెన్నో!

### మందులు కొనుగోలు, నిధుల వినియోగం, బదలీలపై పలు ఆరోపణలు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆయుష్‌శాఖలో అవకతవకలు ఎక్కువయ్యాయనే అభియోగాలు ఎక్కువ అవుతున్నాయి.గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలు ఆసరాగా కొందరు అధికారులు అడ్డగోలు బదిలీలు చేస్తున్నారనే అభియోగాలు వెల్లువెతున్నాయి.మందులు కొనుగోళ్ళు.ఉద్యోగ నియమకాల్లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆయుష్ శాఖలో ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, అనుకూలమైన ప్రదేశాలకు బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం 16మార్చి2024 న తీసుకువచ్చిన జి.ఓ 53 పూర్తిగా ఆయుష్ ఇబ్బందికరంగానే మారిందనే విమర్శలు తలెత్తాయి.ఈ జి.ఓ కారణంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీలకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆ కేటగిరి ఉద్యోగులు ఆరోపణలు చేసారు. ఆయుష్ శాఖలోని ఎస్సీ,ఎస్టీలకు చెందాల్సిన ఉన్నత పోస్టులను ఇతర పోస్టులకు మారుస్తూ గత ఆయుష్ కమిషనర్ 2024 ఏడాది ఫిబ్రవరిలో ఓ ప్రతిపాదన చేయగా ప్రభుత్వం కనీసం పరిశీలించలేదని వారు అభియోగించారు.ఇది ఎటువంటి పరిస్థితులకు దారి తీస్తుందనే ఆలోచన చేయకుండా అప్పటి ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ నెం.53 ను విడుదల చేశారని ఆయుష్ ఉద్యోగుల ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలోగుట్టుచప్పుడు లేకుండా తీసుకువచ్చిన ఈ జి.ఓ వల్ల అప్పటిదాకా కొనసాగుతున్న విధానానికి భిన్నంగా హేతుబద్దత లేని పరిస్థితులు ఏర్పడ్డాయి,

ఆయుష్‌లో కేడర్ స్ట్రెంత్ విషయానికి వస్తే ఆరు పోస్టుల విభజనలో 4 ప్రాంతీయ ఉపసంచాలకుల పోస్టుల్లో రెండు పోస్టులు ఆయుర్వేదం, ఒక పోస్టు యునాని, మరొకటి హోమియోకు కేటాయించారు. ఉదాహరణకు కర్నూలు జిల్లా బనగానిపల్లె ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి చీఫ్‌మెడికల్ ఆఫీసర్ పోస్టు జిల్లా అదనపు డైరక్టర్ ( ఆయుర్వేదం)గా అప్‌గ్రేడ్ చేయబడింది. ఇన్‌స్పెక్టర్ పోస్ట్ 2005 మార్చి 14నజారీ చేసిన జి.ఓ 67 ప్రకారం బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌కు చెందినది,1956లో ఆయుష్ శాఖ ఏర్పడిన తరువాత ఇన్‌స్పెక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఒక్క యునానీ మెడికల్ స్టోర్ కూడా లేదు.ఆయుర్వేదం విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఫార్మసీలు, డిస్పెన్సరీలు,ఆసుపత్రులు వుండటంతో ఇన్‌స్పెక్టర్ పోస్టును ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేశారు. రాష్ట్రవిభజన తరువాత జరిగిన ఉద్యోగ విభజనలో >>2

## రాష్ట్రం ఆరోగ్యం విచారకరం..
### నీతి ఆయోగ్ నివేదిక

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిందని, ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని నీతి ఆయోగ్ పేర్కొంది.ఈ మేరకు 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటాను నీతిఆయోగ్ విడుదల చేసింది. 2022-23ఆర్థిక ఏడాదిలో 17వ స్థానంలో నిలిచినట్లు డేటాలో నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉందని, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉండగా, 8వ స్థానంలో తెలంగాణ నిలిచిందని చెప్పింది. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో నీతి ఆయోగ్ పొందుపరి >>2



శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో ఇండోనేసియా ఆరోగ్య మంత్రి బుడిజీ సాధికన్‌తో సీఎం చంద్రబాబు

# పెండింగ్ నిధులివ్వండి..

## కేంద్ర ఆర్థికమంత్రి సీతారామ్‌ను కోరిన సీఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం భేటి అయ్యారు. ఫిబ్రవరి 1న పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రితో భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్థిక అంశాలపై కేంద్ర ఆర్థికమంత్రితో చంద్రబాబు చర్చించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి రూ. 11,500 కోట్ల ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో దానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ సహకరించడంపై ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి గతంలో సవరించిన అంచనాలకు సంబంధించి ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని అంచనాలను అయితే కేంద్రం ఆమో దించిందని వివరించారు. కేంద్ర జలశక్తి ఆమోదించిన తర్వాత కేంద్రం ఆమోదించాల్సి ఉందని తెలిపారు.సుమారు రూ. 45 వేల కోట్ల వరకు సవరించిన అంచనాలను కేంద్రం అంగీకరించాల్సి ఉందని ఈ విషయంలో సహకరించాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. విడతల వారీగా కొన్ని నిధులను కేంద్రం విడుదల చేసిందని వివరించారు. డయాఫ్రంవాల్, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి నిధులు విడుదల చేసింది.ఇప్పుడే పూర్తి స్థాయిలో పోలవరం నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో ఎక్కడెక్కడ నిధులు పెండింగ్‌లో ఉన్నది వాటికి సంబంధించిన అంశాలను చంద్రబాబు కేంద్రమంత్రితో ప్రస్తావించారు. ఏపీ రాజధాని అమరావతికి సంబంధించి గత బడ్జెట్‌లో రూ. 15 వేల కోట్లు కేంద్రం కేటాయించింది. ఆ నిధులు ఇంకా విడుదల కావాల్సి ఉంది. దానికి సంబంధించి కొంత ప్రక్రియ జరిగింది. ఈ దిశలో రాష్ట్రానికి ఆర్థిక సహకారం అందించాలని నిర్మలా సీతారామన్‌ను చంద్రబాబు కోరినట్లు సమాచారం. స్టీల్‌ప్లాంట్‌కి ఆర్థిక ప్యాకేజీ ప్రకటిం చినందుకు నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్ర బాబు ధన్యవాదాలు తెలిపారు. 2025-26 సాధా రణ బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించినట్లు తెలుస్తోంది. నిర్మలాసీతారామన్‌తో భేటీ అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

అంతకుముందు ఢిల్లీ విమా నాశ్రయంలో ఇండోనేషియా వైద్య శాఖ మంత్రి బుడిసాదికిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిశారు. దావోస్ పర్యటన ముగించుకుని అర్ధ రాత్రి దాటాక సీఎం ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో బుడిజీ సాదికిన్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఇరువురు నడమ పలు అంశాలపై చర్చలు జరిగాయి.

# రిపబ్లిక్‌డే కు భారీ ఏర్పాట్లు

>> విజయానంద్ ఉ. 8.56 నిమిషాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన నాయముర్తి గౌరవ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, ఉ.8.57 నిమిషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్ర బాబు నాయుడు, ఉ. 8.58 నిమిషాలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఉదయం 9 గంటలకు గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరింస్తారని తెలిపారు. అనంరతం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి తిరిగి వేదిక చేరుకుని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారన్నారు. గణతంత్ర వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై రూపొందించిన అలంకృత శకటాలను పరిశీలించి ఉత్తమంగా ఎన్నికైన శకటాలకు, మార్చ్ పాస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన కవాతు బృందాలకు జ్ఞాపికలను అందజేయనున్నారని తెలిపారు. వేడుకలలో ఇండి యన్ ఆర్మీ కంటింజెంటు, కాకినాడ ఏపిఎస్‌పి 3వ బెటాలియన్, సెంట్రల్ రిజర్వు పోలీస్, తమిళ నాడు రాష్ట్ర పోలీస్ దళం, విశాఖపట్నం ఏపి ఎస్‌పి 16వ బెటాలియన్, ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలురు బాలికలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలురు బాలికలు, యూత్ రెడ్‌క్రాస్ బాలికలు బాలుర బృందాలు కవాతులో పాల్గొని కనువిందు చేయనున్నారన్నారు. పోలీస్‌లు బ్రాస్‌బ్యాండ్, పైపు బ్యాండ్ ప్రదర్శనలో పాల్గొంటారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, స్వాతంత్ర సమర యోధులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు.

# తప్పుకొంటున్నా..

>> ఎలాంటి ఒత్తిళ్లు లేవని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా తనను నమ్మి ఆదరించిన వైయస్ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతమ్మకి సదా కృతజ్ఞుడినని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్రప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానని చెప్పారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.టిడిపితో రాజకీయంగా విభేదించినప్పటికీ చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉంది అని ఆయన చెప్పారు.

# అలకనంద ఆస్పత్రి సీజ్ ,యజమాని అరెస్టు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటు వంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరిం చారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉన్నట్టు అధికారుల విచారణలో వెల్లడయింది. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారన్నారు.

# 8 పారిశ్రామిక నగరాలు

>> గుతుందని అధికారులు చెబుతున్నారు. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులను విస్తరించేందుకు వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. చివరికి మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా క్లస్టర్లను నివాస ప్రాంతాలు, గోదాములు, ఆఫీస్ స్పేస్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా జోన్లుగా విభజించనున్నారు. వాటిని పీ4 (పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ తయారు చేయించాలని ఏపీ మారిటైం బోర్డు నిర్ణయించడం జరిగిందన్నారు. మొత్తం ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు కన్సల్టెన్సీల ఎంపిక కోసం టెండర్లు పిలవనుంది. పారిశ్రామిక నగరాల్లో గోదాములు, లాజిస్టిక్ సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబ డులను ఆకర్షించే అవకాశం ఉందని చెబుతున్నారు.

# గోదావరి పుష్కరాలు

>> 75,11,616మంది వస్తారని అంచనా వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్, టూరిజం, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పుష్కర ఏర్పాట్ల పైన సమీక్ష చేసారు. యాత్రికుల బస ఏర్పాట్లతోపాటు మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని భావిస్తున్నారు. రాజమండ్రి పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ. 456.5 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా పుష్కర ఘాట్ల కోసం కావాల్సిన నిధుల పైన అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. నిధుల సమీకరణతో పాటుగా గోదావరి తీరప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గోదావరి పుష్కరాల పైన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కార్యాచరణ ఖరారు చేయనున్నారు.

# దావోస్ పర్యటన సక్సెస్

>> అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఇన్నోవేషన్ హబ్‌లు ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు స్విస్‌మెన్స్ కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని ఓర్లికాన్ అనే సంస్థకు తెలిపారు. జ్యూరిచ్ లోనే తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతోనూ ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఏపీ తెలంగాణా ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా కలుసుకుని రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై చర్చించుకున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టండి గ్లోబల్ కార్పొరేట్ కంపెనీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

ఇక దావోస్ లో రెండోరోజు భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇటీవలే 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధాని విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ.65,000ల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతున్నట్లు తెలిపారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ ను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై సీఎం వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. డెన్మార్క్ కు చెందిన మార్స్క్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపర్చింది. ఏపీలో విస్తారంగా ఉన్న పోర్టులను వినియోగించుకోవచ్చని సీఎం ఆ సంస్థ సీఈఓ విన్సెంట్ క్లర్క్ కు వివరించారు. అటు సిస్కోని కూడా డేటా సెంటర్లు, నెట్వర్క్ విడి భాగాల తయారీకి ముఖ్యమంత్రి ఆహ్వానించారు. దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ ఎల్జీ కెమ్‌తోనూ సీఎం చర్చలుజరిపారు. అనుబంధ సంస్థ ఎల్జీ కెమ్ ఎనర్జీ ఏపీలో నెలకొల్పాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ హైడ్రోజన్ తోపాటు హరిత ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని వెల్లడించారు.

# రహదార్లపై మంచు తెరలు

>> పోర్టుకు వచ్చాయి. విజయవాడ నుండి మూడు గంటలు,చెన్నై ఉండి గంటన్నర ఆలస్యంగా విమానాలు చేరుకున్నట్లు విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఆయా విమానాలు తొమ్మిదిన్నర తర్వాత విమానాశ్రయం చేరుకొని తిరిగి గమ్యస్థానాలకు బయల్దేరినట్లు చెప్పారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి తదితర ప్రాంతాల్లో దట్టంగా మంచు కురుస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్‌తో పాటు నగర శివారులోని పెద్ద అంబర్‌పేట్,అబ్దుల్లాపూర్‌మెట్ పరిసరాల్లోపొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంది. అతి సమీపంలోని వాహనాలు కూడ కనిపించని స్థితి నెలకొని ఉంది. విజయవాడ -హైదరాబాద్ హైవేపై హెడ్‌లైట్‌ల వెలుగులో వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. కూడళ్ళలో జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు పోలీసులు సూచిస్తున్నారు.



శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

# గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘనస్వాగతం

**గన్నవరం, జనవరి 24, ప్రభాతవార్త :** దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. నాలుగురోజులపాటు దావోస్‌లో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న చంద్రబాబు పలు బహుళజాతి సంస్థల ప్రతినిధులతో భేటి అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూల వాతావరణాన్ని వారికి వివరించి రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వచ్చేలా ఒప్పందాలు చేసుకుని శుక్రవారం ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న చంద్రబాబుకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలి కారు. అనంతరం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉండవల్లి నివాసానికి తరలి వెళ్ళారు.

గన్నవరం నుండి చాపర్ లో ఉండవల్లి నివాసానికి చేరు కున్న చంద్ర బాబుకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మె ల్యేలు శ్రీరాం తాతయ్య, నక్కా ఆనందబాబు, గద్దె రామ్మోహన్, ఎంపి కేశినేని చిన్ని తదితరులు సిఎం కు స్వాగతం పలికారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

# పోలీసు కస్టడీకి తులసిబాబు

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రఘురామకృష్ణ రాజును సీఐడీ కస్టడీలో వేధించిన కేసులో ఆరో నిందితుడిగా ఉన్న తులసిబాబుకు కోర్టు 3 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ నెల 27 నుంచి 29 వరకు తులసిబాబుకు కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అతను గుంటూరుజిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

# పదవీ స్వీకారం

>> ద్రౌపదీముర్ము ఈ నెల 22 వ తేదీ బుధవారం ఆమోద ముద్రవేయడం జరిగింది. హైకోర్టు మొదటి కోర్టుహాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనారాయణ, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఎఫ్ఎసి) శ్రీనివాస శివరాం, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా. 8.33
అనూరాధ ఉ.7.07
వర్జ్యం : మ.1.01-2.42
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.8.15-9.00
మ.3.30-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** శుభకార్యాలలో పాల్గొంటారు. తక్కువ పెట్టుబడితో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** మీకు అండగా నిలబడతారు అని ఆశించిన ఓ వర్గంవారు సకాలంలో అందుబాటులో వుండరు.

**మిథునం:** మీలో మొండితనం, పట్టుదల అధికమవుతున్నట్లుగా భావిస్తారు. సోదరులనుండి శుభవార్తలు.

**కర్కాటకం:** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. కోర్టు కేసులలో అనుకూలమైన తీర్పు

**సింహం:** నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. ఓర్పు, సహనాల విలువ తెలిసి వస్తుంది.

**కన్య :** గృహ నిర్మాణము, భూమి, కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి.

**తుల :** విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు.

**ధనుస్సు:** సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడుతారు. ఉద్యోగాలలో బదిలీ.

**మకరం:** గృహ సంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**కుంభం:** ఇరుగు పొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగినవి కాకపోయినా కొంత అసౌకర్యాన్ని కలుగ జేస్తాయి.

**మీనం :** సాంకేతిక వైద్య రంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రం ఆరోగ్యం విచారకరం..

>> చింది.నాణ్యతతో కూడిన ఖర్చులు, రెవెన్యూ సమీకరణ, ఆర్థిక హేతుబద్ధత, అప్పుల జాబి తా, అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యంవంటి అంశాలపై నీతి ఆయోగ్ కమిటీ అధ్యయనం చేసింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియా విడుదల చేశారు.

# భారీ పేలుడు

>> ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. భండారా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం జరిగిందని ఎనిమిది మంది చనిపోగా ఏడుగురికి గాయాలని ఇది ప్రాథమిక సమాచారం మాత్రమే అని మంత్రి ట్వీట్‌చేసారు. మృతులకు సంతాపసూచకంగా ఒక నిమిషం మౌనం పాటించాలని గడ్కరీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీలోని ఎల్టీపీ సెక్షన్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే అన్నారు. అగ్నిమాపక సిబ్బంది, వైద్యసిబ్బంది ప్రమాదస్థలిలో ఉన్నారని మంటలు అదుపుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈపేలుడుతో పైకప్పు కూలిపోయి డజనుకుపైగా కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరిలో ముగ్గురిని వెలికి తీసారు. ఒకరు చనిపోయారు. ఇందుకోసం ఇక ఎక్స్‌కవేటర్‌ను వినియోగించి శిథిలాలను తొలగిస్తున్నారని సీనియర్ అధికారులు తెలిపారు. భారీ శబ్దంతో ఈ విస్ఫోటనం జరిగిందని,పేలుడుధ్వని ఐదు కిలోమీటర్లదూరం వరకూ వినిపించడంతోపాటు దట్టమైన పొగ ఆ ప్రాంతం మొత్తం కమ్మేసిందని అధికారులు చెపుతున్నారు.

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ ఉన్న తాధికారులు ఇప్పటికే పేలుడు స్థలం వద్ద ఉన్నారని, నాగ్‌పూర్‌నుంచి సహాయక బృందాలు ఆప్రాంతానికి చేరుకున్నాయన్నారు. వైద్యబృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు సిఎం వెల్లడించారు.

# 'ఆయుష్'లో అవకతవకలెన్నో!

>> ఇన్‌స్పెక్టర్‌బోర్డ్ ఆఫ్‌ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్య విధానం కోసం రాష్ట్రానికి కేటా యించారు. ఇన్‌స్పెక్టర్ బోర్డ్‌ఆఫ్ ఇం డియన్ మెడిసిన్ తోపాటు తత్సమానమైనసూపరింటెండెంట్ /సి.ఎం.ఓ/ ఆర్.ఎం.ఓ పోస్టులు కేంద్రంసూచించిన మార్గనిర్దేశనంలో పేర్కొన బడ్డాయి.ఈ కేడర్ స్ట్రెంత్ 4గా మారుతుంది. ఇదిలా వుండగా రీజన్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు నాలుగు ఆంధ్రప్రదేశ్‌కు 2 పోస్టులు తెలంగాణకు కేటాయించారు.ఆ నాలుగు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులను ఆయుర్వేదం,యునానీ,హోమియో విభా గాలకు 2:1:1 నిష్పత్తిగా పంపిణీ చేశారు.దీంతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించేది. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 53 జి.ఓ ప్రకారం పరిపాలనా విభాగం పూర్తిగా గందరగోళంగా మారింది. యునానిలో ఆసు పత్రీలేదు, ఫార్మసీలేదు అయినా 2023లో జరిగిన సాధారణ బదిలీలలో ఇన్‌స్పెక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టు యునాని విభాగంతో భర్తీ చేశారు. దీంతో కేడర్ స్ట్రెంత్ నాలుగుకు పడిపోయింది, కేడర్‌స్రెంత్ 6 కంటే తక్కువ వుంటే పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించదు,దీని పర్యవసానంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ,ఎస్టీల కేడర్ తగ్గి వారు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు దూరం అయ్యారు. ఇది ఒక రకంగా రాజ్యాంగం ఎస్సీ.ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రక్రియకు విఘాతం కలి గించడమే అవుతుంది.ఇన్ని సున్నితమైన అంశాలను పక్కనబెట్టి మొండిగా ఈ జి.ఓను అప్పటి ప్రభుత్వంలో అమలుచేసిన కీలక అధికారులే ఇప్పటికీ వైద్య ఆరోగ్య శాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.జి.ఓ నెం53 మీద అనేక మంది అనేక రకాలుగా తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా అవి ప్రభుత్వ పెద్దలదాకా వెళ్ళ కుండా చేయడంలోనూ ఆ కీలక అధికారులు తమ చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. కేవలం కొందరు వ్యక్తుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే ఈ జి.ఓ తీసుకువచ్చి కొన్ని పోస్టులను తొలగించారు. ఈ జి.ఓను కూడా ఎన్నికల నియమావళి అమలులో వున్నపుడు నోట్‌ఫైల్ ద్వారా కేబినెట్ ఆమోదం తీసుకుని అమలుచేయడం వెనుక ఎందరు పెద్దల హస్తం వుందోనని అనుమానాలు ఆయుష్ ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. జి,ఓ వెనుక ఎ.పి సెక్రటేరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షుడుగా అప్పట్లో పనిచేసిన వెంకటరామిరెడ్డి కీలక పాత్ర పోషించారని కొందరు ఆయుష్ ఉద్యోగులు అభియోగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నియమితులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికీ ఆ శాఖ మీద పూర్తి పట్టు సాధించలేదు.ఆయన మాట కీలక అధికారులు పెద్దగా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు.శాఖలో పెత్తనం అప్పుడూ ఇప్పుడూ ఒకరిద్దరు కీలక అధికారులదే. వీరు తమ శాఖలో ఎన్ని లొసుగులు వున్నా వాటిని తమ పలుకుబడితో కప్పేస్తుంటారని ఆ శాఖలో ఎవరిని అడిగినా చెబుతారు.సాక్షాత్తూ ముఖ్యమంత్రిని కూడా తప్పుదోవ పట్టించే శక్తి సామర్థ్యాలున్న కీలక అధికారుల విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవకపోతే ఉద్యోగుల్లో తీవ్ర నిరసనలు ఎదురవ్వక తప్పదు.

### మందుల కొనుగోలులో దారుణాలు

ఇక గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో మందుల కొనుగోలు అంశలో కూడా అనేక అక్రమాలు జరిగాయి. ఆయుష్ మందుల కొనుగోలు కోసం జగన్ ప్రభుత్వం గోవాకు చెందిన ఓ కంపెనీ నుంచి 20 కోట్లతో కొనుగోలు చేశారు.ఈ కంపెనీకి మన ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చే నాటికే పలు రాష్ట్రాలు ఆ కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టాయి.ఇక్కడ ఇంకో ముఖ్య మైన అంశం పరిశీలిస్తే ఆ కంపెనీ మందులు సరఫరా చేయక మునుపే మొత్తం నగదును చెల్లించేశారు.దీని వెనుక అప్పటి సి.ఎం.ఓలో ఓ కీలక అధికారితో పాటు,వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్ విభాగంలోని కీలక అధికారుల పాత్ర వుందని తెలిసింది.గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో కీలక అధికారిగా వున్న ఓ అధికారి కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా మూడునెలల పాటు కొనసాగారు.మందుల కొనుగోలు విషయంలో వచ్చిన ఆరోపణలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశింగా 14 డిస్పెన్సరీలలో తనిఖీలు చేయగా అసలు చాలా చోట్ల మందులే కని పించలేదు. విశాఖ పట్టణం,ఏలూరు,ఒంగోలు,కడప ప్రాంతీయ విభాగాల పరిధిలో విచారణ మొదలు కాగానే కొందరు ఉన్నతాధికారుల ఒత్తిడితో ఆ విచారణ అర్ధంతరంగా ముగిసింది. అప్పటికే విచారణ బృందం శాంపుల్‌గా చేసిన తనిఖీలలో దాదాపు 2 కోట్ల రూపాయల విలువచేసేమందులు కనిపించలేదు. ఇక పూర్తి స్థాయిలో విచారణచేసి వుంటే మరింత అవినీతి బయటపడేది.

ఇక మరో అంశం విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదం,యునాని వైద్యవిధానాలను గ్రామీణుల చెంతకు ఆశా వర్కర్ల ద్వారా తీసుకువచ్చేందుకు దాదాపు రూ.5 కోట్ల కేంద్రం నిధులు మంజూరు చేసింది.ఈ నిధులు వినియోగంపైన అభియోగాలున్నాయి.ఆయుష్ శాఖ ప్రక్షాళన చేయాలని ఆ శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.

# రెండేళ్లు పొడిగింపు

>>చెల్లిస్తున్నారు. అంటే నెలకు రూ.5,69,084 అద్దె కట్టాల్సి వస్తుంది. రెండేళ్లపాటు ఇదే పద్ధతి అమల్లో ఉంటుందని, పెంపుదల ఉండదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### యువతి దారుణ హత్య: పెట్రోలు పోసి తగుల బెట్టిన దుండగులు

**మేడ్చల్, జనవరి 24. ప్రభాతవార్త :** ఓ యువతి దారుణ హత్యకు గురైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామ శివారులోని ఔటర్ రింగు రోడ్డు బ్రిడ్జి కింద ఓ యువతి (26)ని దుండగులు బండరాళ్లతో దారుణంగా కొట్టి చంపి ఆమె ఆనవాలు తెలియకుండా చేయాలని మృతదేహన్ని పెట్రోల్ పోసి కాల్చివేశారు.

# మౌని అమావ్యాసరోజు నో విఐపి జోన్!

## మహాకుంభ్‌లో అధికారుల ఆంక్షలు

**మహాకుంభ్‌నగర్(యుపి), జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభ్‌మేళాలో భక్తులు రోజురోజుకూ పెరుగుతున్నారు. దేశవిదేశాలనుంచి భక్తులు వెల్లువలా తరలివస్తున్నారు. గంగా, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పెద్ద ఎత్తున పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కాగా ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లుచేస్తున్నారు. ఇందులోభాగంగామౌని అమావాస్య రోజున ఆ ప్రదేశంలో విఐపి జోన్ ఉండదని ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని ప్రభుత్వం వెల్లడించింది. ప్రయాగరాజ్‌లోకి వాహనాలను అనుమతించేదిలేదని స్పష్టంచేసింది. ప్రజలభద్రత దృష్ట్యా ఈచర్యలు అనివార్యంగా తీసుకోవాల్సి వస్తుందని తెలిపింది. ఆ ఒక్కరోజే సుమారు 8నుంచి పదికోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉంది. 12 కిలోమీటర్ల పొడవైన ఘాట్‌ను ఏర్పాటుచేసామని అధికారులు తెలిపారు. ట్రాఫిక్, జనం రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక సిబ్బందిని మోహరించామన్నారు. 144 ఏళ్ల తర్వాత గ్రహాల అరుదైన కలయిక ఏర్పడనున్న సందర్భానికి ప్రత్యేకత ఉండటంతో భారీ రద్దీ నెలకొనబోతోందని అధికారులు పేర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అఖిలభారతీయ అఖాడాపరిషద్, అఖాడాలకు ప్రత్యేక సూచనచేసింది. ఆరోజు అమృత్‌స్నాన్‌కు తరలిరానున్న 13 లక్షల అఖాడాలు తమకు కేటాయించిన సమయంలోనే త్రివేణి సంగమంలో స్నానమాచరించేప్రక్రియను ముగించాలని కోరింది. దీనివల్ల ఇతర భక్తులకు అసౌకర్యం ఉండదని వివరించింది. జనవరి 29 మౌని అమావాస్య, ఫిబ్రవరి 3 వసంతపంచమి, ఫిబ్రవరి 12 మాఘపూర్ణిమ, ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# మినీబ్రహ్మోత్సవానికి భారీ ఏర్పాట్లు



## భక్తులకు స్నేహపూర్వక సేవలు
## - ఒకేరోజు ఏడువాహనాలు ఊరేగింపు
## మూడంచెల భద్రత
## - అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

**తిరుమల.జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** మరో పదిరోజుల్లో కలియుగ వైకుంఠం తిరుమల కొండపై ప్రారంభం కానున్న మినీబ్రహ్మోత్సవమ్(సూర్య జయంతి - రథసప్తమి) వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఒకరోజు బ్రహ్మోత్సవమ్‌లో ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు లక్షలాదిమంది తరలివచ్చే భక్తులకు అన్ని విభాగాలు, శాఖలు సమన్వయంతో స్నేహపూర్వక సేవలందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం తిరుమలలో రథసప్తమివేడుకల ఏర్పాట్లు, మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు అంశాలపై శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రతో కలిసి తనిఖీలు చేశారు. పరిశీలించిన విషయాలపై అన్నమయ్యభవనంలో సమీక్షించారు. గత పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల ఉచిట టోకెన్లజారీ సమయంలో తిరుపతిలో చోటు చేసుకున్న అపశృతులు, విషాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతో బాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవంగా ఏడుకొండల స్వామి ఏడువాహనాలపై మాఢవీధుల్లో ఊరేగనున్న నేపథ్యంలో, దేవుని చెంత విధులు నిర్వహించే భాగ్యం కలగడం అదృష్టం, అవకాశమని, ఆ సేవలను భగవంతుని సేవతో సమానంగా భక్తులకు అవసరమైన సేవలు మర్యాదపూర్వకంగా ,మంచిమాటతో అందించేలా అధికారులకు నిర్ధేశం చేశారు. మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు రద్దుచేశామన్నారు. భక్తులకు గ్యాలరీల్లోకి చేరుకునేలా, నిష్క్రమణ, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,కాఫీ పంపిణీ, మరుగుదోడ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్యాలరీలను మరింత విశాలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మాఘమాసం సప్తమితిథి ఘడియ ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఒకేరోజు శ్రీవేంకటేశ్వరస్వామి ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో రంగవల్లులు,గ్యాలరీలు ఏర్పాట్లు వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. సూర్యజయంతి (రథసప్తమిన)రోజున తిరుమలలో ఏడువాహనసేవలు గంటల సమయం వ్యవధిలో జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ నిర్వహిస్తారు.

# కడప రవాణా శాఖలో కీచక అధికారిపై మంత్రి వేటు!

**కడప జనవరి 24 ప్రభాతవార్త :** రవాణా శాఖలో మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉన్నతాధికారి తీరుపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. సదరు అధికారి దుష్ప్రవర్తనపై మీడియాలో వార్తలు రావడం దురదృష్టకరమని తెలుపుతూ ఈ సంఘటనను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామన్నారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా ఎదురైతే వెంటనే నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు. లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబ సభ్యలతో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మికకేంద్రంలో సేవాభావంతో విధులు
### - మాటల్లోకాదు.. చేతల్లో పనితీరు చూపిస్తాం
### - తిరుపతి జిల్లా నూతన ఎస్పీ హార్షవర్ధనరాజు

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికకేంద్రంలో సేవాభావంతో పోలీసులు విధులునిర్వహించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా అధికారులు, సిబ్బంది కూడా పనిచేయాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ వి.హార్షవర్ధనరాజు సూచించారు. తిరుపతి,తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల భద్రత, వారికి అవసరమైన సేవలందించేందుకు పోలీసుశాఖాపరంగా ఎప్పుడూ సిద్ధంగాఉంటామన్నారు. పోలీసులు భక్తిభావంతో భగవంతునికి సేవచేసినట్లు యాత్రికులకు సమాచారం అందించడం, అవసరమైన సహాయం చేయాలన్నారు. అప్పుడే తిరుపతి జిల్లాలో పోలీసుశాఖకు మంచి పేరుతీసుకురాగలమన్నారు. తిరుపతి జిల్లాలో మళ్ళీ పనిచేసే అవకాశం కలగడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించి, శక్తివంచనలేకుండా నా ప్రయత్నం నేను నెరవేరుస్తానన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా నియమితులైన వి.హర్షవర్ధన్‌రాజు శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలను గౌరవిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి తొలుత ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్ స్వాగతం పలికారు. ఆలయంలోపల ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన సాయంత్రం తిరుపతికి చేరుకుని నూతన ఎస్పీగా జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.



## శ్రీవారి సేవలో జస్టిస్ శ్రీరామ్

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషంగా ఉంటుందని, ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని వేడున్నట్లు చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెఆర్ శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ధర్మక్షేత్రంలో విశ్రాంతిగృహాలకు ఆధ్యాత్మిక పేర్లు
### - పాతపేర్లను తొలగించిన టిటిడి

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆధ్యాత్మికభావం ఉట్టిపడాలని, గోవింద నామం తప్ప మరెలాంటి నామం వినిపించకూడదని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. తిరుమలలో ఏదేని భగవంతుని నామంతోనే గదులు, ఉద్యానవనాలు, విశ్రాంతి,అతిధిగృహాలు కూడా ఉండాలని ఇటీవల టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయంతో టిటిడి ఇఒ శ్యామలరావు,,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,వసతి కల్పన డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్‌లు అతిధిగృహాల పేర్లను మార్పుచేస్తున్నారు. వసతిగృహాల విషయంలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని దాదాపు సగానికి పైగా దాతలు నిర్మించిన, దాతల సహకారంతో ఇటీవల ఆధునీకరించిన కాటేజీలు, అతిధిగృహాలు, విశ్రాంతి గృహాలకు పెట్టిన వ్యక్తుల,సంస్థల పేర్లను తొలగించి దేవుని నామంతో వచ్చే ఆధ్యాత్మిక,ధార్మికుల పేర్లను రాయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు 45వరకు అతిదిగృహాలు, విశ్రాంతిగృహాల పేర్లు పూర్తిగా మారి పోనున్నాయి.

తిరుమలలో 7వేలవరకు గదులు ఉన్నా అతిధిగృహాలు, విశ్రాంతిగృహాలు దాతలు నిర్మించినవే ఉండటంతో వాటిపేర్లను మార్పుచేస్తుండటం విశేషం.




## కర్నాటక భక్తుడు అదృశ్యం

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చి రెండవవైకుంఠం క్యూలైన్‌లో నాలుగురోజుల క్రిందట కర్నాటక భక్తుడు జట్టుసోముగౌడ(60)తప్పిపోయినట్లు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. బంధువులు 8మందితో కలసి ఈనెల 20వతేదీ సోమవారం తిరుమలకు వచ్చారు. అందరూ సర్వదర్శనంలో వైకుంఠమ్ 2క్యూలైన్లోకి వెళ్ళారు. చెకింగ్‌పాయింట్ వద్ద తప్పిపోయాడు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చినా అతని ఆచూకీ లేకపోయింది. బంధువులు తిరిగి వారి స్వగ్రామాలకు చేరుకుని వెదికినా కనిపించలేదు. దీంతో శుక్రవారం తిరుమలకు చేరుకుని సోముగౌడ తప్పిపోయినట్లు 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ ఆద్వర్యంలో ఏఎస్ఐ మోహన్‌నాయుడు కేసు నమోదు చేశారు. వృద్ధుని ఆచూకీ తెలిసినవాళ్ళు 0877-2289027,9440796769, 9440796771నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం
## - మంత్రి పి.నారాయణ




**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** జనవరి నెలాఖరులోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి రాజధాని నిర్మాణాన్ని ఫిబ్రవరి రెండోవారంలో పనులు ప్రారంభిస్తామని ఏపీ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు. ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు , ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందేమొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గతప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది.

## రాజమండ్రి రైల్వేస్టేషన్ పునర్నిర్మాణానికి రూ.271.43కోట్లు మంజూరు

**గుంతకల్లు రైల్వే,జనవరి 24,ప్రభాతవార్త** రాష్ట్రంలోని చారిత్రాత్మక పట్టణమైన రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు పునర్నిర్మాణానికి రైల్వే బోర్డు రూ.271.43కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని ప్రముఖ రైల్వే స్టేషన్ అయిన రాజమండ్రి రైల్వేస్టేషన్‌ను రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి ఒక మైలురాయి నిర్ణయంలో,రాజమండ్రి రైల్వేస్టేషన్ యొక్క సమగ్ర పునరాభివృద్ధికి రైల్వే మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్‌ను అత్యాధునిక సౌకర్యాలుగా మార్చడానికి, ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడానికి,తూర్పు గోదావరి జిల్లాలో భవిష్యత్తు అభివృద్ధికి అనుగుణంగా ఏర్పాటు చేయబడింది. రీ డెవలప్‌మెంట్ ప్రాంతం అంతటా ఉన్న కీలకమైన రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడానికి దక్షిణ మధ్య రైల్వే యొక్క విస్తృత నిబద్ధతలో భాగం,ఆధునిక నిర్మాణ డిజైన్లను ఏకీకృతం చేయడం,ప్రాంతం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడంపై దృష్టి సారించడంతో అప్‌గ్రేడ్ చేయబడిన రాజమండ్రి రైల్వేస్టేషన్ పురోగతి,ప్రాంతీయ అభివృద్ధికి చిహ్నంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడానికి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి నిబద్దతను చాటి చెబుతుంది.


# విజయవాడ ఎంపి కేశినేనికి మామిడి రైతుల కృతజ్ఞతలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** మామిడి రైతులకు అండగా నిలిచిన విజయవాడ యంపి కేశినేని శివనాథ్‌కు మామిడిరైతులు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం రెడ్డిగుంట గ్రామానికి చెందిన మామిడిరైతులకు 50శాతం రాయితీపై మామిడికాయలకు మచ్చలు, పురుగులు రాకుండా కట్టె ఫ్రూట్ కవర్స్ అందించేందుకు కృషిచేసిన చిన్నికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఉదయం విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎన్‌టిఆర్ భవన్‌కు వచ్చిన రెడ్డిగూడెం రైతు ఉత్పత్తి దారుల సంఘం డైరెక్టర్‌లు చే బ్రోలు శ్రీనివాసరావు, చేబ్రోలు రాజు ఆధ్వర్యంలో మామిడి రైతులు తాము పండించిన మామిడికాయలను యంపికి చూపించి ధన్యవాదాలు తెలిపారు. యం.ఐ.డి.హెచ్ పథకం ద్వారా 800 హెక్టార్‌లకు ఒక్కో హెక్టార్‌కు పదివేల కవర్‌ల చొప్పున 50శాతం రాయితీపై కవర్లు అందించారు. కవర్లు కట్టిన కాయలకు మార్కెట్‌ల మంచి ధర లభిస్తుందని ఈసందర్భంగా రైతులు తెలిపారు. మంగళగిరిలోని ఎయిమ్స్ పాలకమండలి సభ్యుడైన విజయావాడ యంపి కేశినేని చిన్నిని ఎయిమ్స్ డైరెక్టర్ మధుబానందకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. గురునానక్ కాలనీలోని యంపి కార్యాలయంలో యంపిని కలిసి ఎయిమ్స్‌లో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను వివరించారు. ఎయిమ్స్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించారు. ఈకార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటి డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా తదితరులు పాల్గొన్నారు.



కేశినేని చిన్నితో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాధబానందకం

# శ్రీహరికోట నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
## స్వదేశీ నావిక్ ఉపగ్రహం ప్రయోగం



**శ్రీహరికోట, జనవరి 24:** భారత అంతరిక్ష కార్యక్రమంలో మరో కీలక ఘట్టంగా, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైంది. జనవరి 29న ఉదయం 6.23 గంటలకు గుండ్రంగా నిర్ణయించిన జీఎస్ఎల్వీఎఫ్15 మిషన్ ద్వారా ఎన్‌విఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఇది భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ నావిక్ అభివృద్ధికి దోహదపడుతుంది. జీఎస్ఎల్వీఎఫ్15 మిషన్ జీఎస్ఎల్వీ యొక్క 17వ ప్రయాణం, స్వదేశీ క్రయోజెనిక్ దశను కలిగిన 11వ ప్రయోగం. ముఖ్యంగా, ఇది పూర్తి స్వదేశీ క్రయోజెనిక్ దశతో జరిగిన ఎనిమిదవ ఆపరేషనల్ ప్రయోగం, ఇది ఇస్రో సాంకేతిక నైపుణ్యాన్ని చాటిచెబుతోంది. శ్రీహరికోటలోని రెండో ప్రయోగ వేదిక నుంచి 3.4 మీటర్ల వెడల్పు కలిగిన లోహ ఫెయిరింగ్‌తో ఈ ప్రయోగం జరుగుతుంది. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం ఎన్‌విఎస్02 ఉపగ్రహాన్ని భూమి సమకాలిన బదిలీ కక్ష్యలో ప్రవేశపెట్టడం. స్వదేశీ నావిగేషన్ నావిక్ నావిక్ భారతదేశ స్వదేశీ ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. ఇది ఖచ్చితమైన స్థాన, వేగం, సమయం సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది భారతదేశం మరియు దాని పరిసర 1,500 కిలోమీటర్ల పరిధిని కవర్ చేస్తుంది. ఇది రెండు సేవలను అందిస్తుంది: స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ 20 మీటర్లలోపు ఖచ్చితత్వంతో పనిచేస్తుంది. రెస్ట్రిక్టెడ్ సర్వీస ప్రత్యేక నావిగేషన్ సామర్థ్యాలను అందిస్తుంది. ఎన్వీఎస్ 02 నావిక్ రెండో తరం ఉపగ్రహం. ఇది ఐ2కె బస్ ప్లాట్‌ఫారమ్‌ను కలిగి ఉంది. దీని లిఫ్ట్ ఆఫ్ మాసు 2,250 కిలోగ్రాములు, 3 కిలోవాట్ల శక్తి నిర్వహణ సామర్థం, ఎల్1, ఎల్5,ఎస్ బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్లు,సీ బ్యాండ్‌లో రేంజింగ్ పేలోడ్లు ఉన్నాయి. ఇది 111.75 ని స్థానంలో ఐఆర్ఎన్ఎస్ఎస్1ఇని భర్తీ చేస్తుంది. ఎన్వీఎస్ 02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూ.ఆర్. శాటిలైట్ సెంటర్ (యూఆర్ఎస్‌సి)లో రూపొందించి తయారుచేశారు.

దీన్ని అంతరిక్ష పరిస్థితులలో పనితీరును నిర్ధారించడానికి థర్మోవాక్, డైనమిక్ టెస్టింగ్ సహా కఠినమైన పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్వీఎస్ ఉపగ్రహం స్వదేశీ అణు గడియారాలను కలిగి ఉండటం ద్వారా సమయం ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఇది 2023 మే 29న ప్రయోగించిన ఎన్వీఎస్01 ఉపగ్రహం ఆధారంగా మరింత అభివృద్ధి చేయబడింది. ఈ జీఎస్ఎల్వీఎఫ్15 ప్రయోగం ఇస్రో యొక్క 100వ ప్రయోగ విజయాన్ని మాత్రమే కాకుండా, స్వదేశీ అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధి పట్ల భారత కట్టుబాటును కూడా ప్రతిబింబిస్తుంది.

## మధురపూడి ఎయిర్‌పోర్ట్‌లో కుప్పకూలిన ఐరెన్ షెడ్డు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24( ప్రభాతవార్త):** మధురపూడి ఎయిర్పోర్ట్ లో అదనపు టెర్మినల్ కోసం షెడ్డు నిర్మిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఐరన్ షెడ్డు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాద సమయంలో 25 మంది కార్మికులు సంఘటన స్థలంలో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఎయిర్పోర్టు సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికితరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యుడు తెలిపారని సమాచారం. ప్రమాద సంఘటనను కవరేజ్ కి వెళ్ళిన మీడియాను ఎయిర్పోర్ట్ సిబ్బందిఅడ్డుకున్నారు.

# వైఎస్సార్సీ నేత గౌతంరెడ్డికి సుప్రీంలో ఊరట
## హత్యాయత్నం కేసులో ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత గౌతంరెడ్డికు సుప్రీంలో ఊరట లభించింది. అతనిపై నమోదైన హత్యాయత్నం కేసులో గౌతంరెడ్డికి సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆయనకు పలు షరతులను కూడా విధించిన సుప్రీంకోర్టు. దర్యాప్తుకు పూర్తి స్థాయిలో సహకరించాలని, దర్యాప్తు అధికారి ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు కావాలని న్యాయస్థానం షరతు విధించింది. ఆధారాలను ధ్వంసం చేయడం, సాక్ష్యులను బెదిరించడం చేయకూడదని స్పష్టం చేసింది. ఇతర షరతులు అన్ని దర్యాప్తు అధికారి నిర్ణయిస్తారని సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొంది. జస్టిస్ పార్దివాలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఫోర్జరీ పత్రాలతో తన భూమిని ఆక్రమించడమే కాకుండా, తనను చంపేందుకు ప్రయత్నించారంటూ గౌతంరెడ్డిపై విజయవాడకు చెందిన గండూరి ఉమా మహేశ్వరశాస్త్రి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైసీపీ నేత కిరాయి హత్యకు ప్రణాళిక వేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. దీంతో గౌతం రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా.. సత్యనారాయణపురం శివాలయం వీధికి చెందిన గండూరి ఉమామహేశ్వరశాస్త్రి తల్లి పేరిట లక్ష్మీనగర్‌లో 325 చదరపు అడుగుల స్థలం కొని, 2014లో రిజిస్టర్ చేశారు. తమ స్థలాన్ని గౌతమ్‌రెడ్డి ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేశారని ఉమామహేశ్వరశాస్త్రి ఆరోపించారు. ఈ స్థలంపై వీరిద్దరి మధ్య ఏడేళ్లుగా వివాదం నడుస్తోంది. గౌతమ్‌రెడ్డి విజయవాడ కార్పొరేషన్ అనుమతి తెచ్చి ఈ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్, రెండు అంతస్తులు నిర్మించారు. 2017లో శాస్త్రి ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం ఠాణాలో గౌతమ్‌రెడ్డిపై కేసు పెట్టారు. గౌతమ్‌రెడ్డి వ్యవహారంపై శాస్త్రి యూట్యూబ్‌లో వీడియోలతో తన ఆవేదన పోస్టు చేశారు.

# తిరుపతి ఐఐటిలో తిరుత్సవ 2025

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో తిరుత్సవ-2025ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటరాక్టివ్ 3డి మ్యాప్‌ను రూపొందించి ఆవిష్కరించారు. తిరుపతి ఐఐటి స్వయంపతిపత్తి సంస్థగా కేంద్ర ప్రభుత్వం స్థాపించి సుమారు 10 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా తిరుత్సవను డైరెక్టర్ డాక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సూచనలతో నిర్వహించారు. మూడు రోజుల వార్షిక టెక్నో-కల్చరల్ ఫేస్ట్ తిరువత్సవను రూపకల్పన చేసారు.ఈ ఉత్సవానికి శుక్రవారం నిర్వహించారు. ఈ ఉత్సవానికి హాజరైన ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఒక భావోద్వేగం చోటు చేసుకుంది.ఫేస్ట్ అనేది సాంకేతిక పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వర్క్‌షాపులు,ఎగ్జిబిషన్‌ల సమ్మేళనంను నేర్చుకోవటం ఆనందించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది.ఈ ఉత్సవకు సంబంధించి డైరెక్టర్ సత్యనారాయణ వివరిస్తూఆకట్టుకునే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తూ,ఏర్పాట్లలో భాగంగా కళాశాల క్యాంపస్‌లో ఇంటరాక్టివ్, పేపథ్యంలో 3డి మ్యాప్‌ను అభివృద్ధి చేసారు.వారి సాంకేతిక నైపుణ్యం,సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శిస్తారని వివరించారు. మ్యాప్ ఇంటరాక్టివ్ గేమ్‌లా రూపొందించబడింది. ఇక్కడ వినియోగ దారులు వివిధ సైబర్‌పంక్, యూఫోరియో- నేపథ్య భవనాల ద్వారా నావిగేట్ చేయవచ్చునని వివరించారు. ప్రతి ఒక్క ఈవెంట్,మార్కెట్లోప్లేస్ లు విభిన్న వర్గాలను సూచిస్తుందన్నారు.

# కాలంచెల్లిన వసతి గృహాలకు చెల్లుచీటి
## - పునర్నిర్మాణాలకు కార్యాచరణ

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట అప్పటి భక్తుల అవసరాలకు తగ్గట్లు నిర్మించిన చాలావరకు పురాతన కాటేజీ భవనాలను పున:నిర్మించే దిశగా టిటిడి అడుగులేస్తోంది. పురాతన కాటేజీలు, విశ్రాంతి గృహాల స్థానంలో కొత్తవాటిని నిర్మించేందుకు కార్యాచరణ సిద్ధం చేసి తగిన చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వసతికల్పన విభాగం అధికారులను ఆదేశించారు. తిరుమలలో ఇప్పటికే సామాన్యభక్తుల వసతికి ప్రయోజకరంగా లేదని భక్తుల నుండి వచ్చిన ఫిర్యాదులతో శుక్రవారం సాయంత్రం తిరుమలలోని అనేక పురాతన కాటేజీల భవనాలు, విశ్రాంతి గృహాలను తనిఖీ చేశారు. వీటిల్లో సుదర్శన్ ,గోవర్ధన్, కల్యాణి, సిటైప్ క్వార్టర్స్, పద్మావతిప్రాంతంలోని కొన్ని విశ్రాంతి గృహాలను పరిశీలించారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 8885002445

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)**
**హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు**

అతిప్రధానమైన ఒక CPSU, M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), తెలంగాణ రాష్ట్రం యొక్క రేక్ పాయింట్ పందిలపల్లి (PNDP) వద్ద NFL ఫర్టిలైజర్స్ కొరకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ను 2 సంవత్సరాల యొక్క కాలానికి, నియామకానికి ఉద్దేశిస్తోంది. టెండర్ వివరాలను వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి వీక్షించవచ్చును. మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. టెండర్ కొరకు దరఖాస్తు చేయడానికి చివరి తేదీ: 15.02.2025. ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ/చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రదర్శింపబడతాయి.

జోనల్ మేనేజర్

వార్త

వయసు పెరుగుతున్న కొద్దీ జీవితంలో కొత్త స్నేహాలకు అవకాశం ఉండదు. ఎందుకంటే వయసు పెరుగుతున్న కొద్దీ మనిషిని ఒంటరితనం కమ్ముకుంటుంది.

-రోఛ్ ఫోకాల్డ్

# పెట్టుబడులు వెల్లువాయె!

అంతర్జాతీయ సంస్థల నుంచి వెల్లువలా వస్తున్న పెట్టుబడులు తెలుగు రాష్ట్రాల ప్రగతికి శుభ సూచకం. దావోస్‌లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అయి వారిని ఆకట్టుకోవడంలో కృతకృతులయ్యారు. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే రెండు రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రగతికి ఉన్న అనుకూల అంశాలను ఏకరువు పెట్టడంలో ప్రభుత్వ బృందాలు కూడా ఒక అడుగు ముందుకేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు విభజిత రాష్ట్రంలోఆంధ్రప్రదేశ్ వనరులు, వసతుల ప్రాధాన్యతలను తనదైన శైలిలో వివరించారు. అనూహ్యంగా పెట్టుబడుల సమీకరణలో మనసుపెట్టి సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ రైజింగ్ విజన్‌ను వారికి స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కాముక నిర్ణయాలే దావోస్ పెట్టుబడుల ఆకర్షణకు దోహదపడ్డాయి. ఒకప్పుడు కోస్తాతీరం, హైదరాబాద్, విశాఖ పట్టణం పోర్టు వంటి అంశాల ప్రాతిపదికన బిజినెస్ ప్రమోషన్ చేస్తే ఇప్పుడు ప్రాంత హంగులు మారి, కొత్త రంగులద్దుకోవడంతో అంతే స్థాయిలో ప్రమోషన్ చేయాల్సి వచ్చిందనే చెప్పాలి. తెలంగాణ రైజింగ్ విజన్‌తో కొన్ని రోజులక్రితం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీపాదరావుల బృందం సింగపూర్‌లో పెట్టుబడుల సమీకరణకు వెళ్లి మంచి మంచి ప్రతిపాదనలతో అదే స్ఫూర్తితో దావోస్‌కు వెళ్లారు. ఎవరెవరు ఏ రాష్ట్రానికి సంబంధించి ఎన్నెన్ని ప్రతిపాదనలు చేసి ఆకట్టుకున్నా పలువురు పారిశ్రామిక దిగ్గజ కంపెనీలు మన ప్రాంతానికి రావడానికి ఆసక్తి చూపడమే తొలిఅడుగు. దావోస్‌లో పెట్టుబడుల ప్రతిపాదనలు ఆయా రాష్ట్రాలనుస్వర్గధామం చేయగలవు. అందుకే తెలుగు రాష్ట్రాల బృందాలు ఎంతో పటిష్టమైన సూచనలు, సలహాలు, ఆకర్షించే అంశాలతో తరలివెళ్లాయి. ప్రపంచ ఆర్థికసదస్సులో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ ఎపి బ్రాండ్ ఇమేజి విజన్ 2047 లక్ష్యం ఒకరిదైతే, తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్ యోచనతో మరొకరు ముందుకు సాగారు. వారు కలవని కంపెనీ అధినేతలేరు. కలవని పారిశ్రామిక దిగ్గజాలు లేరు. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే తాజాగా కోస్తాతీరం పొడవు పెరగడం సానుకూలాంశం. గతంలో 976 కి.మీ ఉండేది. ఇప్పుడది 1024కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజా వినియోగ వస్తువుల తయారీలో అందెవేసిన సంస్థ హిందూస్థాన్ యూనిలీవర్ సంస్థకి ఉత్పత్తులు ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్‌కేర్ తయారీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవచ్చే వ్యవసాయోత్పత్తులను వినియోగించుకోవచ్చునని ఆంధ్రా సిఎం చంద్రబాబుప్రమోట్ చేశారు. ఎపిలో రూ.330కోట్లతో ఏర్పాటు చేయాలనుకున్నపామాయిల్ ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ అనువైనదిగా భావిస్తోంది. తెలంగాణలో కూడా ఈ ప్రతిపాదన ఉంది. అయితే విశాఖ పట్టణంలో బ్యూటీ పోర్ట్‌ఫోలియోకి సంబంధించిన టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమని నిర్దేశించారు. వివిధదేశాలకు చెందిన 15మంది ప్రపంచఅత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై తమ రాష్ట్రాలలో పరిశ్రమలుస్థాపిస్తే ఒనగూరే సదుపాయాలు, ప్రయోజనాలు, గురించి వివరిస్తూనే వారి దృష్టిని మనవైపు మళ్లించగలిగారు. ఎవరి ప్రయత్నం వారిది. మార్క్స్ నుంచి మైక్రోసాఫ్ట్ దాకా ప్రపంచ శ్రేణి సంస్థల పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. ఈసారి దావోస్ సమావేశాల్లో భారత్ నుంచి ఎన్నిరాష్ట్రాలు ఏయే ప్రతిపాదనలతో వచ్చినా భారత్ అజెండా ఒకటేనని స్పష్టంచేశారు. ప్రపంచానికే భారతదేశం టెక్నాలజీ అందిస్తోందని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ వెలుగొందుతోందని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడు వేదిక సమావేశాల్లో వివరించారు. దావోస్ నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు దేశంలోని అన్నిరాష్ట్రాలు పోటీపడుతున్నా టీమ్ ఇండియా స్ఫూర్తి తమలో ఉందని ఈసారి నిర్ద్వంద్వంగా తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన ప్రగతిని, కృషిని పారిశ్రామికవేత్తలకు చాటి చెప్పడం విశేషం. పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 1లక్షా 78వేల 950 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజపారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. గత యేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆనాటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లమేరకు ప్రతిపాదనలు వచ్చాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న కంపెనీలు విప్రో, ఇన్ఫోసిస్, అమెజాన్ వంటి సంస్థలు తమ విస్తరణ చేపడితే ఎన్నోవేల మందికి ఉద్యోగకల్పన జరుగుతుంది. దావోస్ఒప్పందాలన్నీ ఫలవంతమై యూనిట్ల స్థాపనజరిగితే ఒక్క హైదరాబాద్ లోనే 49,500ఉద్యోగాలు వస్తాయి. ఎన్ని సంస్థలువచ్చినా స్వీకరించేందుకు, వారికి భూ కేటాయింపులు చేసేందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు సిద్ధంగానే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ డేటాసెంటర్‌ల హబ్‌గానూ, సాఫ్ట్‌వేర్ ఐటి కంపెనీల విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రథమ ప్రయారిటీనిస్తోంది. ఇవన్నీవస్తే కనుక ఏమాత్రం అవస్థలు లేకుండా తక్షణమే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ఆయా రాష్ట్రాలలో వనరులు, వసతులు రీత్యా రెండు రాష్ట్రాలు తమ ఎంపికలకు ప్రాధాన్యమిస్తున్నాయి. పెట్టుబడుల సంఖ్య కన్నా సమృద్ధతే ముఖ్యంగా ముందుకు సాగితే లభించేవన్నీ సత్ఫలితాలే.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.



విల్‌కిన్స్

## ప్రజావాక్కు



### సామాన్యులకు అందని సినీ వినోదం

ఒకప్పుడు పండుగ వస్తే కుటుంబ సమేతంగా అందరూ కలిసి సినిమాలకి వెళ్ళేవారు కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వతప్పిదాలు కారణంగా ప్రస్తుతం సామాన్యుడికి ఇప్పుడా సినీ వినోదం లభించడం లేదు. కుటుంబ సమేతంగా ఒక సినిమాకి వెళ్ళాలి అంటే దాదాపు 1800 నుండి 2000రూపాయల వరకూ ఖర్చుఅవుతుంది. ప్రతీ సినిమా టికెట్ ధర రూ.250 పైనే వుంటుంది. అందుకే సినీవినోదం అనేఆలోచనకు సామాన్యులు పూర్తిగా దూరమైపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని సినీ థియేటర్ లీజు యాజమాన్యాలు అవకాశం వచ్చింది దోచేయ్ అన్న చందంగా తయారయ్యారు. టికెట్లను అధికరేట్లకు అమ్ముకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన చిన్న అవకాశాన్ని వారు పెద్ద అవకాశంగా చేసుకుంటున్నారు. టికెట్లను అధిక రేట్లకు విక్రయించే థియేటర్ల పై చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సెల్ఫ్ డిక్లరేషన్ మంచిదే

స్కూల్, కాలేజీ అడ్మిషన్ కోసం దరఖాస్తు ఏదైనా ఉద్యోగం పొందాలంటే దానికోసం దరఖాస్తులతోనే తీసుకోవాలంటే దరఖాస్తు ఇలా ప్రతీ దానికి దరఖాస్తు తీసుకుంటున్నారు. అలాగే రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ దరఖాస్తులో రైతులకి సంబంధించిన వివరాలు ఉంటాయి. కాబట్టి అటు ప్రభుత్వం రైతులు మోసపోయే అవకాశం ఉండదు. పేద రైతులు లబ్ధిపొందుతారు. గతబి.ఆర్.ఎస్‌ప్రభుత్వ హయాంలో నియమ నిబంధనలు లేకపోవడంతో అనర్హులు, ఎవరు పడితేవారు ఈపథకాన్నిఅందుకుని ప్రయోజనం పొందారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మరో డీ.ఎస్సీపై భారీ ఆశలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఉద్యమాల ఫలితంగా2017లో 8792పోస్టులకు డీ.ఎస్సీ( టిఆర్టి) నోటిఫికేషన్ జారీ అయింది. మళ్ళీ 6 సంవత్సరాల తర్వాత అభ్యర్థుల పోరాటాల ఒత్తిడి ద్వారానే మరో నోటిఫికేషన్ 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు 15 వేల ఖాళీలు అప్పట్లో ఉన్నప్పటికీ కేవలం 5వేల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు జాయిన్ కాకుండా కొన్ని పోస్టులు మిగిలినాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### కల్లు దుకాణాలు బంద్ చేయాలి

చంద్రబాబు హయాంలో బ్రాంది, విస్కీ అమ్మకాలు జోరుగా సాగాయి. వాటితోపాటుకల్లుకూడా ఎక్కడపడితే అక్కడదొరికేది. ఇది చాలా చౌక కావడంతో పేదలు, నిరుపేదలు దాన్ని బాగా లాగేసేవారు. రోగాలబారినపడ్డారు. ఎంతోమంది అర్థాంతరంగ చనిపోయారు. తనహయాంలో ఇలాంటివి జరగకూడదనే ఆలోచనతో వై.యస్ రాజశేఖర్‌రెడ్డికల్లు దుకాణాలను మూయించేసారు. కల్తీ కల్లు అమ్మకాలను నిరోధించారు. అయితే 2014లో కె.సి.ఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే కల్లు దుకాణాలను తెరిపించారు. దీంతోకథ మొదటికొచ్చింది. రోగాలు, మరణాలు మళ్లీ మొదలయ్యాయి. ఈ పరిస్థితికి కె.సి.ఆరే కారణం.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల అభివృద్ధి కమిటీలు అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాల విద్య, వైద్యం, మౌలిక వసతులు ఉత్తీర్ణత శాతం వంటి అంశాలలో అభివృద్ధి సాధించడానికిగాను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నుండి జూన్ 13నుండి ప్రతిజిల్లాలో అభివృద్ధి కమిటీలు నియమించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలలో అభివృద్ధి కమిటీలను టీచర్స్ లెక్చరర్స్ నుండి కొంతమందిని ఎంపిక చేసి గురుకుల అభివృద్ధి కమిటీలుగా నియమించాలి. ప్రతివారం ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, ప్రతి గురుకులం సందర్శించే విధంగా సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించే విధంగా అభివృద్ధి కమిటీలు పనిచేస్తాయి. అభివృద్ధి కమిటీలలో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు మహిళలు సామాజిక వర్గాలనుండి ప్రతికమిటీలో ప్రాధాన్యత కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అహంకారం కూడదు

రాజకీయ నాయకులు పదవుల్లో ఉన్నన్నాళ్లు అహంకారంతో విర్రవీగుతారు. అహంకారంలో కళ్లు మూసుకుపోయి తప్పులు చేస్తారు. వాటిపై విచారణలు, దర్యాప్తులు మొదలుకాగానే తాము ఏ తప్పు చేయలేదని ప్రత్యర్థులు తమపై కుట్రలు పన్నులూ రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారని అహంకారంగా సమాధానం ఇస్తారు. అణువణువునా అహంకారం పదవులు పోయినా వారిలో ఉన్న అహంకారం మాత్రం ఎక్కడికి పోదు. అందుకే కొత్త చట్టాలు కూడావారిపై జాలి, దయచూపడం లేదు. వారి అహంకారానికి తగ్గ తీర్పులు ఇస్తున్నాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు

**రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ, ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలం గడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ఇతరత్ర ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.**

దామెర్ల సాయిబాబా

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటడం లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా అన్నదాతల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలోని రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నాడు. తోటి మనుషులు చేస్తున్న దగాతోపాటు ప్రకృతి ఎందుకో ఏమో కానీ రైతులపై పగబట్టి పంతం పూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరికొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణ దేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కూడా కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈసారి కూడా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగైదు వందల జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నట్లు చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఏ రైతు ఎవరి దయాదాక్షిణ్యాల మీద బతకాలని కోరుకోవడం లేదు. కోరుకోడు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది వారికి సకాలంలో అందిస్తే చాలు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పిస్తే చాలు. నాసిరకం, నకిలీల ఎరువులు, విత్తనాలతో దగా చేయకుండా ఉంటేచాలు. కానీ ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలు కావడానికికారణం అవుతున్నాయి. ఈ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. దేశంలో రాయితీల పేరుతోనో, సబ్సిడీల పేరుతోనో కోట్లాది రూపాయలు రైతుల కోసం ఖర్చుపెడుతున్నారు. ఎన్ని పథకాలు ప్రకటించినా, సబ్సిడీలు ఇస్తున్నా, పెట్టుబడిసహాయం అందిస్తున్నా వ్యవసాయరంగం కోలుకోలేకపోతున్నది. తెలంగాణలో సైతం రోజూ రైతులు, అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ ఆత్మహత్యలపై అధ్యయనం చేసేందుకు మాజీ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. అన్నదాతల ఆత్మహత్యలకు కారణాలు, కారకుల గురించి పరిశోధించి, పరిశీలించి అధ్యయనం చేయాల్సిన అవసరం లేదు. వారు ఎందుకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో అందరికి తెలిసిందే. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత కీలకమైనవి. నాణ్యమైనవిత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ఆ కోణంలో ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరి

ఒక్క మాట

స్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరో తోవలేక ఆత్మాభిమానం చంపుకొనిఅప్పుల వారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరుకాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నదే తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని పంటలు పండించేరైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఉన్నారు. వ్యవసాయరంగాన్ని ఇంత సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒక్కటైన ఈ నకిలీ, నాసిరకం విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపంఉంది. విత్తన చట్టం అన్నదాతలకంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయారాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్ప ఈవిత్తనాల నకిలీ అక్రమ వ్యాపారం గురించి బయటపడే అవకాశం లేదు. ఇందుకు అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటు చేసుకోవడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకమందులు సరఫరా చేసేవారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఇకపోతే అన్నింటి కంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్‌ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. గతంలో గంటకు ట్రాక్టర్ దుక్కులు దున్నేందుకు ఆరువందలుఉండగా ఇప్పుడు ప్రస్తుతం అది పద్నాలుగు వందలకుచేరింది. కూలీలరేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని మాత్రం కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి వ్యయప్రయాసలకులోనై సాగుచేసినా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనలతో అసలు వ్యవసాయానికే మంగళం పాడుతున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ వాస్తవాలు నేతలకు తెలియంది కాదు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి అంతెందుకు విత్తన చట్టాన్ని మరింత పటిష్టం చేస్తామని ప్రకటనలు ఇచ్చిన పెద్దలే ఆచట్టం పార్లమెంటులో ఆమోదం పొందకుండా మోకాలొడ్డుతున్నారంటే ఏమనుకోవాలి? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెపుతున్న మాటలకు అధికారంలోకి వచ్చిన తరువాతస్వరం మారిపోతున్నది. ఇలాఅన్నదాతల జీవితాలతో ఆటలాడు కోవడం ఏనాటి నుండో ప్రారంభమైంది. ఇలా రైతు బతుకులతో రాజకీయాలు ఆడడంఏమాత్రం సమంజసం కాదు. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తనచట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. ఇతరత్రా ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకుకావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలోచూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

# పర్యాటక పరిశ్రమకు అపూర్వ ఆదరణ!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ 2027 నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో, వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకు కనులవిందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థికపరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌలిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తనవంతు బాధ్యతను నిర్వహిస్తున్నది. 2024 ట్రావెల్‌టూరిజం అభివృద్ధి సూచిక ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారతదేశ స్థానం 54గా నమోదు అయ్యింది. పర్యాట పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దిన దినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులను ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 25 జనవరి రోజున జాతీయ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తారు. స్వతంత్ర భారతంలో ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పీట వేయాలని భావించి1948లో జాతీయ పర్యాటక దినంప్రారంభించారు. జాతీయ పర్యాటక దినం2025 ఇతివృత్తంగా సమ్మిళిత అభివృద్ధిలో పర్యాటకం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్నివర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. 2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది. పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది 21 ట్రిలియన్ల జిడిపీకి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023-24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి. కుంభమేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజులమహా కుంభమేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరవుతారని అంచనా వేశారు. ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలి. ●

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటుహక్కు

సుంకవల్లి సత్తిరాజు

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక వహిస్తున్నాయి. ఓటరు ప్రజాస్వామ్యానికి ఊపిరి. 'ఓటు హక్కు' ప్రజాస్వామ్యంలో ప్రజలకు దక్కిన వరం. ఈ వరాన్ని సద్వినియోగపరుచుకుని తమ జీవితాలను తీర్చుదిద్దుకోవడంలోనే ఓటరు విజ్ఞత ఆధారపడి ఉంది. బాధ్యత మరచి, ఓటరు డబ్బుకు అమ్ముడుపోతే, ప్రజాజీవితాలు తల్లక్రిందులవుతాయి. ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే హక్కు కోల్పోతే ప్రజాసమస్యలు ఎలా పరిష్కారమవుతాయి. ప్రజాస్వామ్యవ్యవస్థ మాత్రమే భారత్‌కు అన్నివిధాలా శ్రేయస్కరం. ప్రజాస్వామ్యానికి ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్న దృష్ట్యా, ఎన్నికలు సజావుగా జరిగితేనేప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ఎన్నికలు సక్రమంగా జరగకపోతే, ప్రజలకు ప్రజాస్వామ్యం దూరమవుతుంది. ప్రజా ప్రతినిధులపై ప్రజలకు పట్టుకోల్పోతుంది. నియంతృత్వం ప్రబలుతుంది. కేవలం 5 సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికైన ప్రభుత్వాలు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడడం గత కొన్ని దశాబ్దాలుగా చూస్తున్నాం. ప్రజలను కూడా బెదిరించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ధోరణి ప్రజాస్వామ్యానికిఅత్యంత ప్రమాదకరం. కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజకీయ విభేదాలతో వర్తమాన రాజకీయాలు రావణకాష్టంగా రగులుతున్నాయి. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతున్నది. ఎన్నికల్లోఎవరు గెలిచినా, ఎవరు ఓడినా క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలి. కక్షసాధింపు చర్యలను అన్ని రాజకీయ పార్టీలు వదలిపెట్టాలి. దేశ శ్రేయస్సు, రాష్ట్రాల భవిష్యత్తు, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని, రాజకీయ నాయకులు విశాల దృక్పథంతో మెలగాలి. ఓటరును ప్రలోభపెట్టి, ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించడం ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ప్రమాదకరం. వర్తమాన రాజకీయాల్లో డబ్బు, మద్యం లేకపోతే ఎన్నికల్లో గెలిచే పరిస్థితులు లేవన్నమాట వాస్తవం. రాజకీయాలు అవినీతి మయమైపోతున్నాయి. రాజకీయాలను అక్రమ సంపాదనకు దగ్గర మార్గంగా ఎంపిక చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డబ్బు పంచకుండా నిజమైన మేధావులు, దార్శనికులు, నిజాయితీపరులు, సేవా దృక్పథం గల వ్యక్తులు ఎన్నికల్లో పాల్గొని గెలిచే అవకాశాలుకలగాలి. ఇందుకు ఎన్నికల యంత్రాంగం పటిష్టంగా రూపుదిద్దుకోవాలి. రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయి స్వతంత్ర వ్యవస్థగా ఎన్నికల సంఘం రూపాంతరం చెందాలి. ఎన్నికల వ్యవస్థలోను, ఎన్నికల అధికారుల విషయంలోను, ఎన్నికల నిర్వహణ విషయంలోను ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. నీతి, నిజాయితీ, సచ్ఛీలత, పారదర్శకత కల వారిని ఎన్నికల సంఘంలో నియమించాలి. ఎన్నికల ప్రధానాధికారి, ఇతర సభ్యుల నియామకంలో వినూత్న మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతనుబట్టే ఎన్నికల సక్రమ నిర్వహణ ఆధారపడి ఉంటుంది. ఓటర్లు విజ్ఞత ప్రదర్శించకుండా కేవలం ఉచిత పథకాలకు ఆకర్షితులై, అభివృద్ధికి దూరమవుతున్నారు. ప్రజలు తమకు కావలసిన మౌలిక అవసరాలను పొందలేకపోతున్నారు. విద్య వైద్యం, పరిశుభ్రమైన త్రాగునీరు ప్రజలకు ఉచితంగా అందించాలి. రోడ్లను నిర్లక్ష్యం చేయకూడదు. ఓటరు ప్రథమ ప్రాధాన్యత అభివృద్ధి కావాలి. ఉపాధి అవకాశాలు పెరగాలి. సంక్షే




మ పథకాలు పరిమితంగా ఉండాలి. అవి కూడా నిజమైన అర్హులకే లభించాలి. ఉచిత పథకాలకు బదులు నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులోకి రావాలి. ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ లభించాలి. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకపోతే భవిష్యత్తులో ఆహార భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఓట్లు వేసే ముందు ప్రజలు అన్ని విషయాలపై కూలంకషమైన అవగాహనకు రావాలి. సంక్షేమ పథకాల పేరుతో చేసే అప్పులు, వాటిపై చెల్లించే వడ్డీలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు భరించరు. ప్రభుత్వాలు చేసే అప్పుల భారం ప్రజల నెత్తిపైనే పడుతుంది. ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఖర్చుపెట్టే డబ్బంతా అంతిమంగా ప్రజలేభరించాలి. ఈ విషయాన్ని ఓటర్లు గమనించాలి. డబ్బుకు అమ్ముడుపోకుండా ఓటు విలువ గుర్తించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. ప్రజాస్వామ్యం స్వేచ్ఛకు ప్రతిరూపం. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభువులు కారు. కేవలం ప్రజా సేవకులే అన్నభావం గుర్తుంచుకోవాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. రాజకీయ వైరుధ్యాలు ప్రజాజీవనానికి ప్రతిబంధకం కారాదు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం. ప్రజల అభిప్రాయాలుఆయా ప్రభుత్వాల పరిపాలనా విధానాలను బట్టి తారుమారు కావడం సహజం. ఈ సత్యాన్ని అన్ని రాజకీయ పక్షాలు గమనించాలి. ప్రజలు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 143 కోట్ల జనాభాతో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా అవతరించింది. భిన్న మతాలతో, విభిన్న కులాలతో, సంస్కృతులతో ప్రత్యేకతను సంతరించుకున్న భారతావనికి నియంతృత్వం, అధ్యక్షతరహా పాలనా సరికాదని ఆనాడే మన పెద్దలు భావించారు. ప్రజాస్వామ్య పద్ధతే శ్రేయస్కరమని, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అన్నివర్గాల ప్రజలకూ సమన్యాయం జరుగుతుందని భావించారు. ప్రజాభీష్టం ప్రకారమే పాలన జరగాలని, ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారానే పాలన జరగాలనేది ప్రజాస్వామ్య మూలసిద్ధాంతం. భారత దేశ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. యువత ఆలోచనలు, పెద్దల అనుభవాలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఓటుహక్కు అందుకు మార్గం సుగమం చేస్తుంది. ప్రజాస్వామ్యం పదికాలాలు వర్ధిల్లడానికి ఓటు హక్కు ఒక మహత్తర అవకాశం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలుప్రధానమైనవి. అలాంటి ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించడానికి ఓటర్ల హక్కులను కాపాడడానికి ఒక స్వతంత్ర చట్టబద్ధమైన ఎన్నికల సంఘం 1950వ సంవత్సరం, జనవరి 25 వ తేదీన ఏర్పడింది. ఎన్నికల సంఘం ఏర్పడిన జనవరి 25 వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవం"గా 2011 వ సంవత్సరం నుండి అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు విజ్ఞతమీదే దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఓటుహక్కు ప్రజల జీవితాలను ప్రభావితంచేస్తుంది. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును దుర్వినియోగం చేసుకోరాదు. అయితే నేటి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ముచేస్తున్నాయి. ఎన్నికల్లో ధనం, మద్యం ప్రజాస్వామ్యాన్ని శాసించడం దురదృష్టకరం. ఎన్నికలలో గెలవడానికి రాజకీయ పక్షాలన్నీ అడ్డదార్లు త్రొక్కుతున్నాయి. ప్రజాస్వామ్యస్ఫూర్తిని పరిహాసప్రాయం చేస్తున్నాయి. యథాశక్తి ఓటరు కూడా ధనప్రభావానికి లోనౌతున్నాడు. డబ్బుకు అమ్ముడు పోయిన వ్యక్తులు ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును కోల్పోయినట్టే. ఓటు విలువ గుర్తిస్తేనే ప్రజా ప్రయోజనాలు కాపాడబడతాయి. విద్యావంతులు, పట్టణ ప్రాంత ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయడానికి నిరాసక్తత చూపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం హాస్యాస్పదం. ఈ విధానం మారాలి. ●

## వక్ఫ్ జెపిసి సమావేశంలో నిరసన
# పదిమంది విపక్ష ఎంపిల సస్పెన్షన్



**న్యూఢిల్లీ, జనవరి 24:** వక్ఫ్‌బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానెల్‌లో పది మంది విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. వీరిలో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు అనేక సవరణలు సూచిస్తోందని, వక్ఫ్‌బోర్డుల పనితీరును కూడా మార్చివేస్తోందని, ముస్లిమేతర వ్యక్తులు, కనీసం ఇద్దరు మహిళాసభ్యులను నియమించాలన్న అంశంపై మైనార్టీ ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకించారు. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ, మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసి, డిఎంకె ఎ రాజాలను జెపిసి కమిటీనుంచి ఒకరోజు సస్పెండ్‌చేస్తుననట్లు కమిటీ ఛైర్మన్ ఆదేశించారు. 1955 నాటి వక్ఫ్ చట్టంలోని 44 సెక్షన్లకు అనేక మార్పులను ప్రతిపాదించడాన్ని వీరు వ్యతిరేకించడంతో సస్పెండ్‌చేసారు. జెపిసి శుక్రవారం విచారణ సమయంలో ప్యానెల్ సభ్యులమధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విపక్ష ఎంపిలు సమావేశం ప్రొసీడింగ్స్‌పై తీవ్రనిరసన వ్యక్తం చేస్తూ నినాదాలుచేసారు. తమకు ఈ బిల్లు అధ్యయనం చేసేందుకు తగినంత సమయం ఇవ్వలేదని వాదించారు. జమ్ముకాశ్మీర్ మతపెద్ద మీర్వాయిజ్ ఉమర్‌ఫరూక్ తన వాదనలు వినిపిస్తున్న సమయంలోనే జెపిసి ముందు ఈనిరసనలు జరిగాయి. అధికారంలో ఉన్న బిజెపి సభ్యుల వైఖరి పట్ల విపక్ష ఎంపిలు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ వారిపై ఆరోపణలుచేసారు. హడావిడిగా ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కారణం వచ్చేనెలలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు ఉండటమేనని విపక్ష ఎంపిలు వాదించారు. కొద్దిసేపు వాయిదాపడిన తర్వాత కూడా మళ్లీ అదేపరిస్థితి కొనసాగింది. మీర్వాయిజ్ ఆధ్వర్యంలోని ప్రతినిది బృందంమళ్లీ ప్యానెల్‌ముందుకు వచ్చింది. అయినా కూడా నిరసనలు ఆగలేదు. టిఎంసి బెనర్జీతోపాటు కాంగ్రెస్‌కు చెందిన నసీర్ హుస్సేన్ కమిటీముందు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. కమిటీ విచారణమొత్తం ఒక ఫార్సు అని అన్నారు. బిజెపికి చెందిన నిషికాంత్‌దూబే అభ్యంతరం చెపుతూ పార్లమెంటరీ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా వారి వైఖరి ఉన్నదని మెజార్టీ వాణిని తొక్కిపెట్టేప్రయత్నంచేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లుకు సవరణలకకు తాను మద్దతివ్వలేనని మతపరమైన అంశాల్లోప్రభుత్వ జోక్యం పెరుగుతున్నదని అన్నారు. మా సలహాలు సిఫారసులు పరిగణనలోనికి తీసుకుంటారనే ఆశిస్తున్నామని, ముస్లిం ప్రజానీకాన్ని అణిచివేసే ప్రయత్నాలుచేయరని, మైనార్టీలకు అధికారం లేకుండాచేస్తారని భావించడం లేదన్నారు. కమిటీలో ముస్లిమేతర సభ్యులుండాలని, కనీసం ఇద్దరు మహిళలు ఉండాలన్న సెక్షన్‌ను వ్యతిరేకిస్తున్నారు. ఇక కేంద్ర వక్ఫ్ మండలిలో అయితే ముగ్గురు ఎంపిలు, ఒక కేంద్ర మంత్రి ఉండాలని, ఇద్దరు మాజీ న్యాయ మూర్తులు, జాతీయస్థాయిలో ప్రతిష్టకలిగిన నలుగురు వ్యక్తులను, సీనియర్ ప్రభుత్వ అధికారులను నియమించాలని వారు కూడా ఇస్లామిక్ విశ్వాసం ఉన్నవారుగా ఉండకూడదని నిర్దేశించారు. అలాగే వక్ఫ్‌మండలి భూమి తమదేనని చెప్పకూడదని నిర్దేశిస్తోంది. ముస్లింలనుంచి విరాళాలను కూడా కట్టడిచేయాలని మరో సవరణ స్పష్టంచేస్తోంది. కాంగ్రెస్‌కు చెందిన కేసి వేణుగోపాల్‌మాట్లాడుతూ ఈ బిల్లు మతవిశ్వాసాలపై దాడిచేస్తున్నదని ఆరోపించారు. ఒవైసీ, డిఎంకె కణిమొజిలు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 15వ అధికరణం, 30వ అధికరణం నేరుగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఈ కమిటీ వాస్తవానికి నవంబరు 29కల్లా నివేదిక అందించాలని నిర్దేశించినా దడువును పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసే చివరిరోజువరకూ పొడిగించారు. ఈ పొడిగింపును అటు అధికార బిజెపి ఎంపిలు, ఇటు విపక్ష ఎంపిలు కూడా కోరారు.

## అమెరికాలో 500 మందికిపైగా
# అక్రమ వలస దారుల అరెస్టు



**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వచ్చీ రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని నిర్బంధించే బిల్లుకు ఇప్పటికే అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాగాజా ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికిపైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్టు చేశారు. వందల మందిని దేశం నుంచి పంపించేశారు. ఈ వివరాలను శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ వెల్లడించారు.

'ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాల వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు' అని కరోలిన్ వివరించారు.

జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 'గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం' అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మరోవైపు, ట్రంప్ ఆదేశాలతో దక్షిణ సరిహద్దు రక్షణకు 1,500 మంది తమ సిబ్బందిని పంపుతున్నామని పెంటగాన్ ఇటీవల వెల్లడించింది. ఇదిలా ఉండగా అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తున్న నేపథ్యంలో మెక్సికో తన సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. టెక్సాస్‌లోని ఎల్‌పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది.



# సంతల్లో అద్దెకు మహిళలు!
### మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో దురాచారం

**న్యూఢిల్లీ, జనవరి 24:** సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే అంశం. ఆధునికత పెరుగుతున్న రోజుల్లో నాగరిక సమాజంలో కూడా ఇలాంటి దురాచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే అది పాలకుల తప్పిదమే. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌లో కూడా అందులోనూ ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో కూడా ఇలాంటి దురాచారాలు చోటుచేసుకోవడం శోచనీయం. మధ్యప్రదేశ్, రాజస్థాన్ ,గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో మహిళలను అద్దెకిచ్చే సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్‌లోని శివపురిలో ధడీచాప్రత పేరుతో ప్రత్యేకించి ఒక సంతను కూడా నిర్వహిస్తున్నారు. ఇక్కడ మహిళలను అద్దెకు తీసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి కూడా పురుషులు వస్తుంటారు. 15వేల నుంచి మొదలైన అద్దె లక్షల వరకూ ఎగబాకుతున్నది. ఈ వ్యవస్థను సాంప్రదాయం అనాలా లేక దురాచారం అనాలో కూడా తెలియని విధంగా పురాతన మూర్ఖత్వ విధానాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఒప్పందాన్ని ఎప్పుడైనా సరే అద్దెకు వెళ్లిన మహిళ రద్దు చేసుకునేలా బాండ్‌పత్రాలు కూడా సిద్ధం చేస్తారు. ఈ సంతల్లో కన్యలకయితే మరింత ఎక్కువధర పలుకుతుంది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించే హక్కు ఆ మహిళలకు ఉంటుంది. అద్దెకు వెళ్లిన ఇంట్లో తనకు ఇబ్బందులు ఎదురయినా అసౌకర్యంగా ఉన్నా మరే ఇతర కారణం అయినా సరే ఆమె తన ఒప్పందాన్ని రదుచేసుకోవచ్చు. ఒప్పందంలో ఈ విషయం స్పష్టంగా పొందుపరుస్తారు. పెళ్లికి తగిన యువతి దొరకని వారు ఇంట్లోని వయో వృద్ధుల సంరక్షణకోసం కూడా మహిళలను ఇలా అద్దెకు తీసుకుంటారు. ఇలాంటి ఆచారమే రాజస్థాన్; గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని సామాజాకి వర్గాల్లో ఉంది.

రాజస్థాన్‌లో ఈ సాంప్రదా యాన్ని నటప్రత అని పిలుస్తారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ ఎవ్వరూ ఫిర్యాదులుచేయరు. చేసినా వారికి ఏదోరకంగా పరిహారం రూపంలో ముట్టజెప్ప డమో లేక బెదిరించో నయాన్నోభయాన్నో గ్రామపెద్దలు ఉపసంహరించుకునేలా ఆతడిని ఒప్పిస్తారు. మహిళల కాంట్రాక్టుకాలం పూర్తం ఐతే రెన్యువల్ చేసుకోవచ్చు. ఎక్కువ అద్దెను కూడా చెల్లించవచ్చు. ఒకవేళ ఉపసంహరించు కోవాలంటే మహిళ ప్రత్యేక అఫిడవిట్ ఇవ్వాలి. మరొకరు ఎక్కువ సొమ్ములిస్తామంటే ఆ మహిళా మొదటి కాంట్రాక్టును రద్దుకూడా చేసుకోవచ్చు. పోలీసులకు ఈ దురాచారం అంతా తెలిసినా కూడా న్యాయపరంగా చట్టపరంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన యువతులే ఈ దురాచారానికి బానిసలవుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు కూడా ఈ దురాచారంలో కూరుకుపోతున్నారు. జార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లనుంచి కూడా అక్రమ రవాణాతో వీరిని తెచ్చుకుంటున్నారు. గుజరాత్‌లో అయితే భరూచ్ జిల్లాలోని నేత్రంగ్ తాలూకాలో రెండేళ్లక్రితం ఇలాంటి సంఘటనే వెలుగులోకి వచ్చింది. మెహసానాలోని ఒక పటేల్‌కు నెలసరి ఎనిమిదివేల వంతున భార్యను అద్దెకు పంపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.

ఇదేక్రమంలో మెహ సానా, పటాన్, రాజ్‌కోట్, గాంధీనగర్ ఇతర జిల్లాల్లో కూడా ఈ అద్దె వ్యవహారంలోబ్రోకర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. నేత్రంగ్, వాలియా, దేదిపాద, సక్‌బారా, రాజపిపాలా, జఘాదియా ప్రాంతాల్లోని వాసావా తెగకు చెందిన గిరిజన కుటుంబాలు ఎక్కువ వస్తున్నారు. ఈ బ్రోకర్లను అక్కడ చేతియాలుగా పిలుస్తారు. వారంతా బసకాంత, మెహసానా, అహ్మదాబాద్ జిల్లాల నుంచి వచ్చి పటేళ్లకు వీరి యువతులను అద్దెకిచ్చే ఒప్పందాలు తయారుచేస్తారు. ఠాకూర్, పటేళ్ల కుటుంబాలు ఈ యువతులను అద్దెకు తీసుకెళుతుంటాయి. బ్రోకర్లు పటేళ్లనుంచి రూ.65నుంచి 70వేలు ఛార్జి చేస్తే వాసావా కుటుంబాలకు 15వేలనుంచి 20వేలు చెల్లిస్తారు. గిరిజన ప్రాంతాల్లో అయితే రూ.500 నుంచి రూ.60వేలవరకూ ఇస్తారు. ఈ వ్యాపారంలో బ్రోకర్లే నెలకు రూ.1.5 లక్షల నుంచి రూ.2లక్షలు సంపాదిస్తున్నారని అంచనా. ఎవ్వరూ ఫిర్యాదులుచేసేందుకు ముందు కురావడంలేదని అందువల్లనే తామేమీ చేయ లేక పోతున్నామని అంకలేశ్వర్‌కు సంబంధించిన పోలీసులు చెపుతున్నారు. ఉత్తరగుజరాత్, సౌరాష్ట్రల్లోని మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ దురాచారం కొనసాగుతున్నట్లు మానవహక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. రాజస్థాన్‌లోని పలుజిల్లాల్లో అమలులో ఉన్న ఈ నటప్రతపై జాతీయ మానవహక్కులసంఘం తీవ్రంగా పరిగణించింది. అరికట్టే చర్యలు చేపట్టాలని కేంద్ర మహిళాశిశు సంరక్షణ శాఖతోపాటు ఆనాలుగు రాష్ట్రాలను కోరింది.

రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌జిల్లాకు చెందిన ఒక వ్యక్తినుంచి ఫిర్యాదులు అందాయి. తన కుమార్తెను కిడ్నాప్ చేసారని ఫిర్యాదు చేయడంతో కేసు చేపట్టిన పోలీసులు అనేక విషయాలు వెలుగుచూసాయి. వీటిని తీవ్రంగా పరిగణించిన జాతీయ మానవ హక్కులసంఘం ఈ దురాచారం మహిళలను కించపరిచేదిగా ఉందని వెంటనే రద్దుచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది.

## ఉ.కొరియా అధ్యక్షుడు చాలా స్మార్ట్..
# ఆయనతో భేటీ అవుతా: ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 24:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌తో త్వరలో భేటీ అవుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. గతంలో కూడా వీరిద్దరూ సమావేశమైన విషయం విదితమే. ఇరు దేశాల చర్చలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ స్పందిస్తూ.. 'తప్పకుండా అతడికి నేనంటే ఇష్టం' అని వ్యాఖ్యానించారు. కిమ్ చాలా స్మార్ట్ అని కొనియాడారు. దక్షిణ కొరియా, అమెరికా నుంచి ముప్పు పొంచి ఉందని ఉత్తర కొరియా ఇటీవల ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సమకూర్చుకుంటున్నట్లు ప్యాంగ్‌యాంగ్ కొన్నాళ్ల క్రితం హెచ్చరించింది. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా మరికొన్నిసార్లు చూసీ చూడనట్లు పోయారు. 2019లో వియత్నాంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. కానీ, అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తరకొరియా వెనక్కి తగ్గకపోవడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం పెరిగింది. తాజాగా అగ్రరాజ్యం విషయంలో కిమ్ వైఖరి మరింత కఠినంగా మారింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించారు.

ఉభయ కొరియాల మధ్య కొన్నాళ్లుగా ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. గతేడాది వరుసగా ప్యాంగ్‌యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కవ్వింపు చర్యలతో సియోల్‌తో సంబంధాలు పూర్తిగా దిగజారాయి. కొన్నాళ్ల క్రితం నాటి యుఎస్ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటించారు. అదే సమయంలో తూర్పు సముద్రంలోకి కిమ్ సేన బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.

## అమెరికన్లు సైతం మూల్యం చెల్లించుకోవాల్సిందే
### ట్రంప్ టారిఫ్ బెదరింపులపై కెనడా ప్రధాని ట్రూడో



**ఒట్టావో, జనవరి 24:** తమ దేశ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తే అమెరికాలోని వినియోగదారులే అధిక మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. ఫిబ్రవరి 1 నుంచి కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రూడో మరోసారి దీనిపై స్పందించారు. 'జనవరి 20, ఫిబ్రవరి 1, ప్రేమికుల రోజు బహుమతిగా లేదా ఏప్రిల్ 1 ఇలా ట్రంప్ తన నిర్ణయంపై ఎప్పుడు ముందుకెళ్లినా తగినట్లు స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆయన నిర్ణయం అమలు చేస్తే అమెరికా వినియోగదారులే మూల్యాం చెల్లించాల్సి ఉంటుంది. ఈ చర్యలను మేము కోరుకోవడం లేదు ట్రంపే కావాలనుకుంటున్నారు. ఆర్థిక వృద్ధిని పెంచుతానంటూ ఆయన పేర్కొన్న నేపథ్యంలో మాతో వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. కానీ, ఆయన అందుకు విరుద్ధంగా వెళ్తున్నారు' అని ట్రూడో పేర్కొన్నారు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు కెనడా అత్యధికంగా ఎగుమతులు చేస్తోంది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వసువులు సరిహద్దులు దాటుతున్నాయి. అగ్రరాజ్యంలో ఒకరోజు వినియోగించే చమురులో దాదాపు నాలుగోవంతు కెనడా నుంచే వస్తోంది. ఇక అగ్రరాజ్యం నుంచి స్టీలు, గాజు ఉత్పత్తులతో పాటు ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్ కెనడా దిగుమతి చేసుకుంటోంది.

## ఖలేదా జియాకు పనిచేసాడనే నాకుమారుడిని ఈకేసులో ఇరికించారు
### సైఫ్ కేసులో నిందితుడి తండ్రి ఆరోపణలు



**కోల్‌కత్తా, జనవరి 24:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కత్తిదాడిచేసిన నిందితుడు షరిఫుల్ ఇస్లామ్ షెహజాద్ బంగ్లాదేశీయుడన్నది రుజువయిన సంగతి తెలిసిందే. ఈకేసులో మరో ట్విస్ట్‌కూడా నెలకొంది. బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ కార్యకర్త అని ఆతడి తండ్రి వమ్మద్ రుహెల్ అమిన్ శుక్రవారం వెల్లడించాడు. ఒక ఆంగ్ల టివి ఆతడితో ఫోన్‌లో సంభాషించగా ఆమిన్ మాట్లాడుతూ తన కుమారుడిని అక్రమంగా కేసులో ఇరికించారన్నారు. షెహజాద్ మేఘాలయ సరిహద్దుల మీదుగా డాకీ నది దాటి బంగాల్‌లో కొంతకాలం బసచేసాడని తేలింది. ఆతర్వాత ఉద్యోగంకోసం ముంబయికి మకాం మార్చాడు. ఆనాటి అవామి లీగ్ ప్రధాని షేక్ హసీనా వేధింపులనుంచి తట్టుకోలేకనే తనకుమారుడు షెహజాద్ భారత్‌కు పారిపోయాడని, బిఎన్‌పి తరపున మాజీ ప్రధాని ఖలిదాజియాకోసం పనిచేసారని అందుకే కక్షకట్టి వేధించారన్నాడు. ఇంక తనను బంగ్లాలో ఉండనివ్వరనే ఇండియాకు గత ఏడాది వెళ్లిపోయాడని, 16 ఏళ్ల పాటు బంగ్లాలో కొనసాగిన హసీనా ప్రభుత్వంలో తనపై అనేక అక్రమకేసులు బనాయించారని, మొబైల్‌చోరీ కేసు కూడా నమోదయిందని, రాజకీయ వాతావరణం పూర్తిగా చెడిపోవడంతో తనకుమారుడు దేశం వీడి వెళ్లిపోయాడన్నారు. నిందితుడి నుంచి బంగ్లాదేశీ పత్రాలుకూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. తనకుమారుడిని ఎంతో హింసించారని, ఎలాంటి నేరాలు లేకపోయినా ఇద్దరుమారులు కూడా బిఎన్‌పికి పనిచేసారన్నకక్షతోనే ఇలాచేసారని ఆరోపించారు. నాకుకూడా ఒక పదవి ఉందని తనపైనా ఎన్నో కేసులు పెట్టారని ఆరోపించాడు. థాణెలో పోలీసులు అరెస్టుచేసినట్లు చెపుతున్న వ్యక్తి తన కుమారుడు కాదని, సిసిటివిలో చూపిస్తున్న వ్యక్తి తన కుమారుడు కానేకాదన్నారు. ఆతని వయసు 30 ఏళ్లని ముందునుంచే తన కుమారుడికి పెద్దముఖం అని చెపుతూ సిసిటివిలో చూపించిన వ్యక్తి రెండువైపులా జుట్టు ఎంతో బారుగా పెంచుకున్నాడని అన్నారు. ఆతని జుట్టు కళ్లవరకూ వస్తుం దని అలాంటి జుట్టు తన కుమారుడికి లేదని అన్నారు. తన కుమారుడు జుట్టును ఎప్పుడూ పొడుగ్గా ఉంచుకోడని తనకుమారుడిని కావాలనే ఈ కసులో ఇరికించారని అన్నాడు. షెహజాది బంగ్లాదేశీ పౌరసత్వం కూడా ఇపుడు మహా రాష్ట్రలోని అధికార విపక్షాలమధ్య వాడివేడి వాగ్వాదాలను పెంచింది. మహారాష్ట్ర ఓడరేవుల మంత్రి నితిష్‌రాణె మాట్లాడుతూ ఖాన్‌పై దాడినిజం కాదని, ఇదొక చెత్త సంఘటన అని అన్నారు. ఇదిలా ఉంటే పోలీస్ కస్టడీని పొడిగించారు. ఈనెల 29వరకూ పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు మేజిస్ట్రేట్‌వెల్లడించారు. కీలక మైన ఆధారాలకోసం నిందితుడు విడిచిపెట్టిన దుస్తులకోసం కూడా ఆతడి కస్టడీ అవసరమిన భావిస్తున్నారు. షెహజాద్ తండ్రిలాగే ఆతడి న్యాయవాదికూడా అదే తరహాలో మాట్లాడుతూ తన క్లయింట్ అమాయకుడని వాదిస్తున్నారు. ఆతడిని ఈకేసులో బలిపశువును చేస్తున్నార న్నారు. అయితేపోలీసులు మాత్రం తానే ఈ పని చేసినట్లు షెహజాద్ అంగీకరించాడని చెపుతున్నారు. తన క్లయింట్‌తో బలవంతంగా నేరాంగీకారం చేయించారని న్యాయవాది ఆరోపించారు.

### అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన 23 మందికి
## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష!

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన 23 మందికి ఆయన క్షమాభిక్ష ప్రసాదించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని వైట్‌హౌస్ పేర్కొంది. 2020లో వాషింగ్టన్‌లోని ఓ ప్రసూతి ఆసుపత్రి వద్ద అబార్షన్లకు వ్యతిరేకంగా పలువురు చేపట్టిన నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. దీంతో అక్కడి సిబ్బందితో పాటు రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. వీటికి నాయకత్వం వహించిన లారెన్ హ్యాండీతో సహా 23 మందిపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాత దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లారెన్ హ్యాండీ ఇంట్లో అయిదు పిండాలను అధికారులు కనుగొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమెకు అయిదేళ్ల జైలు శిక్ష పడింది. తాజాగా వారందరికీ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించారు. నిరసనకారులపై విచారణ జరగకూడదు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే ఉత్తర్వులపై సంతకం చేయడం గౌరవప్రదమైంది అని ట్రంప్ పేర్కొన్నారు. మార్చ్ ఫర్ లైఫ్ అంటూ అబార్షన్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసనలకు ముందు ఈ క్షమాపణ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.




## అధికారంలోకి వస్తే పూర్వాంచల్‌కి ప్రత్యేక మంత్రిత్వశాఖ
### ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వాంచల్ ఓటర్లకు గాలం

**న్యూఢిల్లీ,జ నవరి 24:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పూర్వాంచల్ కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రత్యేక బడ్జెట్ కూడా ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని ప్రపంచ స్థాయి మౌలికవనరులు అన్నింటిని వ్యర్థాలుగా మార్చివేసిందని కాంగ్రెస్‌నేతలు ఆరోపించారు. ఆప్ ప్రభుత్వం ఒక్క ఆరోగ్యరంగంలోనే 382 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని పేర్కొన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ బీహార్‌యూనిట్ అధ్యక్షుడు కేంద్రమాజీ మంత్రి అఖిలేష్‌ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ అంతర్జాతీయ స్థాయి నగరంగా మారాల్సి ఉందని, పూర్వాచంలీలకు ఈ అభివృద్ధిలో కీలకపాత్ర ఉందని అన్నారు. అందుకోసమే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేకించి బడ్జెట్, ప్రత్యేకపూర్వాంచలి మంత్రిత్వశాఖను ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా వారికి ఆరోగ్యం, విద్యారంగాల్లో కూడా కీలకంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, జర్ఖాండ్ రాష్ట్రాలనుంచి వచ్చి ఢిల్లీలో నివసిస్తున్నవారిని పూర్వాంచలి ప్రజలని పిలుస్తారు. ఎన్నికల్లో వీరి ఓట్లు అత్యంత కీలకం కానున్నాయి. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు వీరి ఓట్లే నిర్ణయిస్తాయన్నారు. ఇపుడు కాంగ్రెస్, బిజెపి, ఆప్ పార్టీలు ప్రస్తుత ఎన్నికల్లో వారిని హామీలతో ఊరిస్తున్నాయి.

కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనాతే మాట్లాడుతూ పూర్వాంచలిలు దేశంలోని నలుమూలలకు వెళ్లారని, వారు వెళ్లిన చోటల్లా అభివృద్ధిచేసారని అన్నారు. అయితే వారి హక్కులపరంగా మాత్రం వారికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ వారికి న్యాయంచేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి ఐదున పోలింగ్, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింప జరుగుతుంది.

## టిడిఎస్ వల్ల ప్రాథమిక హక్కులకు భంగం
### హైకోర్టుకు అప్పీలు చేయాలన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 24:** ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోట అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు.

టిడిఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టిడిఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.



## వ్యాపారంలో అక్రమాలకు పాల్పడ్డ భారతీయవ్యాపారికి అమెరికాలో జైలుశిక్ష

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికాలో అక్రమంగా బంగారం వ్యాపారం చేస్తూ ఓ భారతీయుడు అడ్డంగా బుక్కయ్యాడు. ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ దోషిషాకు 30 నెలల జైలుశిక్ష విధిస్తూ యూఎస్ కోర్టు తీర్పునిచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ న్యూయార్క్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో రూ.200 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడ్డాడు. కస్టమ్స్ డ్యూటీని ఎగవేస్తూ 13.5 మిలియన్ డాలర్ల విలువైన నగలను దిగుమతి చేసుకున్నాడు. ఆ దేశం విధించే 5.5 శాతం సుంకాన్ని తప్పించుకునేందుకు లేబుళ్ల మార్చినట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. అలాగే వ్యాపారంలో భాగంగా 10.3 మిలియన్‌డాలర్ల అక్రమ లావాదేవీలు నిర్వహించాడని అతడిపై అభియోగాలు నమోదయ్యాయి. కోర్టు పత్రాల ప్రకారం 2019 నుంచి 2022 మధ్యకాలంలో తుర్కియే, భారత్ నుంచి అమెరికాకు సుంకాలు చెల్లించకుండా స్వర్ణాన్ని దిగుమతి చేసుకున్నాడు. షాకుట్రలో దక్షిణకొరియాకు చెందని భాగస్వాములు కూడా పాలు పంచుకున్నారు. ఈ అభియోగాలు నిరూపితం కావడంతో కోర్టు అతడికి 30 నెలల జైలుశిక్ష విధించింది.

# బెజవాడలో నలుగురు మైనర్ బాలికల మిస్సింగ్

## - గంటల వ్యవధిలో కేసులను ఛేదించిన సింగ్‌నగర్ పోలీసులు

**విజయవాడ క్రైం,జనవరి 24,ప్రభాతవార్త** సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని న్యూ ఆర్‌ఆర్‌పేట ప్రాంతానికి చెందిన నలుగురు బాలికలు మిస్సింగ్ అవ్వడం నగరంలో సంచలనానికి కారణమైంది. వివరాల ప్రకారం న్యూ ఆర్‌ఆర్‌పేటకు చెందిన ఫిర్యాది ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. అతని కుమార్తె అయిన మైనరు బాలిక (16) న్యూ ఆర్‌ఆర్ పేట లోని ఒక స్కూలులో చదువుతోంది. ప్రతి రోజు లాగానే బుధవారం స్కూలు వెళ్ళింది. సాయంత్రం అయిన రాకపోవడంతో స్కూలు వద్దకు వెళ్ళి అడుగగా మరో ఇద్దరు మైనరు బాలికలతో కలిసి వెళ్ళినట్లు తెలిసింది. దాంతో వారి కుటుంబ సభ్యులను విచారించగా అందరూ కలిసి పివిపికి వెళ్ళారని తెలుసుకొని రాత్రి పది దాటిని ముగ్గురూ మైనరు బాలికలు ఇంటికి రాకపోవడంతో రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సదరు మైనరు బాలికలు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంటనే సిఐ తన సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. పై అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో వెంటనే స్పందించిన సిపి రాజశేఖరబాబు ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఆయనిచ్చిన సూచనలతో డిసిపి జి.రామకృష్ణ సూచనలతో నార్త్ ఏసిపి స్రవంతిరాయ్ గారి పర్యవేక్షణలో అజిత్‌సింగ్‌నగర్ సిఐ బిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ఎస్,శ్రీనివాసరావు,జి. మహాలక్ష్ముడు వారి సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సుమారు 1.15 సమయంలో న్యూ ఆర్‌ఆర్ పేట ప్రాంతానికి చెందిన మరో 9 సంవత్సరాల వయస్సు గల బాలిక కూడ మిస్సయినట్లు ఫిర్యాదు అందింది. దానిపై కూడ కేసు నమోదు చేసిన సిఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో భాగంగా సంఘటన జరిగిన ప్రదేశాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చేసుకొని అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసుకొని అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో రాబడిన పక్కా సమాచారం మేరకు తెనాలి వెళ్ళి అక్కడ ముగ్గురు మైనరు బాలికలను పట్టుకొని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సదరు మైనరు బాలికలు వెళ్ళడానికి గల కారణలపై విచారణ జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదే విధంగా న్యూ ఆర్‌ఆర్ పేటకు చెందిన 9 సంవత్సరాల బాలిక ఒక స్కూలులో మూడవ తరగతి చదువుతోంది. బాలిక సరిగా స్కూలుకు వెళ్ళడం లేదని తండ్రి మందలించడంతో మనస్థాపం చెంది ఇంటి నుండి వెళ్ళిపోయినట్లు విచారణలో తేలింది. సదరు బాలికను న్యూ ఆర్‌ఆర్ పేట లోని ఆపార్ట్‌మెంట్‌లలో గుర్తించి సదరు మైనరు బాలికను సురక్షితంగా వారి తల్లిదండ్రులకు సిఐ అప్పగించారు. కేవలం ఫిర్యాదు అందిన కొద్ది గంటల వ్యవధిలో రెండు మిస్సింగ్ కేసులలోని నలుగురు మైనరు బలికను పట్టుకొని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాల్లోని ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని దర్యాప్తు చేయడం వలన ఈ కేసును కేవలం ఫిర్యాదులు అందిన కొద్ది గంటల వ్యవధిలో ఛేధించామని సిఐ తెలిపారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తదితరులు

# లింగ వివక్ష రహిత సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

## - జాతీయ బాలికా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన అవసరముందని, మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఛైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్).. మహిళా, శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. బాలికలు బంగారంవారి బాల్యం కాపాడటం మనందరి బాధ్యత శీర్షికతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాలికను రక్షిద్దాం.. బాలికను చదివిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కలిసికట్టుగా లింగ వివక్ష రహిత సమ సమాజ స్థాపనకు కృషిచేయాల్సిన అవసరముందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా వారు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశముంటుందన్నారు. వారి సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలని, సమాన అవకాశాలు పొందడం వారి హక్కు అని స్పష్టం చేశారు. ఏదో ఒక రోజుకే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో ప్రతి అడుగులోనూ వారికి చేయూతనందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెబుతూ జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు డా. జె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశవంతమైన జీవితానికి బాలికా సాధికారత ఇతివృత్తంతో ఈ ఏడాది జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. బాలల హక్కుల రక్షణ, పరిరక్షణకు కమిషన్ కృషిచేస్తోందన్నారు. బాలికలు సాధించిన విజయాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు తోడ్పాటు తదితరాలపై ఎప్పటికప్పుడు చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందడుగు వేయాల్సిన అవసరముందన్నారు. బాల్య వివాహాలు, వేధింపులు వంటివాటికి అడ్డుకట్ట వేయడంలో ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ నోడల్ అధికారి సాయిగీత, సీఆర్ఏఎఫ్ డైరెక్టర్ డా. పి.ఫ్రాన్సిస్ తంబి, శిశు సంక్షేమ కమిటీ సభ్యులు భార్గవ్ కుమార్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇందుమతి, విద్యాశాఖ ప్రతినిధి జీవీ రమణ, సీడీపీవో మంగమ్మ, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, సీఆర్ఏఎఫ్ సిబ్బంది, పోలీస్, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 49,218 మందికి రూ. 326 కోట్ల సబ్సిడీతో రుణాలు

## - రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థికసంస్థ ఛైర్మన్ మోలానా షేక్ ముస్తాక్



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** మైనార్టీలకు రూ. 326 కోట్ల సబ్సిడీ రుణాలను నాలుగు స్లాబ్స్ లలో 49,218 మంది లబ్దిదారులకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ ఛైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారురాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు.స్థానిక మహాత్మాగాంధీ రహదారిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ. మొదటి స్లాబ్ గా 1 లక్ష వరకు, రెండో స్లాబ్ లో 1 నుంచి 3 లక్షలు, మూడో స్లాబ్ లో 3 నుంచి 5 లక్షల, నాలుగో స్లాబ్ క్రింద 8 లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు. ఈ రుణాలను లబ్ధిదారులు చెల్లించాల్సిన 10 శాతం షేర్ కూడా వారు చెల్లించ కుండా అందిస్తున్నా మన్నా రు. గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎటువంటి పథకాలు అందించలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం, మైనార్టీలకు సబ్సిడీ పథకాలు అందిస్తున్నా మన్నారు. గతంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయా యన్నారు. అదేవిధంగా జిల్లాల్లో కూడా ఏవిధమైన యాక్టివిటీస్ నిర్వహించ లేదన్నారు. యువగళంలో మంత్రి నారా లోకేష్ ముస్లిం, మైనార్టీల సమస్యలు నోట్ చేసుకున్నారన్నారు. దానిఫలితంగానే నేడు వేల మందికి సబ్సిడీ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. మొదటి నుంచి ముస్లిం, మైనార్టీలకు అండగా ఉంటున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీల కళా శాలలు, ఐటీఐ కళాశాలలు మూతవే శారన్నారు. అదేవిధంగా కడపలో 25 కోట్లతో హాజ్ హౌజ్ నిర్మిస్తే దానిని కూడా వృధా చేశారన్నారు. కర్నూలులో అబ్దుల్ హక్ యూనివర్శిటీ పనులు 40 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే దానిని కూడా కుంటుపడేలా చేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింలలో పేదరికం ఎక్కువగా ఉందని దాన్ని తొలగించేందుకు అవిరళ కృషి చేస్తున్నారన్నారు. అందుకే పూర్ టూ రిచ్ కాన్సెప్ట్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు ముస్లిమ్స్ కు అందించి వారిని ధనవంతులుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి కేరాఫ్ గా రాష్ట్రాన్ని మార్చుతామన్నారు. పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ వీసీ మరియు ఎండీ కే. యాకూబ్ భాషా, జనరల్ మేనేజర్ షణ్ముఖరావు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన వెంకటాపురం

## - పరిటాల ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళులు

## - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి, ఇతర ముఖ్య నాయకులు



సభలో మాట్లాడుతున్న పరిటాల సునీత, చిత్రంలో మంత్రి సబిత, ఇతర టిడిపి నేతలు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో** మాజీ మంత్రి, టిడిపి నాయకుడు పరిటాల రవి 20వ వర్ధంతి వేలాది మంది అభిమానుల మధ్య శుక్రవారం జరిగింది. రవి స్వగ్రామం వెంకటాపురం జనసంద్రంగా మారింది. వివిధ జిల్లాలతోపాటు పక్కనున్న కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలి ర ఆవడంతో ముందుగా వెంకటాపురం ప్రాంతం వేలాది మంది జనంతో కిటకిటలాడింది. మొదట పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రవి కుమారుడు పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద పూజలు చేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. రవిని కీర్తిస్తూ జానపద సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించారు. రవి వర్ధంతి సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయ చౌదరి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, సీపిఐ నాయకులు, కర్ణాటక ప్రాంతం నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రాంతం నుంచి అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భారీ స్థాయిలో వచ్చిన అభిమానులతో వెంకటాపురం జనసంద్రంగా మారింది. వాహనాలు పెద్ద ఎత్తున తరలిరావడం, మంత్రులు, ఎమ్మెల్యేల రాక నేపథ్యంలో పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. రవిఘాట్ వద్ద నివాళులు అర్పించిన సమయంలో ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగానికి గురయ్యారు. అక్కడే కాసేపు కూర్చుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి మాసం వచ్చిందంటే మా గుండుల్లో ఏదో తెలియని వెలితి కనిపిస్తుందన్నారు. వేలాది మంది తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తుంటే, ప్రజల గుండెల్లో ఎంత బలం ఉన్నారో మాకు అర్థం అవుతోందన్నారు. ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవిని ఎవరు మరువరన్నారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లైనా ఇప్పటి వరకు ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆయన భార్యగా ఉండటం నాకు దక్కిన ఒక గొప్పవరం అన్నారు. ఆయన మరణం తర్వాత నేను ఎదుర్కొన్న కష్టాలు,

పగవాడికి కూడా రాకూడదన్నారు. ఆయనకు ఒక ఫ్యాక్షనిస్టుగా ముద్రవేసే ప్రయత్నం చేశారని, కానీ ఆయన ఫ్యాన్ నుంచి ఎన్నో గ్రామాలకు విముక్తి కలిగించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. రవి 20వ వర్ధంతి సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిభిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

# విద్యుత్ దీపకాంతులతో వెలుగొందుతున్నఅసెంబ్లీ



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి::** ఈనెల 26వతేది ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ మరియు సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించడంతో ఆభవనాలన్నీ విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి.ముఖ్యంగా సచివాలయం ప్రధాన ప్రవేశ మార్గానికి సమీపంలో గల సచివాయ ఐదవ భవనాన్ని మువ్వన్నెల జాతీయ జెండా నమూనా రంగులతో కూడిన విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆభవనం అత్యంత ఆకర్షణీయంగా జాతీయత ఉట్టిపడేలా చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. రాష్ట్ర అసెంబ్లీ భవనంతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం ఉన్న సచివాలయం మొదటి భవనంతో పాటు మిగతా నాలుగు భవనాలన్నిటినీ వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఈభవనాలన్నీమిరిమిట్లు గొలిపే రీతిలో వెలుగులు విరజిమ్ముతున్నాయి. అంతే గాక గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇంకా రెండు రోజుల సమయం ఉండగానే రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ ప్రాంగణాల్లో గణతంత్ర శోభ నెలకొంది.

# రాష్ట్రంలో సాగులోకి వచ్చిన గాక్ పండ్లు, మార్కెట్‌లో అందుబాటులోకి..



**విజయవాడ. జనవరి24,ప్రభాత వార్తప్రతినిధి:** పలు పోషక విలువలున్న గాక్ పండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోకి సాగులోకి వచ్చాయి,మార్కెట్లో అందు బాటులోకి ఉన్నాయి.కేరళ రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించి.విరివిగా అందుబాటులో ఉండే ఈ పండ్లు ఏపీ మార్కెట్లోకి వస్తున్నాయి. ఈ గాక్ పండ్లు కంటికి ఇంపుగా ఉంటూ చూపరుల్ని ఆకట్టుకుంటున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో మార్కెట్లోకి వస్తే డ్రాగన్ ఫ్రూట్స్ తరహాలో ఆదరణ పొందే అవకాశముందని వీటిని సాగులోకి తెచ్చిన రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేరళలో పండ్లను అతిధి ఫలాలు,దేవుని వరాలుగా వర్ణిస్తుంటారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన ఓ రైతు ప్రత్యేక ఆసక్తితో గాక్ పండ్లను సాగుచేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. కొత్తగా ఈ పండ్లు సాగులోకి రావడంపై చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆసక్తి ఏర్పడింది.ఎర్రగా, పసుపుగా ఉండే ఈ గాక్ పండ్లు ఎక్కువగా థాయ్ లాండ్, వియత్నాం, చైనా, శ్రీలంక, ఆస్ట్రేలియా, క్వీన్స్ లాండ్ లో సాగులో ఉన్నాయి. మనదేశంలో కేరళలో రెండేళ్ల నుంచి పండిస్తున్నారు. రాష్ట్రంలో పోలవరంలో ఓ రైతు ఈ పండ్లను సాగు చేస్తుండగా యూట్యూబ్‌లో వాటిని చూసి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన రైతు బొద్దులూరి శ్రీనివాసరావు కుమారుడు శేషుబాబు మొక్కలు కొనుగోలు చేశారు. తొలుత విత్తనాలు వేసినప్పటికీ అవి మొలకెత్తలేదు. తర్వాత 200కు పైగా అంటుమొక్కలు తెచ్చి నాటగా వాటిలో కొన్ని మొలకెత్తి కాపు దశకు వచ్చాయి. 20 సెంట్లలో గాక్ పండ్లను సాగు చేస్తున్నారు. ప్రతి 4 ఆడ మొక్కలకు ఒక మగ మొక్కను 6 అడుగుల దూరంలో నాటారు. ప్రస్తుతం వీటికి కాయలు కాస్తున్నాయి. పిందె దశ నుంచి పండు వరకు ఇది 4 రంగుల్లోకి మారుతుంది. ఈ గాక్ పండుని హెవెన్ ఫ్రూట్ అని కూడా అంటారు. రైతు శ్రీనివాసరావు 8 మాసాల కిందట మొక్కలు నాటగా ప్రస్తుతం పండ్లు విక్రయానికి వచ్చాయి. సాగుకు 30 వేల వరకు ఖర్చు చేశారు. వీటి ధర కిలో రూ.500 నుంచి రూ.1000 వరకు పలకవచ్చని రైతు శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం స్థానికంగానే వీటిని మార్కెటింగ్ చేస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన కొందరు వైద్యులు ఈ పండ్లను తీసుకెళ్లినట్లు రైతు చెబుతున్నారు. వివిధ పోషకాలు, విటమిన్లు : ఈ పండ్ల సాగు కొత్త తరహాలో ఉండటంతో కుటుంబ సభ్యులూ సాగు ప్రక్రియలో పాల్గొంటున్నారు. పువ్వుల్ని సంపర్కం చేయడం ద్వారా అధిక దిగబడులు వస్తాయని చెబుతున్నారు. గాక్ పండ్లు అరకిలో నుంచి కిలో వరకు బరువు పెరుగుతున్నాయి. వీటిలో పోషకాలతోపాటు తి, ది విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయని వివరించారు. వీటిని జ్యూస్ చేసుకునీ తాగవచ్చని చెబుతున్నారు.

# దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి కేంద్రీకరిద్దాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ చర్చలతో త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి శుక్రవారం రాత్రి అందుబాటులో ఉన్న అధికారులతో సమావేశమయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టినట్లు వారికి వివరించారు.గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబుకు మంత్రులు,అధికారులు,టీడీపీ ,జనసేన, బీజెపి నేతలు స్వాగతం పలికారు.అనంతరం సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.



అధికారులతో సీఎం చంద్రబాబు సమావేశం

# ఇంటర్ విద్యాశాఖలో దుమారం.. జివో నెం.283

## - సీనియర్ ప్రిన్సిపాల్స్‌కు అన్యాయం

**తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో జీవోనెం.283 అత్యంత వివాదాస్పదంగా మారుతోంది.ఈ జీవోలో స్పష్టత కొరవడటం వలన గత 17 సంవత్సరాలుగా ఆ శాఖలో పనిచేస్తున్న సీనియర్ ప్రిన్సిపాల్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ వివాదస్పదమైన జీవోని ఎవరికి వారు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఇంటర్ విద్యా శాఖలో సర్వీసు తక్కువగా ఉన్న ప్రిన్సిపాల్స్ పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ జీవోని అడ్డం పెట్టుకుని కోర్టులను కూడా తప్పుదోవ పట్టించి అడ్డగోలుగా డీవీఈవో ప్రమోషన్స్ కొట్టేయాలని తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ కొట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అస్పష్టమైన జీవో వల్ల సీనియర్స్ ప్రిన్సిపాల్స్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందని సీనియర్ ప్రిన్సిపాల్స్ నుంచి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతనీ ఈ జీవో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఇంటర్ విద్యా శాఖలో ఒకప్పుడు డీవై డీవీఈవోలు పనిచేసే వారు వారికి కూడా డీవీఈవోలుగా పదోన్నతి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ జీవో 283నీ 2008లో అప్పటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రావడం జరిగింది. అయితే ఇప్పుడు ఎక్కడా అటు తెలంగాణాలో గానీ ఇటు ఆంధ్రాలో గానీ డీవై డీవీఈవో కేడర్‌లో ఎవరూ పనిచేయడం లేదు. కాబట్టి ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో ఈ జీవో పెద్ద దుమారాన్ని రేపుతోంది. అసలు ఏపీలో ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో ఈ జీవో అమలు చేయవలసిన అవసరం లేదు. అయితే ఈ జీవోలో ఉన్న లొసుగులను అవకాశంగా తీసుకుని ఇంటర్ విద్యాశాఖలో ప్రస్తుతం తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ కోర్టుకి వెళ్ళి జీవోని అమలు చేయాలని ఇంటర్ విద్యా కమీషనర్లపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే గత 16 సంవత్సరాల నుంచి గత కమీషనర్లు ఎవరూ ఈ వివాదాస్పదమైన జీవోని అటు తెలంగాణాలో గానీ ఆంధ్రాలోగానీ అమలు చేయలేదు. కానీ ప్రస్తుత కమీషనర్ కృతిక శుక్ల కోర్టు ఆదేశాల మేరకు అమలు చేసి తీరాలని తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ పట్టుబడుతుండడంతో 18 సంవత్సరాల సర్వీసు ఉన్న సీనియర్ ప్రిన్సిపాల్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ జీవో సారాంశం ఏమిటంటే మూడు సంవత్సరాల సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్‌కు, మూడు సంవత్సరాలు సర్వీసు ఉన్న డీవై డీవీఈవోలకు కలిపి కామన్ సీనియారిటీ చేసేటప్పుడు వారి ఇనిషియల్ గెజిటెడ్ కేడర్ సర్వీస్‌నీ కౌంట్‌లో తీసుకోవాలని, ఎవరి యూనిట్ సీనియారిటీ దెబ్బతినకుండా చూడాలని సారంశం. ఇక్కడే అధికారులు తప్పుగా జీవోని అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు.

# హెచ్ఐవి నియంత్రణలో మరో ముందడుగు - ఆరునెలలపాటు ఆర్టి చికిత్స అందుకున్న వారికి నెలకు రు.4 వేల పెన్షన్

## వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రజలను పట్టి పీడిస్తున్న హెచ్ఐవి నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సొసైటీ మరో ముందడుగు వేసింది. హెచ్ఐవి వైరస్ ద్వారా వ్యాపించే ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ, వైద్య పరీక్షా సౌకర్యాలను మారుమూల ప్రాంత ప్రజల ముంగిటికి తీసుకెళ్లేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ సహకారంతో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్, టెస్టింగ్ సంచార వాహనాల్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ న్యాకో(విఠిదివీ) సహకారంతో కొనుగోలుచేసిన 10 కొత్త సంచార ఐసిటిసి వాహనాలను శుక్రవారం విజయవాడ సిద్దార్థ వైద్య కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ స్థాయిల్లోని వైద్యకేంద్రాలలో అందుబాటులో వున్న16 ఐసిటిసిల ద్వారా హెచ్ఐవి వ్యాప్తి నిరోధానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివశించే వారికి కూడా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం మొబైల్ ఐసిటిసిలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. పూర్తి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకొచ్చిన ఈ వాహనాల్లో వ్యాధి నిర్ధారణ కోసం మూడు వేర్వేరు కిట్లతో హెచ్ఐవి పరీక్షలను నిర్వహిస్తారన్నారు. సాధారణ వైద్యసేవలు అందుకునేందుకు వీలులేని మారుమూల ప్రాంతాల ప్రజలతో పాటు, హెచ్ఐవి వైరస్ సోకి ప్రమాద స్థితిలో వున్న వారికి, జైళ్లలోని ఖైదీలు, ఇతర వర్గాల వారికి ఈ మొబైల్ ఐసిటిసిల ద్వారా ఎయిడ్స్ గురించి కౌన్సెలింగ్ తో పాటు పరీక్షలు చేస్తారన్నారు. ఈ మొబైల్ కేంద్రాలలో డిఫరెన్షియల్ హెచ్ఐవి స్క్రీనింగ్/పరీక్ష, కౌన్సెలింగ్, ఇండెక్స్ పరీక్ష, సామాజిక, లైంగిక నెట్‌వర్క్ మ్యాపింగ్, పరీక్ష, స్క్రీనింగ్ సైట్‌లలో గుర్తించబడిన పెండింగ్ హెచ్ఐవి రియాక్టివ్ కేసుల హెచ్ఐవి నిర్ధారణతో పాటు హెచ్ఐవి, ఎస్టిఐ చికిత్స సేవలు, ఎఆర్టి ప్రకారం ఎఆర్టి మాత్రల పంపిణీ వంటి సేవలందిస్తారన్నారు. ఈ మొబైల్ ఐసిటిసిలలో కౌన్సెలర్, ల్యాబ్ టెక్నీషియన్, డ్రైవర్, అటెండెంట్లు సేవలందిస్తారన్నారు. వీటి నిర్వహణకయ్యే వార్షిక వ్యయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. న్యాకో గ్లోబల్ ఫండ్ ఫర్ ఎయిడ్స్, టిబి మరియు మలేరియా (బినీతిగిలీ) కింద ఎపిశాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (తిశిలీళీదిది) ద్వారా ఒక్కో వాహనం రూ.30.6 లక్షలు వంతున మొత్తం 10 వాహనాలను కొనుగోలు చేసిందన్నారు.




ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్,టెస్టింగ్ సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# తెలంగాణకు అవసరమైన ఇళ్లను మంజూరు చేయండి

## జనాభాకు అనుగుణంగా రాష్ట్రానికి ప్రాధాన్యత అవసరం

## కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి



శుక్రవారం కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన పది సంవత్సరాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఒకరోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి పొంగులేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్ వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలో కూడా మంత్రి పొంగులేటి హౌసింగ్ శాఖకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్దుబాటు చేసిందని తెలిపారు. ఈ పరిస్థితులలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.

ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారని వెల్లడించారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామ సభలు నిర్వహించాం.

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాలలోని 6867 గ్రామాలను ఇటీవల యూడిఏ కిందికి తీసుకు రావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలి అని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేజ్-1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇండ్లు మంజూరు కాగా తెలంగాణకు 1.58 లక్షల ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారత దేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇండ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలి అని మంత్రి పొంగు లేటి కోరారు.

## చర్చనీయాంశంగా మారిన సిఎం, మేయర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** ఆసక్తికరంగా వార్తలు వస్తున్న నేపథ్యంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది. సింగపూర్,దావోస్ పర్యటనలు విజయవంతంగా ముగించుకుని భారీ పెట్టుబడులతో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న కొద్దిసేపటికే మేయర్ తన తండ్రి కే.కేశవరావు(ప్రభుత్వ సలహాదారు)ని వెంట తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.1,78,950 కోట్లు పెట్టుబడులు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేసిన మేయర్... సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భరత్‌కుమార్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు తదితరులు కూడా సిఎంను కలిసి అభినందించారు. కాగా, ఇటీవలే జీహెచ్‌ఎంసీ మేయర్,డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం అని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఎం విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే మేయర్ వెళ్లి కలవడం రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా పదవి గండం భయంతోనే మేయర్ సిఎంను కలిసినట్లు తెలుస్తోంది.

## మిగిలిన స్పౌజ్ బదలీలు తక్షణమే చేపట్టాలి

### విద్యా శాఖ కార్యదర్శికి పిఆర్‌టియు-టిజి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలి పీఆర్‌టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా శుక్రవారం సచివాలయంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న యోగితారాణాను కలిసి ఇటీవల చేపట్టిన స్పౌజ్ బదిలీలకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఏ కారణం లేకుండా మిగతా స్పౌజ్‌ల బదిలీలు ఆపడం భావ్యం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలలో ఖాళీలు ఉన్నప్పటికీ వారి బదిలీలు పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. కాబట్టి తప్పకుండా ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో ఆ ఖాళీలలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. స్పందించిన విద్యా శాఖ కార్యదర్శి .. సాధారణంగా కాకుండా బాధితులుగా ఉన్న వారి పేర్లతో తన దృష్టికి తీసు కొస్తే తప్పకుండా న్యాయం చేసి.. వారికి కూడా బదిలీ చేయడానికి ప్రయత్ని స్తామని హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

## ఛత్తీస్‌గఢ్‌లో తక్షణమే కగార్‌ను నిలిపివేయాలి

### ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరపాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 24, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, యేడాదిగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పలు పౌర హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి. దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడానికి ఎంఒయులను కుదుర్చుకొని కొనసాగిస్తున్న హత్యా కాండలను వెంటనే నిలిపివేయాలని, ఎంఒయులను రద్దు చేయాలని నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, పియుసిఎల్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిషన్‌రావు, జయవింధ్యాల మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీ ఉద్యమకారులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి ఎన్‌కౌంటర్లుగా ప్రకటిస్తున్నారని, అందువల్లనే 300లకుపైగా ఎన్‌కౌంటర్ హత్యలన్నింటిని ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలని చెప్పారు.

## బిఆర్‌ఎస్ కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నాం

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణకు వస్తున్న పెట్టుబడుల కారణంగా బిఆర్‌ఎస్ నాయకులు కడుపులు మండుతుండటంతో కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నామని ఎమ్మెల్సీ బలమురి వెంకట్‌తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ లాగా రైజింగ్ తెలంగాణ బృందం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చారని కితాబు ఇచ్చారు.మేము అభివృద్ధి చేస్తుంటే బి ఆర్ ఎస్ వాళ్ళు తట్టుకోలేక పోతున్నారు అని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ వాళ్ళ కడుపు మంట తగ్గడం కోసం వారికి ఇనో ప్యాకెట్ లు పంపిస్తున్నాము అని చెప్పారు.. బి ఆర్ ఎస్ వాళ్ళు జీర్ణించుకునే తత్వం పెరగడం కోసం ఒక క్యాంపెయిన్ స్టార్ట్ చేస్తున్నాము తెలిపారు. కెసీఆర్, కేటీఆర్ కడుపు మంట తగ్గడం కోసం ఇనో ప్యాకెట్ లను వాళ్లకు కొరియర్ చేస్తున్న చెప్పారు.కాంగ్రెస్ కార్య కర్తలారా మీ వద్ద ఉన్న బిఆర్‌ఎస్ నాయకులకు ఇనో ప్యాకెట్‌లు పంపండి అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి తట్టుకోలేకపోతున్న వారికి 'ఇనో'తో జీర్ణించుకుంటారు.అభివృద్ధి అడ్డుకోవాలని చూస్తే గుడ్డలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.

## నేటి నుంచి సంగారెడ్డిలో సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలు

### సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ

### 26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ

### మహాసభల్లో నూతన కార్యదర్శిని ఎన్నుకోనున్న నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ మహాసభలు నేటి(శనివారం) నుంచి సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. మొదటి రోజు సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది.

26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ కొనసాగనుంది. ఈ మహాసభల్లో సీపీఎం నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలు సంగారెడ్డి పట్టణంలో నేటి నుంచి 28 వరకు జరగనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు 25న మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన, 3 గంటలకు బహిరంగ సభ జరగనున్నాయి. ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారు. సీపీఎం జాతీయ మహాసభలు ఏప్రిల్‌లో జరగనున్న నేపథ్యంలో ఆలోపుగా జిల్లా, రాష్ట్ర మహాసభలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహాసభలు పూర్తయ్యాయి. నేటి నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మూడు రోజుల (26, 27, 28) పాటు పార్టీ ప్రతినిధులతో సభలు కొనసాగనున్నాయి. చివరి రోజైన 28న పార్టీ నూతన రాష్ట్ర కమిటీ, కార్యదర్శివర్గం, రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు. పార్టీ మహాసభకు హాజరైన ప్రతినిధులు రాష్ట్ర కమిటీ సభ్యులను ఎంపిక చేస్తే.. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులను ఎన్నుకుంటారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్ బోగస్: మన్నె క్రిశాంక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్‌ను బోగస్ టూర్‌గా మార్చారని బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గతంలో మాదిరిగానే సీఎం రేవంత్ దావోస్ పర్యటన అబద్ధాలతో గడిచిందని పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. దావోస్ పెట్టుబడులపై రేవంత్‌రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు ఓ మాట, అధికారంలో ఉన్నపుడు ఓ మాట మాట్లా డుతున్నారని మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతంలో ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉప యోగం లేదన్నారు. ఇప్పుడు మాత్రం పెట్టుబడులపై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్‌లో గత సంవత్సరంలో వచ్చిన పెట్టుబడులు రూ. 40 వేల కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది.అందులో ఇప్పటివరకు వచ్చి నవి ఏమీలేవు. అదానీ, జేఎస్‌డబ్ల్యూ, ఉబర్, గోడి ఇండియా లాంటి సంస్థలు పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు ఏవీవాస్తవ రూపం దాల్చలేదు. భట్టివిక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు అని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు.



ప్రజావాణికి భారీగా తరలి వచ్చిన దరఖాస్తుదారులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 8,603

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 24, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తుదారులు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 8,603 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువ శాతం 8,100 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 252 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 51 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 5 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 85 దరఖాస్తులు అందినట్లు అధికా రులు తెలియజేసారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 8,100 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# వికారాబాద్‌కు ఇక మహర్దశ

### రూ.వెయ్యి కోట్లతో అనంతగిరి అభివృద్ధి

### హైదరాబాద్-మన్నెగూడతో పాటు.. వికారాబాద్, తాండూరు, జహీరాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు

### నియోజకవర్గంలో 7 ఆర్ఒ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి

### మీడియా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ అభివృద్ధిలో దూసుకు పోనుందని, వికారాబాద్ నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్సులో పాల్గొన్నానని, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించిన అంశాలను, అక్కడి అనుభూతులను, నియో జకవర్గ ప్రజలతో పంచుకునేందుకే ఈ సమావేశం నిర్వ హించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ ఎవరూ ఊహించని అభివృద్ధి జరుగనుందని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనతో లక్షల కోట్ల పెట్టుబడులు విదేశీ కం పెనీలు పెట్టేందుకు ముందుకు రావడం సంతో షకరమన్నారు. తెలంగాణ ఊటీగా పేరొందిన వికా రాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిని అభివృద్ధి చేసేందుకు రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టేందుకు కంపెనీలు వచ్చాయన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, మన్నె గూడ నుంచి వికారాబాద్ మీదుగా, తాండూరు, జహీరాబాద్ వరకు రూ.4,200 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు తయారు చేసి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వివరించినట్లు తెలిపారు. వికారాబాద్ పట్టణంతో పాటు, నియోజకవర్గంలో 7 ఆర్ఒ బ్రిడ్జి నిర్మాణాలకు కేంద్రం అనుమతితో చేపట్టనున్నట్లు తెలిపారు. స్పీకర్ స్థాయిలో ఉన్నందున రాజకీయంగా ఎక్కువగా మాట్లాడ రాదని, గత ఎన్నికల్లో ఓడిన మెతుకు ఆనంద్, స్థాయిని మరిచి సిఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు చురకలు అంటించారు.

## సాటిలేని మేటికవితలు శివారెడ్డి మనసు పూచిన పూలు

### ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 24, ప్రభాతవార్త :** అద్భుతం .. సాటిలేని మేటి కవితలు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితలు అని ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి అన్నారు. నాగ్రామం ఊరుకాదు నా ఊపిరి అని పుట్టిన ఆనాటి ఊరు బొడ్రాయి, అందులో వారి ఇల్లు నేడు దాని స్థితిని గురించి చాలా గొప్పగా రాసారని, వారి ఊరి గురించిన జ్ఞాపకాల కవితతోపాటు 48 కవితలు చాలా చక్కని అద్భుతమైనవని కొనియాడుతూ ఈ కవితలు ప్రతీఒక్కరూ తరచితరచి చదవాల్సిందేనని స్పష్టం చేశారు. తెలం గాణలో మరిన్ని మంచి కార్యక్రమాలు, తెలుగు భాషాభివృద్ధికి చేయాలని వరప్రసాద రెడ్డిని కోరుతూ 80ఏళ్ల శివారెడ్డి నిండునూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తాను రచించిన కవితా సంపుటిని పద్మ భూషణ్ డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, వసంత దంపతులకు అంకిత మివ్వడం ఆయన మనసులో పూచిన పూలు అని అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి చమత్కరించారు. రసమయి సంస్థ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శుక్రవారం రాత్రి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితా సంపుటిని ఆవిష్కరించి శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షుడు పద్మభూషణ్ డా. కె.ఈశ్వర వరప్రసాదరెడ్డి, వసంత దంపతులకు తొలిప్రతిని అందించి ఘనంగా సత్కరించి అంకితోత్సవం కావించి రచయితను, కృతి స్వీకర్తలను ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




మనసు పూచిన పూలును ఆవిష్కరిస్తున్న చిన్నారెడ్డి, రమణాచారి, శివారెడ్డి, రాము, వరప్రసాదరెడ్డి, చెన్నయ్య తదితరులు

## కిడ్నీ రాకెట్ కేసు సిఐడికి అప్పగింత

### వణికిపోయేలా చర్యలు: మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపుతున్న కిడ్నీ రాకెట్ కేసు విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కేసులో ఎంతటి వారున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధపడింది. ఇకపై ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవడానికి కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని... పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కిడ్నీ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్న మంత్రి సీరియస్‌గా అధికారులను ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు ఉంటాయని..మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి స్పష్టం చేశారు. అయితే హైదరాబాద్‌లో సంచలనం రేపుతున్న అలకనంద ఆసుపత్రి అక్రమ కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలకనంద ఆస్పత్రి ఛైర్మన్‌తోపాటు, మరో వ్యక్తిని అరెస్టు చేసి జడ్జి ఎదుట హాజరుపరిచారు. మొత్తం 8 మంది పోలీసులు అదుపులో ఉన్నారు. ఈ రాకెట్ వెనకున్న వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలిస్తున్నారు.కిడ్నీ రాకెట్ కేసులో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి ద్వారా కొందరి పేర్లు, ఫోన్ నెంబర్లు సేకరించారు. దీని ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడీ శస్త్ర చికిత్సలు ఆరు నెలలుగా జరిగుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి నుంచి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.

## డిఎంఇగా డాక్టర్ నరేంద్రకుమార్ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి రెగ్యులర్ వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ)గా డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా కొనసాగుతూనే అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. పదోన్నతుల్లో భాగంగా ఆయనను డీఎంఈగా నియమించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన జూన్ 2, 2014 నుంచి ఇప్పటి వరకు కూడా ఇన్‌ఛార్జ్ డీఎంఈలు కొనసాగగా.. మొదటిసారి రెగ్యులర్ డీఎంఈగా డాక్టర్ నరేంద్ర కుమార్‌ను నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎంఈ(అకడమిక్)గా డాక్టర్ కె శివరామ్ ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, అకాడమిక్ ఇంచార్జ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలెంగాణలో సుమారు 31 ఏళ్లపాటు వైద్యరంగంలో డాక్టర్ నరేంద్ర కుమార్ విశేష సేవలందిస్తున్నారు. పలు అరుదైన శస్త్రచికిత్సలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ కాలేజ్, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజ్‌లో చిన్నపిల్లల సర్జన్‌గానూ, ప్రొఫెసర్‌గా సేవలందించారు. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. తరువాత 2024 మార్చి 14న ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు.

## ఇంకా కొలిక్కిరాని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య అదృశ్యం కేసు

### ఆధారాల సేకరణ జటిలం కావడంతో కొనసాగుతున్న సస్పెన్స్.. కొత్త టెక్నాలజీతో పోలీసు దర్యాప్తు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి భార్య వెంకట మాధవి అనుమానాస్పద అదృశ్యం కేసు శుక్రవారం నాటికి కూడా ఓ కొలిక్కి రాలేదు. మాధవి కనిపించకుండా పోయిన విషయమై పోలీసులకు ఫిర్యాదు అంది వారం రోజులకు పైగా అవుతున్నప్పటికీ ఆమె ఆచూకీ గానీ ఆనవాలు గానీ తెలియడం లేదు. విచారణ నిమిత్తం పోలీసుల అదుపులో ఉన్నట్లుగా తెలుస్తున్న భర్త గురుమూర్తి తన భార్యను హత్య చేసి మృతదేహాన్ని నామరూపాల్లే చేశాడనేది అంతా నమ్ముతున్నప్పటికీ ఎలాంటి సాక్ష్యం లేకపోవడంతో కేసు మిస్టరీ ఇంకా వీడడం లేదు. మాధవి ఉదంతంపై సోషల్ మీడియాలో ప్రసార మాధ్యమాల్లో రకరకాలుగా వస్తున్నప్పటికీ పోలీసులు నోరు మెదపడం లేదు. మాధవి అదృశ్యం కేసుకు సంబంధించి విచారణ చేస్తున్నామని అంటున్నారే తప్ప మరే విషయాన్ని వెల్లడించడం లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన గురుమూర్తి భార్య మాధవి, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర శివార్లలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దారుణానికి పాల్పడినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్నా అతనిపై ఇంత వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదన్నట్లు తెలుస్తున్నది. భార్య మాధవిని హత్య చేసి అతి కిరాతకంగా మృతదేహాన్ని ముక్కలు చేసి మాంసాన్ని, ఎముకలను వేరు చేసి ఉడక బెట్టి దంచి కాల్చి పొడి చేసి దానితో పాటు కొన్ని ఎముకలను బకెట్‌లో జిల్లెలగూడ చందన చెరువులో వేసినట్లుగా ప్రచారం జరిగినా ఈ కేసు మిస్టరీ మాత్రం వీడడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుడు గురుమూర్తి విచారణలో హత్య చేసిన విషయాన్ని, మృతదేహాన్ని ఆనవాలు లేకుండా చేసిన విధానాన్ని వెల్లడించడం వల్లే ఆ విషయాలు బయట పొక్కాయని తెలుస్తోంది. అయితే ఎలాంటి ఆధారాలు గానీ సాక్ష్యాలు గానీ సేకరణ సాధ్యం కాకపోవడంతో పోలీసులకు మాధవి అదృశ్యం/హత్య? కేసును ఓ కొలిక్కి తేలేకపోతున్నట్లు అర్థం అవుతున్నది. అటు గురుమూర్తి, మాధవిలు నివాసం ఉంటున్న ఇంట్లో గానీ ఇటు పొడి చేసిన మృతదేహం ఆనవాళ్లు, ఇతర ఎముకలను వేసినట్లుగా తెలుస్తున్న జిల్లెలగూడ చందన చెరువులో గానీ సోదాలు, గాలించినా దొరకకపోవడంతో పోలీసులకు ఏమీ పాలుపోవడం లేదని తెలుస్తోంది.



మాధవి చివరి సారిగా సిసి పుటేజీలో కనిపించింది తన ఇంట్లోకి వెళ్తున్న భవనం వద్దే

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసు దర్యాప్తు**

కాగా మాధవి అదృశ్యం కేసు మిస్టరీని ఛేదించడానికి పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయిస్తున్నట్లు తెలిసింది. శాస్త్రీయ విచారణ ద్వారా సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం వీలు కాకపోవడంతో పోలీసులు ఆ కోణం నుండి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సిసి కెమెరాల పుటేజీలతో అనుమానితుడు గురుమూర్తి కదలికలను అదే విధంగా మాధవి తన ఇంట్లోకి చివరి సారిగా వెళ్ళి తిరిగి బయటకు రాని విషయమే తెలిసిందే తప్ప మరేది వెల్లడి కాలేదు. బకెట్‌తో గురుమూర్తి జిల్లెలగూడ చెరువు వద్దకు వచ్చిన దానిపై కూడా పోలీసులు విచారణ చేశారు. అయితే వీటి వల్ల అంతగా ప్రయోజనం లేకపోవడం కావాల్సిన అసలు సాక్ష్యం మాధవి ఆనవాళ్ళ కోసం నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు అర్థమవుతున్నది. ఈ నేపథ్యంలో టెక్నికల్ బృందాలు రంగంలో దిగి బ్లూ రేస్ సాంకేతికత ద్వారా దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని రాచకొండ పోలీస్ కమీషనర్ కూడా ప్రకటించారని తెలిసింది.

**కుటుంబ కలహాల వల్లే!?**

మొత్తం మీద కలకలం రేపిన ఈ సంఘటనకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులతో సహా అందరూ ఓ నిర్ధారణకు మాత్రం వచ్చారు. గురుమూర్తికి మాధవికి మధ్య స్వగ్రామానికి వెళ్లే విషయంలో, అక్కడ గతంలో జరిగిన ఘటనలపై స్పర్థలు రావడంతో గొడవలు జరిగినట్లు తెలుస్తున్నది. మాధవి విషయంలో అక్రమ సంబంధాలు అని జరిగిన ప్రచారాన్ని పోలీసులతో పాటు ఆమె బంధువులు, ఆమె గురించి తెలిసిన వారంతా తప్పుపడుతున్నట్లు తెలిసింది.

# '8 వసంతాలు' టీజర్ లాంచ్



మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్ రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శ కుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి తో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. ఎంఎడి ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయిన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈచిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. కొత్తగా విడుదలైన టీజర్ విడిపోవడం వల్ల కలిగే బాధలతో వున్న కన్న పసునూరిని అవంతిక ఓదార్చడంతో ప్రారంభమవుతుంది. అతని దుఃఖం లోతును ఆమె అర్థం చేసుకోలేదని చెప్పడంతో హను రెడ్డితో తన ఫస్ట్ లవ్‌ని రివిల్ చేస్తోంది. 'ఎవరి తుపాన్ లు వారికి వుంటాయి లోపల. కొందరు బయట పడతారు, ఇంకొందరు ఎప్పటికీ పడరుఖి ఈ డైలాగ్ క్యారెక్టర్స్ బ్యాక్ డ్రాప్‌ని ఎమోషనల్ గా ప్రజెంట్ చేసింది. ఫణీంద్ర నర్సెట్టి రైటింగ్ కథనంలో పొయిటిక్ టచ్, రివర్స్ ఫ్లాష్‌బ్యాక్‌తో చేయడం టీజర్‌కు డెప్త్ యాడ్ చేసింది. అనంతిక సనిల్‌కుమార్ పాత్ర ఆకట్టుకుంటుంది, టీజర్ కన్న పసునూరి, హను రెడ్డి యొక్క కీలక పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. విశ్వనాథ్ రెడ్డి ఛాయాగ్రహణం విజువల్‌గా అద్భుతంగా వుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం ఎమోషనల్ డెప్త్‌ని కంప్లీట్ చేసింది. ఈ టీజర్ ఎమోషనల్ లేయర్స్‌కి స్టేజ్‌ని సెట్ చేసింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు హార్ట్ వార్మింగ్ మూవీగా రూపొందుతోంది. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్‌గా, శశాంక్ మాలి ఎడిటర్‌గా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మేకర్స్ త్వరలో రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు. నటీనటులు: అనంతిక సనీల్ కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఈవో: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్ డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి. ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్ ఎడిటర్: శశాంక్ మాలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి యాక్షన్, కొరియో గ్రఫీ: వింగ్ చున్ అంజి.

# 'సంక్రాంతికి వస్తున్నాం' మీట్ ది ప్రెస్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిం చారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ బాక్సాఫీస్ సంభవం క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్‌ని నిర్వహించింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**వెంకటేష్, సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** వండర్ ఫుల్ హ్యాపీ ఫీలింగ్. సంక్రాంతికి హానెస్ట్‌గా ఓ ఫ్యామిలీ సినిమా ఇవ్వాలని అనుకున్నాం. కానీ ఆడియన్స్ సినిమాని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. చాలా సపోర్ట్, ఎంకరేజ్మెంట్ ఇచ్చారు. హిట్ కాదు.. ట్రిపుల్ బ్లాక్ బ్లాక్ బస్టర్ అంటున్నారు. ఈ సినిమాకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్ యూ.

**వెంకటేష్, అనిల్ ఈ సినిమాకి ప్రమోషన్స్ ఐడియా చెప్పినప్పుడు ఎలా అనిపించింది?** ఈ సినిమా చేస్తున్నప్పుడు ఒక పాజిటివ్ ఎనర్జీ వుండేది. ఈ సినిమా జర్నీ ఒక మ్యాజికల్‌గా అనిపించింది. అన్నీ అద్భుతంగా కుదిరాయి. ఇదంతా డివైన్ ఎనర్జీగా భావిస్తున్నాను.

**అనిల్, సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ ఎలా అనిపించింది?** ఇంతమంది చూసి అప్రిషియేట్ చేయడం, రెవెన్యూ సైడ్ కూడా మేము ఊహించనదాని కంటే అద్భుతంగా రావడం చాలా ఆనందంగా వుంది. వచ్చిన ప్రతి రూపాయి ప్రేక్షకుడి నవ్వుతో రావడం చాలా హ్యాపీగా వుంది. సినిమాకి కాస్త దూరమైన ప్రేక్షకులు సినిమాకి రావడం ఆనందంగా వుంది. మా ఫ్రెండ్ వాళ్ళ అమ్మ ముప్పై ఏళ్ళుగా థియేటర్‌కి వెళ్ళలేదు. మొన్న ఈ సినిమా చూశారు. ఇది చాలా ఎమోషల్‌గా అనిపించింది. మామూలు సినీ గోయర్స్‌తో పాటు సినిమాకి దూరమైన ఓ రెండు శాతం ఆడియన్స్ కూడా వచ్చి చూడటం జరిగింది. అందుకే ఈ టెర్రిఫిక్ రెవెన్యూస్ అనుకుంటున్నాను. ఇది టెన్త్ డే. చాలా స్ట్రాంగ్‌గా ఆడుతోంది. ఇంకా చూడని వారు, మళ్ళీ చూడాలనుకునే వారు ఈ వారం కూడా మంచి రెవెన్యూ ఇస్తారని ఆశిస్తునాను. ఈ సక్సెస్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఫ్యామిలీ సినిమాలకి వున్న స్ట్రెంత్‌ని ఈ సినిమా మరోసారి నిరూపించింది.

**అనిల్ ఈ సినిమా విజయంలో భీమ్స్ మ్యూజిక్ కీలక పాత్ర పోషించింది.. నెక్స్ట్ ఆయనతో జర్నీ ఎలా వుంటుంది?** భీమ్స్‌లో నాకు నచ్చే క్యాలిటీ దర్శకుడి కావాల్సిన మ్యూజిక్ ఇవ్వడం. ఈ పొంగల్‌తో భీమ్స్ టైం మొదలైయింది. నెక్స్ట్ పదేళ్ళు తనదే. తనతో నా జర్నీ వుంటుంది.

**వెంకటేష్ ఈ జర్నీలో అనిల్‌లో ఎలాంటి మార్పులు గమనించారు?** నేను తొలిసారి కలిసినప్పుడు అనిల్ ఓ రైటర్. తనలో అప్పుడే ఒక స్పార్క్ కనిపించింది. మా మధ్య మంచి రేపో వుంది. తనతో ఎప్పుడూ ఓ ఫ్రెండ్ లానే వుంటాను. మేము చాలా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తాం, అందుకే రిజల్ట్ ఇంత పాజిటివ్‌గా వుంటుంది. తను చాలా ఎనర్జిటిక్‌గా వుంటారు.

**భీమ్స్, అనిల్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** అనిల్ ఓ లైబ్రెరి. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. చాలా చిన్న చిన్న పదాలని ఎంత అందంగా పట్టుకోవచ్చో తెలుసుకున్నాను. సంక్రాంతికి వస్తున్నాం ఓ అమ్మలాంటి జ్ఞాపకం. ఈ సినిమాతో ప్రతి గడపకు వెళ్ళగలిగాను. వెంకటేష్ కలిసుందాం రా పాటలని ప్రేక్షకులు ఎంత గుండెల్లో పెట్టుకు న్నారో ఈ సినిమా పాటలని కూడా అదే స్థాయిలో ఆస్వాదిం చారు. ప్రేక్షకుల ప్రేమకు ధన్యవాదాలు.

**వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మీ కాంబినేషన్ లో సౌందర్యని గుర్తు చేశారనే కాంప్లిమెంట్స్ వచ్చాయి.. మీకు ఎలా అనిపించిందా?** ఐశ్వర్య అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. తనకి మంచి రోల్ దొరికింది. తను చాలా అనుభవం వున్న నటి. ఈ జోనర్ చేయడం



తనకి కొత్త. అనిల్ చాలా చక్కని పెర్ఫార్మెన్స్ రాబట్టుకున్నాడు.

**అనిల్, బుల్లి రాజు పాత్ర వైరల్ కావడం ఎలా అనిపించింది?** ఆ పాత్రని అందరూ చాలా పాజిటివ్‌గా తీసుకొని ఎంజాయ్ చేస్తున్నారు. సెకండ్ హాఫ్‌లో ఇంకొన్ని సీన్స్ వుంటే బావుండేదని అంటున్నారు.

# 'లైలా' సాంగ్ లాంచ్ ఈవెంట్

మాస్ కా దాస్ విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా నుంచి యూత్ ఫుల్ నంబర్ ఇచ్చుకుందాం బేబీ లాంచ్ మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్ లైలా. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. మేకర్స్ సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్ అప్ బీట్ మోడ్రన్ స్టయిల్ బ్లెండ్‌తో ఆకట్టు కుంది. ఈ పాటని ఆదిత్య ఆర్కే, ఎంఎం మానసి ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించారు. పూర్ణా చారి అందించిన సాహిత్యం లీడ్ పెయిర్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసింది. యూత్ ఫుల్ ఎనర్జీతో సాంగ్ వైరల్‌గా మారింది. విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మల కెమిస్ట్రీ అదిరి పోయింది. బీచ్ బ్యాక్ డ్రాప్ పాట వైబ్‌ను మరింతగా పెంచుతోంది. ఆకాంక్ష శర్మ తన చార్మ్‌తో సన్నివేశానికి అదనపు గ్లామర్‌ను తెస్తుంది, విశ్వక్సేన్ చరిస్మా టిక్‌గా కనిపించాడు. ఫుట్ ట్యాపింగ్ నెంబర్ ఇచ్చుకుందాం బేబీ మ్యూజిక్, విజువల్స్ రెండింటి లోనూ కట్టిపడేసింది. ఫస్ట్ సింగిల్ సోను మోడల్ లాగానే, ఇచ్చుకుందాం బేబీ కూడా సూపర్ హిట్ అవుతుంది. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే వాసుదేవ మూర్తి రాశారు, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్సేన్ మాట్లాడుతూ, అందరికీ నమస్తే. యాక్టర్‌గా నా విష్‌లో వున్న సినిమా లైలా. ఇలాంటి కథ క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో వుండే. డైరెక్టర్ రామ్ నారాయణ్ కథ చెప్పగానే నేను చేస్తానని చెప్పాను. ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన సాహు అన్న థాంక్ యూ. ఫిబ్రవరి 14న వస్తున్నాం. వాలెంటైన్స్ డేకి సింగిల్స్ తమకు ఎవరూ లేరని బాధపడుతుంటారు. ఈ వాలెంటైన్స్ డే కి మీకు లైలా వుంది. అమ్మాయిలు సింగిల్ అని అనుకుంటే మీకు సోను మోడల్ వున్నాడు. (నవ్వుతూ) నా కెరీర్‌లో యాక్షన్ టచ్ తో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ ఇదే. న్యూ ఏజ్ ఫిలిం. మీరంతా ఎంజాయ్ చేస్తారు. ఫిబ్రవరి 14కి కలుద్దాం. అప్పటివరకూ ఇచ్చుకుందాం బేబీని ఎంజాయ్ చేయండి. ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఫిల్మ్. చాలా క్లీన్ ఫిల్మ్ తీశాం. లైలా మీకు నచ్చుతుంది. లైలా కోసం రెడీ అవ్వడానికి రెండేసి గంటలు పట్టేది. నిజంగా అమ్మాయి లకు హ్యాట్సప్ చెప్పాలి. ఫిబ్రవరి 1న రాయలసీయ మాస్ సాంగ్ ఓహో రత్తమ్మ రిలీజ్ చేస్తున్నాం. అది కూడా అదిరిపోయింది అన్నారు. డైరెక్టర్ రామ్ నారా



యణ్ మాట్లాడుతూ, ఇలాంటి సబ్జెక్ట్ చేయడం ఒక ఛాలెంజ్. ఇలాంటి సబ్జెక్ట్‌ని ఒప్పుకున్నందుకు సాహుకి చాలా థాంక్స్. ఈ కథ ఇద్దరు ముగ్గురు హీరోలు చెప్పాను. లేడి గెటప్ వేయడం అంత ఈజీ కాదు. సినిమా అంటే పిచ్చి వున్నాడే చేయాలి. అలాంటి పిచ్చి వున్న విశ్వక్ నాకు దొరికారు. తనకు లైఫ్‌లాంగ్ రుణపడి వుంటాను. నా టీం అందరి టెక్నికల్ బ్రిలియన్స్ మీకు స్క్రీన్‌పై కనిపిస్తుందిఅన్నారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, రామ్ కథ చెప్పిన తర్వాత కొందరు హీరోలకు అప్రోచ్ అయ్యాను. లేడి క్యారెక్టర్‌ని చేయగలుగుతామా లేదా అనుకునే టైంలో విశ్వక్ ఇలాంటి క్యారెక్టర్ కోసం తను ఎదురుచూస్తున్నాని చెప్పి సినిమా కోసం చాలా కష్ట పడ్డారు. ఇది మంచి క్యారెక్టర్‌గా తన కెరీర్‌లో నిలిచిపోతుంది. యూత్ ట్యాలెంట్‌తో ఈ సినిమా కోసం పనిచేశారు. తప్ప కుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. లిరిక్ రైటర్ పూర్ణచారి మాట్లాడుతూ, ధమ్కిలో ఆల్ మోస్ట్ పడిపోయిందే పిల్లా సాంగ్ నేనే రాశాను, అది వంద మిలియన్స్ కొట్టింది. ఇప్పుడీ ఈ సాంగ్‌కి రెండు వందల మిలియన్స్‌కి మించి రావా లని కోరుకుంటున్నాను. ఈపాట రాసే అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి, నిర్మాత సాహుకి, డైరెక్టర్ రామ్‌కి థాంక్‌యూ. ఈ సినిమాని పెద్దచేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

# 'తండేల్' నుంచి లవ్ సాంగ్ రిలీజ్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. మొదటి రెండు పాటలు బుజ్జి తల్లి, నమో నమః శివాయకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ హైలెస్సో హైలెస్సాను విడుదల చేశారు. హైలెస్సో హైలెస్సా సాంగ్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్స్ షిప్‌ని, ఎదురుచూపులని, నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య ఉన్న అనురాగాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. వండర్ ఫుల్ మెలోడీస్‌ని కంపోజ్ చేయడంలో మాస్టర్ అయిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్, హృదయాన్ని తాకే మరొక లవ్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రేయ ఘోషల్, నకాష్ అజీజ్ వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. శ్రీమణి లిరిక్స్ విడదీయరాని ప్రేమని చాలా గొప్ప ప్రెజంట్ చేశాయి. సాయి పల్లవి, నాగ చైతన్య కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. నాగ చైతన్య రగ్గడ్ లుక్‌లో అదరగొట్టారు, సాయి పల్లవి ఎలిగెంట్‌గా తన క్లాసిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో కట్టిపడేసింది. ఈ ఇద్దరి జోడి అద్భుతంగా వుంది. అద్భుతమైన విజువల్స్, వోకల్స్, కంపోజిషన్‌తో ఈ పాట బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్‌గా నిలిచింది.



టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు, శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా, శ్రీనాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తండేల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తారాగణం: నాగ చైతన్య, సాయి పల్లవి సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్ నిర్మాత: బన్నీ వాసు, బ్యానర్: గీతా ఆర్ట్స్ సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డిఓపీ: శ్యామ్‌దత్ ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగల, పీఆర్వో: వంశీ శేఖర్ మార్కెటింగ్:ఫస్ట్‌షో

# యానిమేషన్ స్టూడియో ప్రారంభించిన 'ఫన్ మోజీ' టీం

'ఫన్ మోజీ' అంటూ యూట్యూబ్‌లో అందరినీ నవ్వించే టీం ఇకపై సినిమాల తో ప్రేక్షకుల్ని మెప్పించేందుకు రెడీ అయింది. మన్వంతర మోషన్ పిక్చర్స్ మీద కొత్త ప్రాజెక్టులను ప్రారంభించ బోతోన్నారు. అంతే కాకుండా డెమీ గాడ్ క్రియేటివ్స్ అంటూ వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా ప్రారంభించనున్నారు. మన్వంతర మోషన్ పిక్చర్స్ అనే ఈ కొత్త ప్రొడక్షన్ హౌస్‌లో ఆల్రెడీ ఓ సినిమాను ప్రారంభించి నట్టుగా టీం తెలిపింది. ఈ క్రమంలో ఫన్ మోజీ టీం మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహాకులు సుశాంత్ మహాన్, హారీష్, సంతోష్, సుధాకర్ రెడ్డి, సాత్విక్ మీడియాతో ముచ్చటిం చారు. సుశాంత్ మహాన్ మాట్లాడుతూ, 'యూట్యూబ్‌లో మా ఫన్ మోజీకి మిలియన్ల సబ్ స్క్రైబర్లు, బిలియన్ల వ్యూస్ వచ్చాయి. మా అందరినీ ఎంతగానో ఆదరించారు. ఇక ఇప్పుడు మేం సినిమా ప్రొడక్షన్‌లోకి కూడా రాబోతోన్నాం. దాంతో పాటుగా వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా లాంచ్ చేయ బోతోన్నాం. ఆల్రెడీ మా వీఎఫ్ఎక్స్ సంస్థ డెమీ గాడ్ క్రియేటివ్స్ కిరణ్ అబ్బవరం దిల్ రూబా సినిమా కోసం పని చేస్తోంది. మేం ముగ్గురిగా ప్రారంభించిన ఈ సంస్థలో ఇప్పుడు 40 మందికి పైగా ఉన్నాం. యూట్యూబ్‌లో మా అందరినీ ఆదరించినట్టుగానే సినిమాల్లోనూ మా అందరినీ ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాం. వీఎఫ్ఎక్స్ విషయంలో మన టాలీవుడ్ స్టాండర్డ్స్‌ని పెంచా లని అనుకుంటున్నాం. ముమ్ముందు ఇతర సంస్థలతోనూ కలిసి పని చేయాలని అనుకుంటు న్నామ'ని అన్నారు.



# ఏప్రిల్ 10న 'జాట్' విడుదల

బాలీవుడ్ లెజెండ్ సన్నీ డియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ జాట్ విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై డైనమిక్ ప్రొడ్యూ సర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో సన్నీ డియోల్ ఇంటెన్స్ యాక్షన్‌ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. భుజంపై భారీ తుపాకీతో ఫెరోషియస్ గా ముందుకు సాగుతున్నాడు. బ్యాక్ డ్రాప్ లో హెలికాప్టర్, కరెన్సీ నోట్లు గాలిలో ఎగురుతున్నాయి. స్టైల్, స్వాగర్‌ను ప్రజెంట్ చేసిన సన్నీ డియోల్ లుక్ అదిరిపోయింది, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రికార్డు స్థాయి టీజర్ విడుదల తర్వాత రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ తో ఫ్యాన్స్ లోసందడి నెలకొంది. పుష్ప 2 తో పాటు ప్రపంచవ్యాప్తంగా 12,500 స్క్రీన్లలో ప్రదర్శించబడిన ఈ టీజర్, ఈ సంవత్సరంలో మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామాగా నిలిచే స్టేజ్‌ని సెట్ చేసింది. ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. "జాట్" చిత్రానికి సంగీతం థమన్ ఎస్, రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. అనల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని హామీ ఇస్తున్నాయి. ఏప్రిల్ 10కి కౌంట్ డౌన్ ప్రారంభమవుతున్నందున, అభిమానులు అడ్రినలిన్‌తో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ కోసం ఎదురుచూస్తున్నారు.



తారాగణం: సన్నీ డియోల్, రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, టిజి విశ్వ ప్రసాద్.

# పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో 'వెంకటలచ్చిమి'

'ఆర్ఎక్స్ 100' సినిమాతో యూత్ గుండెల్లో సెగలు రేపి, 'మంగళవారం' మూవీ తో మనసు దోచుకున్న బ్యూటీ పాయల్ రాజ్‌పుత్.. ఈ సారి పాన్ ఇండియా సినిమాతో రాబోతోంది. 6 భాషల్లో 'వెంకటలచ్చిమి'గా ఎంట్రీ ఇవ్వబోతోంది. రాజా, ఎన్ఎస్ చౌదరి నిర్మాతలుగా, డైరెక్టర్ ముని దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న 'వెంకటలచ్చిమి' మూవీ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ప్రారంభ మైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ముని మాట్లాడుతూ.. 'వెంకటలచ్చిమి'గా కథ అనుకున్నప్పుడే పాయల్ రాజ్‌పుత్ సరిగ్గా సరిపోతా రనిపించింది. పాన్ ఇండియా సినిమాగా తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో తెరకెక్కిస్తున్నాం. ట్రైబల్ గర్ల్ యాక్షన్ రివైంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించడం ఖాయం" అని అన్నారు. హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ, 'మంగళవారం' సినిమా తర్వాత ఎన్నో కథలు విన్నాను. నచ్చక రిజెక్ట్ చేశాను. డైరెక్టర్ ముని గారు 'వెంకటలచ్చిమి' కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఈ సినిమా తర్వాత నా పేరు 'వెంకటలచ్చిమి'గా స్థిరపడిపోతుందేమో అన్నంతగా బలమైన సబ్జెక్టు ఇది. నా కెరీర్‌కి నెక్స్ట్ లెవల్‌గా ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిలిచిపోతుందనే నమ్మకం ఉంది." అని అన్నారు. యూత్ ఆడియన్స్‌కు హాట్ ఫేవరేట్ హీరోయిన్‌గా మారిపోయింది పాయల్ రాజ్‌పుత్. ఈసారి డిఫరెంట్ కాన్సెప్ట, ఛాలెంజింగ్ రోల్‌తో ఈ పాన్ ఇండియా సినిమా చేయడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ముని మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిశా, ప్రొడ్యూసర్: రాజా, ఎన్ఎస్ చౌదరి, పీఆర్వో: కదలిరాంబాబు, అశోక్ దయ్యాల.





## ఎత్తైన పర్వత శిఖరాల్ని అధిరోహించి..



**ఒక్క పర్వతం ఎక్కడానికే ఎంతో ధైర్యం కావాలి. అలాంటిది ఏడు ఖండాల్లోని ఏడు అత్యంత ఎత్తైన పర్వత శిఖరాల్ని అధిరోహించ డమంటే మాటలా! అది కూడా పదిహేడేళ్లకే! ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచాడు కామ్య కార్తికేన్.**

16 ఏళ్లకే ఎవరెస్ట్‌ని అధిష్టించింది కామ్య. అప్పటికి ప్రపంచంలో ఆ ఘనత సాధించిన రెండో పిన్న వయస్కురాలు. అదివరకే అయిదు ఖండాల్లోని అయిదు ఎత్తయిన పర్వతాల్ని అధిరోహించిందామె. ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాల్ని అధిరోహించాలంటే తన లక్ష్యంలో చివరకు మిగిలింది అంటార్కిటికాలోని విన్సన్... దీన్ని కూడా తాజాగా నెలకొని ఉంది. ముంబయికి సమీపం లోని లోనా వాలాలో ఉంటుంది కామ్య కుటుం బం. తను అక్కడ నేవీ చిల్డ్రన్ స్కూల్లో పన్నెండో తరగతి చదువుతోంది. వీళ్లుండేది ఓ 20వ అంతస్థులో అయినా మెట్లదారిలోనే వెళ్తుంది తను. వెనక బ్యాగు కూడా ఉంటుంది. అలా రోజులో కనీసం పదిసార్లయినా చేస్తుంది. ట్రెక్కింగ్ దగ్గం పడినప్పుడు దీన్నే ప్రాక్టీసుగా అనిపిస్తుంది. ట్రెక్కింగ్ కోసం ఆమె పడే తపనకు ఇదో ఉదా హరణ. కావ్య తండ్రి కార్తికేయ నేవీలో కమాం డర్. ఆయనకు మొదట్నుంచీ పర్వతా రోహణ అంటే ఆసక్తి. ఆయన చెప్పే వింతలూ, విశేషాలు వింటూ చిన్నప్పుడే తను అటు వైపు అడుగులు వేయనుంది. ఏడేళ్లప్పుడు మొదటిసారి తల్లితో కలిసి ఉత్తరాఖండ్లోని చంద్రశిల పర్వతంపైకి ట్రెక్కింగ్‌కి వెళ్లింది. ఆపై అనేక శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యారు. 13 ఏళ్లకే ఆఫ్రికాలోని కిలిమంజారోని అధిరోహించి తన 'మిషన్ సాహస్'ను మొదలు పెట్టిం ది. ఏడు ఎత్తయిన పర్వతాల్ని అధిరో హించడం, ఉత్తర, దక్షిణ ధ్రువాల దగ్గర స్కీయింగ్ చేయడమే దీని లక్ష్యం. ఈ ఏడు శిఖరాలను అధి రోహించినప్పుడు తండ్రి ఆమెతోపాటే ఉండటం విశేషం. ట్రెక్కింగ్ లో పడి చదువుని నిర్లక్ష్యం చేయ లేదు. క్లాస్ టాపర్లలో ఒకరిగా నిలుస్తోంది. భరత నాట్యంలో ప్రవేశం ఉంది. గిటార్ వాయి స్తుంది. మారథాన్ల లో పాల్గొంటుంది. స్కీ మోంటెనీరింగ్ క్రీడాకారిణి కూడా. ఖేలో ఇండియా పోటీల్లో గెలిచిన కావ్య వచ్చే నెల చైనాలో జరిగే వింటర్ ఏషియన్ గేమ్స్ లోనూ పాల్గొంటోంది. ఇదంతా ఎలా సాధ్య మంటే... నాన్న నేవీ క్రమశిక్షణ నాకూ అలవాటైంది. పర్వతారోహణకు ఎంతో శక్తిసామర్థ్యాలు అవసరం. ఖర్చు కూడా ఎక్కువే వాటన్నింటికంటే ముఖ్యమైన అంశం మన ఆలోచనల్లో ఉంటుంది. ఒకసారి నిరాశ ఆవహిస్తే అంతా అసాధ్యంలా తోస్తుంది. కానీ ఆ పరిస్థితి రానీయను. బాగా అలసిపోయినప్పుడు నా పాదాల్ని మాత్రమే చూసుకుంటూ ఒక పైన ఇంకోటి వేసుకుంటూ పైపైకి వెళ్తా, ఇంకేమీ ఆలోచించను. అలా శిఖరంపైకి చేరుకుంటా అని బదులిస్తుంది. □

## సినిమాలకి ఆర్కిటెక్‌గా గుర్తింపు..

**ఆర్కిటెక్చర్ చదివిన అమ్మాయి... అకస్మాత్తుగా సినిమాల్లోకి వెళతానంది. రిస్క్... వద్దన్నారంతా. కానీ ఆ రిస్క్ తీసుకోవడానికి గుమ్మడి లక్ష్మీ వైమిష భయపడలేదు. దాన్నే సవాలుగా స్వీకరించింది. కాబట్టి, హాలీవుడ్ నాట తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటుంది. ఈ తెలుగమ్మాయి గుర్చి తెలుసుకుందాం..**



తెరమీద బాధాకరమైన సన్నివేశం వస్తే ఏడవడం... పాటలను ఎంజాయ్ చేయడం... ఒకప్పుడు సగటు ప్రేక్షకురాలిగా నేనూ చేశా. ఈ రంగంలోకి రావాలన్న ఆలోచన వచ్చింది మాత్రం ఆర్కిటెక్చర్ చదివేటప్పుడే. మాది గుంటూరు, కానీ పెరిగిందంతా హైదరాబాద్‌లో. నాన్న వెంకట నరసింహారావు కన్‌స్ట్రక్షన్ వ్యాపారి అమ్మ కిరణ్మయి, బీఆర్క్ చివరి ఏడాదిలో మాకు 'సెట్ డిజైనింగ్' టాపిక్ ఉంది. ప్రాజెక్ట్ చేస్తున్నప్పుడు సినిమాలపై ఆసక్తి పెరిగింది. రిసెర్చ్ చేస్తే అమెరికాలో సంబంధిత కోర్సులున్నాయని తెలిసింది. టాప్ కాలేజీలకు దరఖాస్తు చేసుకున్నాడు.. నా నిర్ణయాన్ని ఇంట్లో చెప్పా. మొదటి రిస్క్.. వద్దు అనే అన్నాడు. కానీ ప్రముఖ సంస్థల్లో ఒకటైన 'అమెరికన్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్' (ఏఎఫ్)లో సీటొచ్చిందని తెలిశాక ప్రోత్సహిం చారు. నిజానికి ఎస్ఐఐలో సినిమా అనుభవం లేనివారిని త్వరగా తీసుకోరు. నా ఆర్కిటెక్చర్ నేపథ్యం, కాలేజీలో ఫెస్ట్ కోసం నేను చేసిన సెట్ నాకు సాయపడింది. కానీ నా తోటివాళ్లంతా అనుభవజ్ఞులు. నాకంతా కొత్తగా ఉంటే.. మిగిలినవాళ్లు పరిచయమున్న విషయాలే అన్నట్లు ఉండే వారు. వాళ్లతో పోటీపడాలంటే కష్టపడాలని అర్థమైంది. అందుకే ప్రత్యేక తరగతులకు హాజరు చేశారవ్వడం, ఫ్యాకల్టీకి అసిస్టెంట్‌గా చేయడం లాంటివన్నీ. నేర్చుకోవచ్చని సెట్ డిజైనింగ్ సంస్థల్లో కాఫీలూ అందించా, దీనికితోడు తరగతి లో చెప్పిన పాఠాలను వారంతా సినిమాగా తీసి చూపిం చాలి. దీన్ని కాలేజీలో అందరికీ చూపిస్తారు, రివ్యూలూ తీసుకుంటారు. చాలామందితో పనిచేయాలి. అలా చేసిన తొలిచిత్రం హారర్‌ది. ఇది నాకో సవాలే. రిసెర్చ్ చేసి పూర్తిచేశా, ప్రశంసలతోపాటు విమర్శలూ వచ్చాయి. ఇవేకాదు, డబ్బులు తీసుకోకుండా బయటి ప్రాజెక్టులూ చేశా. ఏడాదిపాటు విరామమే లేకుండా వచ్చిన ప్రతి ప్రాజెక్టునీ చేశా. అదే నాకు ఫీచర్‌ఫిల్మ్ 'తహనాన్' అకాశాన్ని తెచ్చిపెట్టింది.

**సెట్టని తెలిసి ఆశ్చర్యపోయారు..** తెర మీద నటించేది నట నటులే అయినా... వాళ్ల వ్యక్తిత్వం, హావభావాలు, వేసుకున్న దుస్తులు. ఇలా ప్రతిదానిమీద వాళ్లున్న ప్రదేశం ప్రభావం ఉంటుంది. దాన్ని సీన్‌కి తగ్గట్టుగా తీర్చి దిద్దడం నా పని. ఉదాహ రణకు హీరో పరిచయ సీన్... తను నీట్గా ఉండే వ్యక్తా... ఇంట్లో పెరిగాడా, హాస్టల్లోనా? కార్లు, ఆర్ట్... ఇలా తన ఆసక్తులు వంటి వన్నీ ఒకే ఫ్రేమ్‌లో అర్థమ య్యేలా చెప్పాలి. ప్రతి సన్నివేశంపై రంగుల ప్రభావమూ ఉంటుంది. పరిస్థితిని బట్టి వేటిని ఎంచుకోవాలి అనేదీ చూసు కోవాలి. అలాగే కథ వర్తమానమా... ఏళ్ల క్రితం నాటిదా... అయితే ఏ వస్తువులుండాలి... ఇలా అన్నీ చూసుకుంటూ సినిమాలకు మళ్లీ తగిన మార్పులు చేసుకోవాలి. రెండవ, సినిమా టో గ్రాఫర్‌తో ఎన్నో మీటింగ్‌లు అవుతాయి. 12 గంటలు సెట్లోనే గడిపిన రోజులూ ఉన్నాయి. 'తహ నాన్' తాజాగా కల్చర్ ఫిల్మ్



ఆర్కిటెక్చర్ చేస్తానన్నమాట. చాలా పరిశోధన చేస్తాను. భారతీయ సినిమా అయితే ప్రాప్స్ దొంకవు. దీని కోసం ఇక్కడు న్న కుటుంబా లను కలిసి ఒప్పించి తెస్తా తహ నాన్ కోసం ఫిలిప్పీన్స్ వాళ్లతో స్నేహం చేశా. వాళ్ల ఇళ్లకి వెళ్లి సంప్రదాయం, ఇంటిని తీర్చిదిద్దే తీరు వంటివన్నీ రిసెర్చ్ చేశా. ఇల్లంతా డిజైన్ చేసిన కెమెరా ఒక కోణంలో చూస్తున్నప్పుడు ఫెస్టివల్లో ఉత్తమ పీచర్ ఫిల్మ్ గా ఎంపి కైంది. చూసిన వాళ్లంతా దీనికోసం ఫిలిప్పీన్స్ వెళ్లారా అని అడిగారు. తీరా అది సెట్టని తెలిసి ఆశ్చర్యపోయారు. అప్పటివరకూ అవకాశాల కోసం నేను పరుగెత్తా. అప్ప ట్నుంచీ అవకాశాలు వెతు క్కుంటూ వస్తున్నాయి. డిస్నీ సంస్థతోనే కాదు... పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ వంటి ప్రముఖు లతోనూ పనిచేశా. గతఏడాదే నా మాస్టర్స్ పూర్తయింది. ఇప్పటివరకూ 40కిపైగా షార్ట్ ఫిల్మ్స్, ఫీచర్ ఫిల్మ్స్, మ్యూజిక్ వీడియోలు చేశా. తెలుగులోనూ చేశా... అవి త్వరలో విడు దలవుతాయి. చిన్నప్పట్నుంచీ అమ్మా నాన్నలు ప్రపంచాన్ని చూడు... జీవితాల నుంచి నేర్చుకోమని ప్రోత్సహించేవారు. కాబట్టే, కొత్తదానిలో ప్రవేశించడానికి... నిరూపించుకోవడానికీ ఎప్పుడూ భయపడ లేదు. ఆ అవకాశం ఉన్న ఏ అమ్మాయైనా అనుకున్నది సాధిం చగలదు. నా వరకూ చేసే పని ఆనందాన్నివ్వాలి అనుకుం టాను. నేనీ పరిశ్రమలోకి రావడానికి కారణమైన తెలుగులోనూ మంచి సినిమాలకు పనిచేయాలన్నది నా కోరిక. □

## త్రివర్ణ సోయగం

ఫ్యాషన్ ఫ్యాషన్



త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ప్రదరిశంచే రోజున ఆ రంగులనే పోలి ఉండే దుస్తులను ధరిస్తే? ఆ ఆలోచన జనవరి 26 మరింత వేడుకగా మార్చుతోంది. తెలుపు, నారింజ ఆకుపచ్చ రంగుల కాంబినేషన్‌తో కూడిన మనదైన సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించరడానికి గణతంత్రదినోత్సవం సరైన అవకాశాన్ని అందిస్తుంది. చీరలు, లెహంగా, దుపట్టాలు, ఫ్రాక్‌లు, సల్వార్ సూట్‌లతో మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శిస్తూనే దేశాభివృద్ధి, విజయాలపై దృష్టిపెట్టాలనే స్ఫూర్తినీ మది నిండి నింపు తుంది. ట్రెండీ, స్టైలిష్ సౌకర్యవంతమైన సంప్రదాయ దుస్తులను గణతంత్రదినోత్సవ స్ఫూర్తిని నింపేలా ధరించవచ్చు.



## ఆకులతో తళతళ



ఇంటి పెరట్లో దొరికే ఆకులతోనే.. పళ్లను సులభంగా తళతళ లాడించేలా చేసుకోవచ్చని అంటున్నారు.

**వేపాకు :** వేప పుల్లలతో దంతధావనం.. పూర్వకాలం నుంచీ ఉన్నదే! ఆయుర్వేదంలోనూ దంతాల ఆరోగ్యానికి వేపాకులను ఉపయోగిస్తారు. వేపాకుల్లో ఉండే యాంటి బ్యాక్టీరియల్ మూలకాలు.. దంతాల్లోని బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. పళ్ల నొప్పి, వాపు నుంచీ ఉపశమనం కలిగిస్తాయి. వేపాకుల్ని నమలడం ద్వారా.. దంతాలు, చిగళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దంతాల మీద పేరుకుపోయే పాచిని తొలగించ డంలోనూ వేపాకులు ముందుంటాయి.

**జామ ఆకు:** నోటి సంరక్షణలో ముందుండే యాంటి మైక్రోబియల్ లక్షణాలు.. జామ ఆకుల్లో పుష్కలంగా ఉంటాయి. పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసనతోపాటు పళ్లను తళతళా మెరిపించడంలోనూ ఇవి సాయపడతాయి. తాజా జామ ఆకులను శుభ్రంగా కడిగి.. తింటే చాలు. దంత సమస్యలన్నీ ఇట్టే తగ్గిపోతాయి.

**తులసి :** దాదాపు అందరి ఇళ్లలో తులసి మొక్కలు కనిపిస్తాయి. వీటి ఆకులు.. పోషకాల గనులు. తులసి ఆకుల్లోని యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. నోట్లో ఉండే బ్యాక్టీరియాను తరిమేస్తాయి. రోజూ బ్రష్ చేసిన తర్వాత తులసి ఆకుల్ని నమిలితే.. దంతాలు మరింత శుభ్రంగా మారతాయి. తులసి ఆకుల్ని క్రమం తప్పకుండా నమిలితే.. దంతాలపై పాచి వదిలిపోయి, తెల్లగా మెరిసిపోతాయి.

**పుదీనా:** సహజసిద్ధమైన మౌత్ ఫ్రెషనర్‌గా.. 'పుదీనా'కు పేరు. ఇందులో యాంటి ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలం. పుదీనా ఆకులను నమలడం వల్ల.. దంతాల పసుపు రంగు తగ్గుతుంది. పళ్లకు కొత్త మెరుపు వస్తుంది. రోజుకు ఒకట్రెండు నమిలినా.. దీర్ఘకాలంలో మంచి ఫలితం కనిపిస్తుంది. □

## ప్రైమరీ కాంప్లెక్స్-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**పోస్ట్ ప్రైమరీ కాంప్లెక్స్ : బవల్:** చిన్న ఒక అల్సర్ పెద్ద ప్రేగు చివరి భాగమైన ఇలియంలో వస్తుంది. మిసెంట్రిక్ లింప్ గ్రంథులు పెరుగు తాయి. రక్తం లేదా లింఫాటిక్స్ ద్వారా వ్యాపించి నపుడు ట్యూబర్క్యులస్ పెరిటోనైటిస్ వస్తుంది.

**ట్యూబర్క్యులస్ మెసాజెటిస్ :** మిలియరీ టి.బి. ఉన్నప్పుడు మెదడు పొరలకు వచ్చే అవకాశముంది. ట్యూబర్క్యులోమా ఆఫ్ బ్రెయిన్ – ఒకటి లేదా రెండు కాని ఉండి మెల్లగా సైజ్ పెరుగుతుంది. **బోన్ టి.బి** – పిల్లల్లో రక్తం ద్వారా ఎముకలకి వ్యాపిస్తుంది. జాయింట్‌లోని సైనోవిల్ మైంబ్రేన్స్‌కు ఇన్ఫెక్షన్ చేరడం వల్ల జాయింట్స్ వంగకుండా నిల్కొనిపోతాయి.

**జెనిటోయూరినరీ టి.బి:** రక్తం ద్వారా ఇన్ఫెక్షన్‌కిడ్నీలోని గ్లోమరులైకి చేరి చిన్న కేవటీలు ఏర్పడతాయి. ఇవి యూరేటర్, మూత్రాశయంలో కూడా ఏర్పడుతాయి.

**వ్యాధి లక్షణాలు :** చాలామందిలో ఎటువంటి వ్యాధి లక్షణాలుండవు. వేరే పరీక్షలు చేసేటప్పుడు ఇది బైటపడుతుంది. సాధారణంగా ఇన్ఫెక్షన్ సోకిన 2–10వారాలకి ఇన్ఫెక్షన్ బైటపడుతుంది. పిల్లల్లో జ్వరం, బరువు తగ్గడం, పెరుగుదల లోపం ఉంటుంది. దీన్నే వెసింగ్ డిసీజ్ అం టారు. దగ్గు, చలి లింఫ్ గ్రంథుల వాపు, కఫంలో రక్తం పడడం, అలసట, నీరసం, ఆకలి తగ్గడం, రాత్రిళ్ళు అధిక చెమటలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలుంటాయి. కొందరిలో ఎక్స్‌ట్రా పల్మోనరీ ట్యూబర్ క్యులోసిస్ ఉంటుంది. గొంతు దగ్గర సర్వైకల్ లింఫ్‌నోడ్స్ ఉబ్బి ఉంటాయి.



**రిస్క్‌ఫ్యాక్టర్స్:** హెచ్ఐవి. డయాబెటిస్, కార్టికో స్టిరియడ్స్, కీమోథెరపీ మెడిసినన్స వాడేవారు జనసమర్థ్యం ఉన్న ప్రాంతాలు అపరి శుభ్రత, గాలి, వెలుతురు లేని ఇండ్లల్లో నివశించడం, వృత్తిపనివారు పోషకాహార లోపం, స్మోకింగ్, ఆల్కహాల్ అలవాట్లున్న వారిలో విదేశాల నుండి వచ్చినవారు, అనాధలు, క్షయ రోగులతో సన్నిహితంఆ ఉండేవారికి, నిరాశ్ర యులైన వారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ. **కాంప్లికేషన్స్ :** అక్యూట్ మలియరీ టి.బి. ఎటలెక్టసిస్, బ్రాంకేసిస్, మెనింజైటిస్, క్రానిక్ ఇన్ఫెక్షన్స్, లింఫ్‌నోడ్స్ వాపు, ప్లూరసీ, వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **వ్యాధి నిర్ధారణ :** ఎక్స్‌రేలో మంచి బిందువుల3ఆలగా ఇన్ఫెక్షన్ ఉంటుంది. రక్తపరీక్షలు, చర్మ పరీక్షలు, సిటి స్కాన్, లింప్‌నోడ్ బయాప్సీ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు. **చికిత్స :** సరైన ట్రీట్‌మెంట్ తీసుకోక పోతే టి.బి. మెనింజై టిస్ వస్తుంది. పుట్టిన 4–12 వారాల తర్వాత తల్లికి టి.బి. ఉన్నప్పుడు వస్తుంది.కాని పుట్టుకతో రాదు. అరుదుగా వస్తుంది. ఇది ప్రొగెసివ్ కండీషన్ అని చెప్పవచ్చు.

**హోమియో చికిత్స లెకో పోడియం:** ఛాతీభాగం ఎండినట్లు ఉండి ఆకలి ఉండదు. పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో సాయంత్రం దగ్గు ఎక్కువైన వారికిది మంచిది. **శాంబూకస్:** ఊపిరి ఆడకుండ వచ్చే దగ్గు వల్ల పిల్లలు ఉక్కిరి బిక్కిరి అయి ఆకస్మి కంగా లేచి కూర్చుం టారు. రాత్రిళ్ళు నిస్త్రాణ కలిగంచే చెమటలున్న వారికి మంచి మందు. **స్పాంజియా :** జలుబుతో వచ్చే ఉబ్బ సందగ్గు, మాంస గ్రంథుల వాపు ఉండే క్షయవ్యాధి తత్వం ఉన్న పిల్లలకిది మంచి మందు. **డ్రోసిరా :** ప్రైమరీ కాంప్లెక్స్ ఉన్న వారిలో లింఫ్ నరగంథులవాపు దగ్గు ఉండి తిన్న ఆహారం వాంతి అయ్యే వారికిది మంచి మందు ఇవేగాక బేసిలినమ్, పల్సటిల్లా, కాలీకార్బ్, సైలీ షియా ఫాసర్ఫరస్ మందు ల్ని వైద్య పర్యవేక్షణలో లక్షణాల్ని బట్టి వాడు కోవచ్చు. □

## హనుమ మంత్రం

**ఇంద్రియాలను జయించినవాడు,** బుద్ధి కుశలుడు, గొప్ప పరాక్రమ వంతుడు, ప్రభుభక్తి పరాయణుడు.. ఇలా హనుమంతుడిని ఎంత ప్రశం సించినా తక్కువే దేవతా మూర్తుల్లో సర్వశక్తులకు సంకేతం అంజనీ పుత్రుడు, కార్య సాధకుడైన హనుమను భక్తితో ఆరాధిస్తే, ప్రతి పని సులభమవుతుంది. ఒక్కో దేవతా మూర్తి ఒక్కోదానికి ప్రసన్నుడవుతాడు. హనుమ అత్యంత త్వరగా ప్రసన్నమయ్యేది ప్రదక్షిణతోనే. భక్తితో ఆయనకు ప్రదక్షిణలు చేస్తే, అనుకున్న కార్యం సిద్ధించడానికి అభయమిస్తారు."సాధారణంగా ఆంజనేయ స్వామిని మంగళవారం ఆరాధిస్తారు. అయితే, అత్యంత పవిత్రమైన స్వామివారికి ప్రదక్షిణ చేస్తే ఎన్నో రెట్ల ఫలాన్ని ఇస్తుంది. పవనసుతుడికి ఏవిధంగా ప్రదక్షిణ చేయాలో పరాశరసంహిత వివరిస్తోంది. హనుమ ఆలయానికి వెళ్లి భక్తితో, 108 ప్రదక్షిణలు చేస్తే స్వామివారి అనుగ్రహానికి పెద్దపీట వేస్తారు. హనుమాన్ ప్రదక్షిణ చేసేటప్పుడు కొన్ని నియమాలను గుర్తు పెట్టుకోవాలి. ప్రదక్షిణ సమయం లో ఇతరులతో మాట్లాడకూడదు. మనసు నిండా భక్తితో ఆలయం చుట్టూ నెమ్మదిగా తిరుగుతూ చేయాలి. ప్రదక్షిణ చేసేటప్పుడు వేటితో పడితే వాటితో లెక్క పెట్టకూడదు. చాలా మంది పెన్నూ పేపర్, మిరియాలు, ఇతర ధాన్యపు గింజలను ఉపయోగిస్తారు. అవన్నీ నిషిద్ధం. ప్రదక్షిణలు చేసేటప్పుడు ముఖ్యంగా పూలతోనే వాటిని లెక్కించాలి. అందుకు ముందుగానే 108 పూలను లెక్కించి విడిగా పెట్టుకుని తీసుకెళ్లాలి. పూజ కార్యక్రమాల్లో ఉపయోగించే వక్కలను కూడా ప్రదక్షిణ లెక్కకు వాడటం శ్రేష్ఠం. హనుమ ఆలయానికి వెళ్లి స్వామివారికి అభిముఖంగా ధ్వజస్తంభం వద్ద నిలబడి నమస్కరించి...

**ఆంజనేయం మహావీరం బ్రహ్మవిష్ణు శివాత్మకమ్ !**
**తరుణార్క ప్రభం శాన్తం రామదూతం నమామ్యహమ్ !!**

అంటూ శ్లోకం చదువుతూ తిరిగి ధ్వజస్తంభం దగ్గరకు చేరుకోగానే పువ్వు/వక్కను వేరొక పాత్రలోకి వేయాలి. అలా 108, 54, 27, 11, 5, 3 మన శరీరం సహకరించిన మేరకు ప్రదక్షిణ చేయాలి. మూడు కూడా చేయలేని వారు ఒక మారు శ్లోకం చదువుతూ ప్రదక్షిణ చేయవచ్చు. మంగళవారాలు, ఇతర పర్వదినాలలో చేసే ప్రదక్షిణతో , హనుమజ్జయంతి రోజున చేసే ప్రదక్షిణ ఎన్నో రెట్ల ఫలితం ఇస్తుందని పెద్దల మాట. □



ఆధ్యాత్మికం

## సూప్‌లతో ఫ్లూ తగ్గుతుందా?



**చలికాలంలో గొంతుకు, పొట్టకు హాయిగా ఉంటుందని చాలామంది సూప్‌లను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. అయితే వేడివేడిగా కడుపులోకి జారే ఈ సూప్‌లు ఆరోగ్యానికి ఏమైనా మేలు చేస్తాయంటారా? అసలు సూప్‌లో ఏముంటుంది?**

చలికాలంలో సూప్‌లు తాగడం అన్నది కేవలం హాయినిచ్చే అంశమే కాదు, ఆరోగ్యాన్నీ అందిస్తుంది. వాతావరణం చల్లగా ఉండే ఈ సమయంలో జీవక్రియ మందగించి పెద్దగా ఆకలివేయదు. అలాంటప్పుడు సూప్ తాగడం ద్వారా సులభంగా పొట్ట నిండటంతోపాటు ఆకలి కూడా పెరుగుతుంది. దీనివల్ల మరింత ఆహారాన్ని తీసుకోగలం. వేడి వేడిగా ద్రవ రూపంలో ఉండే ఈ సూప్‌లు జీర్ణ వ్యవస్థను చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. అంతేకాదు, రకరకాల కూరగాయలతో చేసే ఈ ద్రవాలలో పీచులు ఎక్కువ. తిన్నది బాగా అరిగేందుకు, విసర్జక వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు ఇవి సాయపడతాయి. విభిన్న రకాల ఆకుకూరలు, కూరగాయల మిశ్రమంగా తయారయ్యే సూప్‌లలో ప్రోటీన్, విటమిన్‌సి, డి, జింక్, బీటా కెరాటిన్‌లాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శ్లేష్మం అధికంగా ఏర్పడకుండా సాయపడతాయి. జలుబులాంటి ఫ్లూలు అధికంగా వచ్చే సమయంలో వివిధ విటమిన్లు, మినరళు, సూక్ష్మ పోషకాల సమాహారం అయిన సూప్‌లు తాగడం వల్ల వాటి నుంచి రక్షణ పొందొచ్చు. బోన్ బ్రాత్ ఆధారిత సూప్‌లు తాగడం వల్ల ఎముకలకు బలాన్నిచ్చే కాల్షియం, మెగ్నీషియంలాంటి ఖనిజ లవణాలు లభిస్తాయి. అలాగే సూప్‌లకు పనీర్, సోయాబీన్, శనగలు, పెసర్లు లాంటివి జోడించడం వల్ల అందులో ప్రోటీన్ కూడా చేరుతుంది. దీంతో ఇది శరీరానికి మరింత బలమైన ఆహారంగా మారుతుంది. ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూప్‌లు మంచి ఎంపిక. మొత్తంగా, చలికాలానికి సూప్‌లు ఆరోగ్యపు దుప్పటి లాంటివి. □

## మష్రూమ్ టోస్ట్

**కావలసిన పదార్థాలు**

మష్రూమ్స్ (పుట్టగొడుగులు): ఒక కప్పు, బ్రెడ్ స్లైసెస్: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, క్యాప్సికమ్: ఒకటి, వెన్న: అర కప్పు, క్రీమ్ చీజ్: అర కప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు.

**తయారీ విధానం** మష్రూమ్స్‌ను ముక్కలుగా చేసుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ వెన్న వేసి వేడయ్యాక సన్నగా తరిగిన వెల్లుల్లి, మష్రూమ్ ముక్కలు, క్యాప్సికమ్, ఉల్లిగడ్డ ముక్కలు వేసి వేయించాలి. అన్నీ బాగా వేగాక మిరియాల పొడి, ఉప్పు వేసి మరో రెండు నిమిషాలు వేయించి దించేయాలి. బ్రెడ్ స్లైస్‌పై క్రీమ్ చీజ్ రాసి మష్రూమ్ మిశ్రమం పరిచి పైనుంచి మరో స్లైస్ ఉంచాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి, అప్పటికే తయారు చేసి పెట్టుకున్న బ్రెడ్ స్లైసెస్‌ను రెండువైపులా వెన్న వేసి కాల్చుకుంటే మష్రూమ్ టోస్ట్ రెడీ. □



# రంజీలో స్టార్ క్రికెటర్లు ఫెయిల్



## సింగిల్ డిజిట్‌కే రోహిత్, గిల్, జైస్వాల్ ఔట్

### 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అయ్యర్ వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్‌లో సూపర్ స్టార్లే. పేరుకే స్టార్ ప్లేయర్లు కానీ రంజీ ట్రోఫీలో నిరూపించుకోవడంలో మాత్రం ఈ దిగ్గజాలంతా ఘోరంగా విఫలమయ్యారు. ఈ నెల 23 నుంచి ప్రారంభమైె రంజీ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో ఈ స్టార్‌లు కేవలం 10 పరుగుల మార్కును దాటలేక పెవిలియన్ బాట పట్టారు. ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్ తో మరోసారి నిరాశపరిచాడు. 10 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో ముంబయి తరపున ఆడుతున్న రోహిత్ కేవలం మూడు పరుగులే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ ఆరంభం నుంచే జమ్ముకశ్మీర్ బౌలర్లను ఎదుర్కోవడానికి ఇబ్బంది పడ్డాడు. దీంతో 19 బంతులు ఎదుర్కొని 3 పరుగులకే ఔట్ అయ్యాడు. గతేడాది రెడ్ బాల్ క్రికెట్‌లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. గత 15 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో పేలవ ఫామ్ కనబరిచాడు. దీంతో తిరిగి ఫామ్‌ను అందుకునేందుకు దేశవాళీ క్రికెట్ వైపు మొగ్గు చూపాడు. దాదాపు 10 ఏళ్ల (3,365 రోజులు) తర్వాత ఈ రంజీ మ్యాచ్‌లో రోహిత్ ఆడుతున్నాడు. ఓపెనర్‌గా బ్యాటింగ్ దిగిన రోహిత్ శర్మ 19 బాల్స్ ఎదుర్కొని కేవలం 3పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. ఇక పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్‌మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్‌గాకూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. కాగా ఓపెనర్‌గా వచ్చిన యశస్వీ జైస్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో 5 మ్యాచ్‌ల్లో 43 సగటుతో 391 పరుగులు స్కోర్ చేశాడు. అందులో ఒక సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే జమ్ముకశ్మీర్ పైనా జైస్వాల్‌కు మంచి రికార్డులు ఉన్నాయి. కానీ, కానీ, అతను కూడా 10 పరుగుల మార్కును దాటలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 8 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.



# మహిళల టోర్నీలో సహజ సంచలనం

## ప్రపంచ 134వ ర్యాంకర్‌పై విజయం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటిఎఫ్) డబ్ల్యూ 100 మహిళల టోర్నమెంట్లో భారత్ రెండో ర్యాంకర్, హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజ సంచలనం సృష్టిం చింది. మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో రెండో రౌండ్‌లో ప్రపంచ 315వ ర్యాంకర్ సహజ 6-1, 3-6, 6-1తో ప్రపంచ 134వ ర్యాంకర్, నాలుగో సీడ్, రష్యాకు చెందిన మరియా తిమోఫీవాను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేప్రశించింది. రెండు గంటల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరు సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయింది. క్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ చెక్ రిపబ్లిక్ సారా బెజ్లెక్‌తో సహజ తలపడుతుంది. మరోవైపు భారత నంబర్‌వన్ అంకిత రైనా పోరాటం ముగిసింది. రెండో రౌండ్‌లో అంకిత 1-6, 3-6తో జర్మనీకి చెందిన తాత్యానా మరియా చేతిలో ఓడిపోయింది.

# ఫైనల్స్‌కు సబలెంకా, కీస్

## ఆస్ట్రేలియన్ మహిళల సింగిల్స్ టైటిల్ పోరుకు అర్హత



**న్యూఢిల్లీ:** హ్యాట్రిక్ ఘనత సాధించేందుకు సబలెంకా, కెరీర్లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సొంతం చేసుకునేందుకు మాడిసన్ కీస్ ఒక్క విజయం దూరంలో నిలిచారు. టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో బెలారస్ స్టార్ సబలెంకా వరుసగా మూడో ఏడాది ఫైనల్లోకి దూసుకెళ్లగా, అమెరికా ప్లేయర్ మాడిసన్ కీస్ తొలిసారి టైటిల్ పోరుకు అర్హత పొందింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో టాప్ సీడ్ సబలెంకా 6-4, 6-2తో 11వ సీడ్, స్పెయిన్‌కు చెందిన పౌలా బదోసా పైనెగ్గగా, 19వ సీడ్ మాడిసన్ కీస్ 5-7, 6-1, 7-6 (10/8)తో రెండో సీడ్, ఐదు సార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్, పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ ను బోల్తా కొట్టించింది. ఇక ఈ నెల 25న ఫైనల్లో సబలెంకా, కీస్ అమీతుమీ తేల్చుకుంటారు. కాగా 2023, 2024లలో ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచిన సబలెంకాకు సెమీఫైనల్లో తన ప్రత్యర్థి బదోసా నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. 86 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా 32 విన్నర్స్ కొట్టి, బదోసా సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు బదోసా నాలుగు ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 15 అనవసర తప్పిదాలు చేసిన ఈ స్పెయిన్ ప్లేయర్ కేవలం ఒకసారి మాత్రమే సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసింది. స్వియాటెక్‌తో గంటల 35 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కీస్ నిర్ణాయక మూడో సెట్‌లోని 12వ గేమ్‌లో మ్యాచ్ పాయింట్ కాపాడుకుంది. 6-5తో ఆధిక్యంలో నిలిచిన స్వియాటెక్ తన సర్వీస్‌లో 40-30తో విజయం అంచుల్లో నిలిచింది. అయితే స్వియాటెక్ వరుసగా మూడు తప్పిదాలు చేసి తన సర్వీస్‌ను కోల్పోయింది. దాంతో స్కోరు 6-6తో సమమైంది. ఫలితంగా విజేతను నిర్ణయించేందుకు ట్రైబ్రేక్ అనివార్యమైంది. తొలుత 10 పాయింట్లు సాధించిన వారికి విజయం ఖరారయ్యే ఆఖరి సెట్ ట్రైబ్రేక్‌లో రెండు సార్లు స్వియాటెక్ 5-3తో, 7-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ కీస్ పట్టుదల కోల్పోకుండా పోరాడి చివరకు 10-8తో ట్రైబ్రేక్‌లో నెగ్గి సెట్‌తో పాటు, మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. 2017లో యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచిన కీస్, రెండో గ్రాండ్‌స్లామ్ అవకాశంలోనైనా విజేతగా నిలుస్తుందో లేదో వేచి చూడాలి.



# ఇండొనేసియా మాస్టర్స్‌లో.. ముగిసిన భారత్ పోరు

## లక్ష్యసేన్, సాత్విక్, చిరాగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గత కొంతకాలంగా అంతర్జాతీయ వేదికలపై నిరాశపరుస్తున్న భారత షట్లర్లు మరోసారి తమ వైఫల్య ప్రదర్శనను కొనసాగించారు. ఇండోనేషియా మాస్టర్స్‌లో లక్ష్యసేన్‌తో పాటు సాత్విక్‌చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌లోనే ఓడటంతో ఈ టోర్నీలో భారత పోరాటం ముగిసింది. పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం 20-22, 21-23తో కెడ్రెన్‌డెకపొల్ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో క్వార్టర్స్ చేరిన తనీషాధ్రువ్ జంట 21-18, 15-21, 19-21తో పాంగ్ రొన్ హోసు యిన్ చెంగ్ చేతిలో చిత్తైంది. సింగిల్స్‌లో లక్ష్యసేన్ 16-21, 21-12, 21-13తో జపాన్‌కు చెందిన నిషిమొటో చేతిలో పరాభవం పాలయ్యాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషాపొన్నప్ప 21-13, 22-24, 18-21తో మలేషియాకు చెందిన పీ కీ గొమె జింగ్ ద్వయానికి తలవంచింది.

# భారత్ నంబర్ వన్‌గా గుకేశ్



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) క్లాసికల్ ఫార్మాట్ లైవ్ ర్యాంకింగ్స్‌లో భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. తాజాగా లైవ్ ర్యాంకింగ్స్‌లో గుకేశ్ 2784 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకొని భారత నంబర్ వన్‌గా అవతరించాడు. కొన్నాళ్లుగా నాలుగో ర్యాంక్‌లో నిలిచి, భారత నంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ 2779.5 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం నెదర్లాండ్స్‌లో జరుగుతున్న టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నీలో గుకేశ్, అర్జున్, ప్రజ్ఞానంద పోటీపడుతున్నారు. ఐదో రౌండ్ తర్వాత ప్రజ్ఞానంద నాలుగు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 3.5 పాయింట్లతో గుకేశ్ రెండోస్థానంలో ఉన్నాడు. 14 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 13 రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో అర్జున్ ఒక పాయింట్‌తో 13వ స్థానంలో ఉన్నాడు.




## వాణిజ్యం

# జామ్ నగర్‌లో అతిపెద్ద డేటా సెంటర్

**న్యూఢిల్లీ, జనవరి 24:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఎఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, ఎఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఎఐ, సాఫ్ట్‌బ్యాంకు, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమి మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి విదితమే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిమాణాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకున్నట్లే ముందుకు సాగితే, ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగ వచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయి గా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్,ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఎఐని అందుబాటులోకి తీసుకు రావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరు త్పాదక ఇంధనం, ఎఐ రంగంలో కీలక పాత్ర పోషించ నుంది.



# 90 గంటలు పనికి టిసిఎస్ సిఇఒ మద్దతు

**ముంబై, జనవరి 24:** సాధారణంగా చాలా విదేశాల్లో రోజుకు 9 గంటలు, వారానికి 5 రోజులు పని పద్ధతిని పాటిస్తున్నారు. ఇక మన దేశంలో రోజూ 8 గంటలు, వారానికి 6 రోజుల వర్క్ కల్చర్ ఉంది. మన దేశంలోని పలు ఐటి సంస్థలు విదేశీ వర్క్ విధానాన్ని పాటిస్తున్న విషయం విదితమే. అయితే ఇటీవల దేశంలోని యువత పని గంటలపై విస్తృతంగా చర్చ నడుస్తుంది. వారానికి 70 గంటలు పనిచేయాలని ఓ పెద్దాయన అంటే, వారానికి 90 గంటలు పని చేయాలని ఇంకొకరు అంటున్నారు. అయితే దేశంలోని దిగ్గజ కంపెనీల అధినేతలే ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం యువతలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుంది. భారతీయ యువత వారానికి 70 గంటలు పని చేయాలని, అప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలు కాస్తా దేశవ్యాప్తంగా పెద్ద ప్రకంపనలే సృష్టించాయి. అయితే ఈ వివాదం ముగిసిపోక ముందే, దేశంలోని మరో దిగ్గజ సంస్థ ఎల్‌అండ్‌టి చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 70 కాదు 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా పనిచేయాలంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్నే రేపాయి. అంతేకాకుండా ఇంట్లో కూర్చుని భార్యను ఎంత సేపు చూస్తారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివిధ వర్గాల నుంచి విమర్శలు రాగా, మరో వైపు కొందరు ఇండస్ట్రీ లీడర్లు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. తాజాగా టిసిఎస్ సిఇఒ క్రితివాసన్ కూడా ఈ అంశంపై సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తూ తన అభిప్రాయాన్ని తెలియచేశాడు. పని నీతిపై సుబ్రహ్మణ్యన్ వంటి అనుభవజ్ఞుల వ్యాఖ్యల 'స్పిరిట్'ని అర్థం చేసుకోవాలని అన్నారు. సుదీర్ఘ పని గంటల సూచనలను సందర్భోచితంగా తీసుకోవద్దని, ఇక్కడ ఎన్ని గంటలు పనిచేస్తున్నామనే విషయం తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉన్న అంశంగా ఆయన పేర్కొన్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. చివర్లో అమ్మకాలు కొనసాగడంతో సూచీలు ఈ వారాన్ని నష్టాలో ముగించాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చివరికి సెన్సెక్స్ 329.92 పాయింట్లు నష్టపోయి 76,190.46పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 113.15 పాయింట్లు నష్టపోయి 23,092.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.22పైసలు లాభపడి రూ.86.22 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్‌యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.60 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2780.70 డాలర్ల వద్ద కొనసాగింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.